PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

ఉదయం

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

బావులనుండి పూడిక, రాళ్లు పైకి లేయు క్రేను
* 60 అడుగుల లోతులో పని
6 గురితో చేయవచ్చు.
* 5 HP మోటారుచే గాని
5 HP ఆయిల్ యింజన్‌తో గాని
నడుపవచ్చును.
తయారుచేయువారు:
కర్షక్ ఇండస్ట్రీస్,
పత్రినాథ, లాల్‌దర్వాజ, హైదరాబాద్.
ఫోన్స్: 521680 & 524038.

ANDHRA PATRIKA Regd. H/VJ No. 49 విజయవాడ — సోమవారం — 14-4-86 — సంపుటం: 73 — సంచిక: 12 — పుటలు: 8 — వెల: 70 పైసలు —

'అకల్ తక్త్' ప్రధానాచార్యుని అలక

అమృతసర్, ఏప్రిల్ 13: ఇక్కడి అకల్‌తక్త్‌లో సర్బత్‌ఖాల్సా రెండవ సమ్మేళనం నేడు జరిగింది. అకల్‌తక్త్ తాత్కాలిక ప్రధానాచార్య పదవి నుంచి తాను వైదొలగగలనని జతేదార్ గురుదేవ్‌సింగ్ ప్రకటించారు.

గురుదేవ్‌సింగ్ ప్రకటనను అధిక సంఖ్యాకులు ఆమోదించనందున దీపావళి నాడు సమ్మేళనం జరిగేవరకు ఈ పదవిలో కొనసాగుతానని సింగ్ తెలియజేశారు

అకల్‌తక్త్ ప్రధానాచార్య పదవికి తగినవాడిని కాదని తాను భావిస్తున్నానని, ఈ కారణంగానే తాను పదవి నుంచి వైదొలగదలచానని గురుదేవ్‌సింగ్ అన్నారు

అకల్‌తక్త్‌లో గత జనవరి 26వతేదీన సర్బత్‌ఖాల్సా సమ్మేళనంలో ప్రధానాచార్య పదవినుంచి జతేదార్ కిర్పాల్ సింగ్‌ను తొలగించి, గురుదేవ్‌సింగ్‌ను నియమించారు.

అఖిలభారత సిక్కువిద్యార్థి సమాఖ్యలోని వివాదాల పరిష్కారానికి అయిదు గురు సభ్యులతో కమిటీ నియమించబడింది. ఈ కమిటీతో గురుదేవ్‌సింగ్‌కు విభేదాలు వచ్చాయి. ఇందువల్ల ఆయన అకల్‌తక్త్ ప్రధానాచార్యుని పదవినుంచి వైదొలగడానికినిర్ణయించుకున్నట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలిసింది.

గురుదేవ్‌సింగ్ తన రాజీనామాను ఉపసంహరించుకోవలసిందిగా విజ్ఞప్తి చేసిన వారిలో ఐక్య అకాలీదళ్ అధ్యక్షుడు బాదాతోగీందర్‌సింగ్, శ్రీగురుబచన్‌సింగ్, శ్రీ సుఖదేవ్‌సింగ్ సోదరులు వున్నారు

పాంథిక్ కమిటీ తరపున శ్రీ గురుబచన్‌సింగ్ మాట్లాడుతూ, గురుదేవ్‌సింగ్ పదవినుంచి వైదొలగుతానని పట్టుపడితే, అయిదుగురు సభ్యులు గల కమిటీకూడా రాజీనామా చేయగలదని చెప్పారు.

అకాలీదళ్‌లో విభేదాలు

అకాలీదళ్‌లో ముఖ్యతగాదాల కారణంగానూ, స్వర్ణదేవాలయాన్ని తీవ్రవాదులు స్వాధీనపరుచుకున్నందు వల్లనూ పంజాబ్‌లో పరిస్థితి మరింత అధ్వాన్నమై పోయిందని పంజాబ్ కాంగ్రెసు (ఐ) అధ్యక్షుడు శ్రీ దియాంత్‌సింగ్ పేర్కొన్నారు.

శ్రీ దియాంత్‌సింగ్ సగ్వారాలో నిన్న పత్రికలవారితో మాట్లాడుతూ, బర్నాలా ప్రభుత్వానికి సహకరించాలని ప్రధాని చేసిన విజ్ఞప్తిని రాష్ట్ర కాంగ్రెసు (ఐ) పాటించడంలేదని అకాలీదళ్ చేస్తున్న అరోపణ నిజం కాదని చెప్పాడు.

పంజాబ్‌లో కొత్తగా ఎన్నికలు జరపాలన్న అభిప్రాయం తమపార్టీకిలేదని, తీవ్ర వాద ప్రమాదాన్ని ప్రజలకు వివరించి చెప్పడమే తమ ప్రజా సంబంధాల ఉద్యమలక్ష్యమని శ్రీ దియాంత్‌సింగ్ తెలిపాడు. రాష్ట్ర ప్రభుత్వం, తీవ్రవాదుల అణచివేతకు గట్టిగా వర్యలు తీసుకోగలదని ఆశిస్తున్నానన్నాడు.

పంజాబ్‌లో కాంగ్రెస్ (ఐ) అకాలీదళ్ మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే ప్రశ్నలేదని ఒక ప్రశ్నకు ఆయన సమాధానంగా చెప్పారు

ఉద్యోగి హత్య

జలంధర్, ఏప్రిల్ 13: జలంధర్ జిల్లా పఠారా గ్రామంవద్దమద్యం దుకాణ ఉద్యోగిని స్కూటర్‌పై వచ్చిన ఇద్దరు తీవ్రవాదులు నిన్నరాత్రి కాల్చివేశారు.

తీవ్రవాదులు మద్యం దుకాణ వద్దకు వచ్చి విచక్షణా రహితంగా కాల్పులు జరపగా దానిలోని ఉద్యోగి తీవ్రంగా గాయపడ్డాడని, అతడిని లూధియానా ఆసుపత్రిలోచేర్చగా, అక్కడ మరణించాడని పేర్కొనబడింది మద్యం దుకాణంలోని రెండువేల రూపాయలను తీవ్రవాదులు అపహరించుకు పోయారు.

బర్నాలాకు రాజీవ్ సహకారం

కలకత్తా, ఏప్రిల్ 13: స్వర్ణాలయంలో నేడు సర్బత్‌ఖాల్సా జరుపదలచిన నిర్వాహకులు అలా చేయడానికి అడ్డులుకారని, అల్లరి చేయడానికి దీనిని వారు అవకాశంగా తీసుకుంటున్నారని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ సూర్జిత్‌సింగ్ బర్నాలా అన్నారు.

దండీపూర్‌లో టెలిగ్రాఫ్ పత్రికకు ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ వివరం వివరించారు. సర్బత్‌ఖాల్సా నిర్వహించడానికి వారికి హక్కులేదని శ్రీ బర్నాలా టెలిగ్రాఫ్ ఎడిటర్ శ్రీ డి. ఎం. జె. అక్బర్‌కు చెప్పాడు. అకల్‌తక్త్ జాకీదారులు మాత్రమే సర్బత్‌ఖాల్సాను ఏర్పాటు చేయవచ్చునన్నాడు. ఎవరికి పరిశీలారు చేయడానికి వీలులేదు. పంథగ రోజున పెక్కుమందిని ఒకచోట చేర్చడం సర్బత్‌ఖాల్సా కాదు.

ఉగ్రవాదుల మధ్య విద్వేషాన్ని సృష్టించడమే తీవ్రవాదుల ధ్యేయమని శ్రీ బర్నాలా అన్నాడు.

పంజాబ్ సంక్షోభాన్ని ఎదుర్కొనడంలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ సహకారం తనకు అందుతున్నదని, ఆయన చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారని శ్రీ బర్నాలా చెప్పారు.

11వ తేదీన ఖమ్మం జిల్లా లోని ఒక గిరిజన గ్రామంలో గిరిజనులతో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ముచ్చటిస్తున్న దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును కూడా ఈ ఫోటోలో చూడవచ్చు.

మసకమసక హోలీ

వైమండ్ హార్బర్, ఏప్రిల్ 13: కాత్రువేత్తలకు అత్యంతాసక్తిని కలిగించిన హేలీ లోకచుక్క నిన్న, నేల భూమికి అతి చేరువలోకి వచ్చింది. లోకవున్న టెన్నెస్ బంధువలె "హేలీ" చూపరులకు కనుల విందు చేసింది. 76 సంవత్సరాలకోసారి మధ్యాహ్న వానులకు దర్శనమిచ్చే అతిథి హేలీ.

కాత్రువేత్తలు శక్తిమంతమైన టెలిస్కోపులతోను, ఔత్సాహికులు బైనాక్యులర్లతోను హుస్సేనీది గట్టున రాత్రిపూటంతా వేచివుండి, ఆకాశంలోని అరుదైన అతిథికోసం చూస్తున్నారు.

హేలీ లోకచుక్క భూమికి 620 లక్షల కిలోమీటర్ల దూరంలోవుంది.

లోకచుక్క 1910లో కనిపించినప్పటికంటే మసకగా వుందని బిర్లా నక్షత్రశాలకు చెందిన సీనియర్ కాత్రువేత్త శ్రీ ఎస్. గోపీనాథ్ చెప్పారు.

1910లో కనిపించిన హేలీ చాలా ప్రకాశవంతంగా వున్నట్లు అనాటి పత్రికా వార్తలు. కాత్రువేత్తల నివేదికలు తెలియజేస్తున్నాయి.

ఆకాశం మేఘావృతమై వున్నప్పటికీ లోకచుక్క ప్రకాశంగా కనిపించిందనీ, మంచి పోటోలుకూడా తీయడం జరిగిందని కోడికల్ అబ్జర్వేటరీ డైరెక్టర్ పంపిన సమాచారాన్ని పేర్కొంటూ "ది బెంగాలీ" అనే ఆంగ్ల దినపత్రిక 1910 మే 18న ఒక వార్త ప్రచురించింది.

హేలీ లోకచుక్క పశ్చిమాకాశంలో రాత్రి 8-30 గంటలనుండి 1 గంటవేపు స్పష్టంగా దర్శనమిచ్చిందనీ, పదం రోజులక్రితం తూర్పు ఆకాశాన కనిపించినపుడు "హేలీ" రోజ భాగం ఇంతకంటె ప్రకాశవంతంగా వుండని అపన్‌హోల్‌నుండి ఆ పత్రిక విలేకరి పంపిన వార్తను జూన్ 1న "ది బెంగాలీ" ప్రచురించింది.

1910లో హేలీని చూసిన ప్రముఖులలో రచయిత ఆనంద శంకర్‌రే, విద్యావేత్త డాక్టర్ సుకుమార్ సేన్, స్వాతంత్ర్య యోధుడు జితేంద్రలాల్ బెనర్జీ ప్రభృతులున్నారు.

రాష్ట్ర పథకాలకు కేంద్రం అడ్డు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 13: రాష్ట్ర ప్రగతికి అవసరమైన అనేక పథకాలు, కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతి యివ్వకపోవడంపట్ల తెలుగుదేశం కార్యవర్గ సమావేశం తీవ్ర నిరసనను వ్యక్తంచేస్తూ తీర్మానించింది.

ఈనెల 11న ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చలు వివిధ పథకాలకు కేంద్ర ప్రభుత్వం అవరోధాలను తొలగించడంలో బాలవనరు ఉపయుక్తం కాగలవని ఈ సమావేశం భావించింది

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ రామారావు అధ్యక్షత గుడిపేటలోని తెలుగు విజయం ప్రాంగణంలో పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది.

ఈ సమావేశం చేసిన నిర్ణయాలను పార్టీ కార్యదర్శి శ్రీ ఆర్. రామచంద్రయ్య ఆదివారం పత్రికలవారికి విడుదల చేశారు.

రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితు లేర్పడి సీటి ఎద్దడి, పంట భూములు బీటలు వారడం, వర్షాభావ ప్రాంతాల నుండి పనులు లేక పెద్ద సంఖ్యలో ప్రజలు వలస పోవడం పాధారణమైపోవడం పట్ల ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది,

దుర్భిక్ష సహాయానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు కేంద్రాన్ని అర్థించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తగు సహాయం అందించకుండా కన్నీటి తుడుపు నామ మాత్రపు మొత్తాలను యివ్వడం ఈ సమావేశం తీవ్ర విషయంగా భావించింది.

కరువు సహాయ కార్యక్రమాలపట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న చొరవకు ఈ సమావేశం ప్రభుత్వాన్ని అభినందించింది. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం కళ్ళు తెరచి రాష్ట్రానికి అవసరమైన నిధులను సమకూర్చడానికి ముందుకు వస్తుందన్న ఆశాభావాన్ని ఈ సమావేశం వ్యక్తపరిచింది.

పార్టీనుండి బహిష్కరణ

అవినీతికార్యకలాపాలకు పాల్పడిన విజయనగరం, నెల్లూరు చిత్తూరుజిల్లా పరిషత్ అధ్యక్షవదవులనుండి శ్రీయుతులు వి. నాగేశ్వరరావు, బాలచెన్నయ్య. రాజశేఖర్‌లను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఈ సమావేశం హర్షిస్తూ, వీరిని తెలుగుదేశంపార్టీ నుండి బహిష్కరించాలని తీర్మానించింది.

కేంద్రమంత్రులూ మర్యాద నేర్చుకోండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 13: కేంద్ర మంత్రులు కాంగ్రెసేతర రాష్ట్రాలకు వచ్చినప్పుడు కనీస మర్యాదలు కూడా పాటించకుండా మొగల్ సామ్రాజ్య ఏజంట్లుగా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర విమర్శించాడు.

కాంగ్రెసేతర రాష్ట్రాలలో తమ పర్యటన గూర్చి కేంద్ర మంత్రులు రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించడం లేదనీ, పైగా ఈ సందర్భంగా జరిగే సభలలో వారు కాంగ్రెసేతర ప్రభుత్వాలను అదేపనిగా దుయ్యబడుతున్నారని శ్రీ ఉపేంద్ర పేర్కొన్నాడు.

కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ జనార్దన పూజారి ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సభకు రాష్ట్రప్రభుత్వ సీనియర్ అధికారులు ఆలస్యంగా రావడంపై బహిరంగసభలో నిందించడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం తెలుపుతూ ఈ వ్యవహారాన్ని తమ పార్టీ పార్లమెంటులో ప్రస్తావించగలదన్నాడు.

ఇలాంటి సంఘటనలు రాష్ట్ర, కేంద్ర సంబంధాలలో ఉద్రిక్తతను తీసుకువస్తాయని ఆయన హెచ్చరించాడు.

కేంద్ర మంత్రులుగానీ, రాష్ట్ర గవర్నర్లుగానీ తమ పర్యటన వివరాలు ముందుగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపితే, వారి భద్రతతోపాటు తగు ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేయడం అవవాయితీ అని శ్రీ ఉపేంద్ర అదివారం పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నాడు. అయితే తాను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గూర్చి ఈ సందర్భంగా ప్రస్తావించడం లేదని ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు

అయితే గవర్నర్ సెక్రటరీలు గవర్నర్ పర్యటించే జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌చేసి చెప్పడం జరుగుతుందని, ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నాడు.

రాష్ట్ర గవర్నర్ పాల్గొనే కార్యక్రమాలను మీ పార్టీ కాసిన సభ్యులు బహిష్కరిస్తున్నారు కదా అని ఒక విలేకరి అడగ్గా, అదేమీలేదని, గవర్నర్ కార్యక్రమం సరిగా ముందుగా తెలియక పోయినందునే అలా జరుగుతోందని శ్రీ ఉపేంద్ర చెప్పాడు.

రాష్ట్ర సమస్యలకు సంబంధించి

(మిగతా 7 వ పేజీలో)

కళ్లెదుట్నుంచి

శోభరాజ్ తప్పించుకు పారిపోయిన వార్తవున్న పేపరు చదువుతావా? దానితోపాటు అతను దొరికినట్టు వార్త వున్న పేపరు కూడా తెస్తాను, కూర్చుని చదువుకో!

అభినవ మనువు అంబేద్కర్

హైదరాబాద్, ఏప్రిల్ 13: డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్‌ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేడు "అభినవమనువు" అని అభివర్ణించాడు. తాను విశ్వసించిన సిద్ధాంతాలకు కట్టుబడి, గొప్ప వక్తగా తనజీవితాన్నే అదర్శవంతంగా చూపి భావితరాలవారి జీవితాలను నిరుపమానంగా ప్రభావంతం చేసిన మహనీయుడు డా॥ అంబేద్కర్ అని శ్రీ రామారావు అన్నాడు.

పరిపూర్ణ దేశభక్తుడు, అద్భుతమైన సంఘ సంస్కర్త అయిన డా॥ అంబేద్కర్ నుండి నేటితరంవాడు స్ఫూర్తి పొందాలని శ్రీ రామారావు అంబేద్కర్ జయంతి పందర్భంగా ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ అన్నాడు

ఘన సమాజంలో నిర్లక్ష్యం చేయబడి, అణగారిన బడుగు వర్గాల సమున్నతికై తన జీవితాన్ని అంకితం చేసిన భారత మాత సుపుత్రులలో అంబేద్కర్ ఒకడు అని ముఖ్యమంత్రి నివాళులర్పించాడు

సాంఘిక, ఆర్థిక సమానత్వానికై ఎడతెగని పోరాటం సల్పి, ప్రజాస్వామ్య హక్కులు, స్వేచ్ఛను కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని శ్రీ రామారావు పేర్కొన్నాడు.

పోలీసులపై చేతిబాంబు విసిరి తీవ్రవాదుల పరారీ

నిజామాబాద్, ఏప్రిల్ 13: ఇక్కడికి సమీపంలోని మాలపూర్ శివారులో గల తీవ్రవాదుల స్థావరంపై నిన్న దాడి చేసిన పోలీసు బృందంపై ఒక చేతి బాంబు విసిరి తీవ్రవాదులు తప్పించుకు పారిపోయారు.

కుక్కలు మొరగడాన్నిబట్టి పోలీసుల రాకను పసిగట్టిన తీవ్రవాదులు సమీప అరణ్యంలోకి పారిపోయి తలదాచుకున్నారు. వారికి ఆశ్రయ మిచ్చిన వ్యవసాయ క్షేత్ర యజమానిని మరో ముగ్గురిని పోలీసులు అరెస్టుచేశారు. తీవ్రవాదుల స్థావరంనుండి మందుగుండు సామగ్రి, బందులు, సాహిత్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

షార్జా ఫైనల్లో భారత్ జట్టు

షార్జా, ఏప్రిల్ 13: భారత్-శ్రీలంక జట్ల మధ్య నేడిక్కడజరిగిన ఆస్ట్రేలేషియా కప్ క్రికెట్ సెమీ ఫైనల్ పోటీలోభారత్ జట్టు శ్రీలంకను ఓడించి, ఫైనల్‌కు చేరుకుంది.

భారత్ 3 వికెట్ల తేడాతో శ్రీలంకను ఓడించింది. భారత్ 49.1 ఓవర్లలో

గవాస్కర్

విజయానికి అవసరమైన 206 పరుగులు చేసింది. నేటి భారత్ విజయానికి బ్యాట్స్‌మన్ శ్రీకాంత్, గవాస్కర్, రవిశాస్త్రి, బౌలర్ చేతన్‌శర్మ ముఖ్య కారకులని చెప్పవచ్చు.

శ్రీకాంత్ 59, గవాస్కర్ 71 పరుగులు చేశారు.

ఒకదశలో సునాయాసంగా శ్రీలంకను ఓడించగలదనుకున్న భారత్ జట్టు కష్టపడవలసి వచ్చింది. అట ఆఖరి ఓవర్ వరకు చాల పట్టుగా సాగింది.

శ్రీకాంత్ పున్నంతసేపు భారత్ స్కోర్ శరవేగంగా పెరిగింది, ప్రత్యర్థులు విసిరిన బంతులను శ్రీకాంత్ అవలీలగా అన్ని వైపులకు కొట్టి, బౌండరీలు, సిక్సర్లు సాధించాడు మరో వైపున గవాస్కర్ తనకు సహజ సిద్ధమైన రీతిలో నిలకడగా, నిబ్బరంగా ఆడుతూ, భారత్ గెలుపుకు పునాది వేశారు.

అజరుద్దీన్, కీర్తిఆజాద్, కపిల్‌దేవ్ విఫలం కావడంతో ఉరకలుపేస్తున్న భారత జట్టుకు సంకెళ్ళుపడ్డాయి ఆఖరి ఓవర్లలో రవిశాస్త్రి, నేట్సు, ఓట్సు ప్రదర్శించి భారత్‌కువిజయం చేకూర్చారు

15వ తేదీన పాకిస్థాన్-న్యూజిలాండ్‌ల మధ్య మరో సెమీఫైనల్ పోటీ జరుగుతుంది ఈ పోటీలో నెగ్గిన జట్టుతో భారత్ అడవలసి వుంటుంది

భారత్ టాస్ గెలిచి, శ్రీలంకను బ్యాట్‌చేయమని కోరింది శ్రీలంక 50 ఓవర్లలో 9 వికెట్లకు 205 పరుగులు చేసింది.

చేతన్‌శర్మ చాలా బౌలింగ్ చేసి, ఓపెనర్లు ఇద్దరినీ నులభంగా అవుటు చేశాడు. ఆర్. మహానామా 9 పరుగులకు, డెసిల్వా 51 పరుగులకు అవుటయ్యాడు.

గురు సింహ భారత్ బౌలర్ల చాటిని ఎదుర్కొని, 68 పరుగులు చేశారు

శ్రీకాంత్

మెండిస్ 32, రణతుంగ 28 పరుగులు చేశారు.

చేతన్‌శర్మ 9ఓవర్లలో 35 పరుగులిచ్చి 3వికెట్లు పడగొట్టాడు.

మదన్‌లాల్, మనిందర్, కీర్తిఆజాద్‌లకు ఒక్కో వికెట్టు చొప్పున పడ్డాయి.

కపిల్‌దేవ్‌కు ఈ సారి ఒక వికెట్టుకూడా లభించలేదు.

తీవ్రవాదుల అరెస్టు

ఏట్వా, ఏప్రిల్ 13: పంజాబ్‌లోని ఏట్వా జిల్లాలోని కన్‌గంజ్ పట్టణంలోని రెండు వివిధ ప్రాంతాలలో చేతి బాంబులు విసిరి ప్రజలను భయభ్రాంతులను చేశారని అనుమానిస్తున్న ముగ్గురు తీవ్రవాదులను పోలీసులు అరెస్టు చేశారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 13:

విజయవాడ	99.5
గుంటూరు	102.5

"నిద్దుర మఖమెరుగదు" అంటే యిదే: "చెత్త" కుప్పలనుంచి చిత్తుకాగితాలను-పాలలో నుంచి హంప "వీడు" వేడుచేసిన విధంగా వేడుచేసి, గోనె బస్తాంతెత్తి దాన్ని నెత్తికెత్తుకొని అమ్ముకొనే యీ వీధి బాలుడికి రోడ్డుప్రక్క "గోడవాలు" యింత స్థలం కొరికితే అదే హంపతులికాతల్పం, అదని చిత్తుకాగితాలు గోనెపంచీయే మెత్తని పట్టుపరుపు - యిలాంటి వ్యత్యాసాలు మిగతా పెద్ద నగరాలలోలాగే విజయవాడలో కూడా కనిపిస్తూ వుంటాయి!

గ్లూకోన్-డి సూపర్‌హీరో.



అలుపు తెచ్చే వేసవి రోజున మా అబ్బాయికి కావలసింది గ్లూకోన్-డి గ్లూకోజు, విటమిన్ డి, కాల్షియం ఫాస్ఫేట్సు గల తక్షణ శక్తినిచ్చే పానీయం

గ్లూకోన్-డిని పెల్లరనం, పాలు, టీ, కాఫీ, లేదా నీళ్లలో కలిపారంటే బలుంటం మొత్తానికి ఒక పల్లాన పానీయంగా తయారైపోతుంది 100, 200, 500 గ్రాముల ప్యాకులలో లభ్యమవుతుంది గ్లాక్సో వారి గ్లూకోన్-డి

గ్లూకోన్-డి ®

నాణ్యతలో అమితంగా ఇష్టపడే శక్తినిచ్చే పానీయం

GLL-2384

విశాఖపట్నం పోర్టు ట్రస్టు
విశాఖపట్నం

ఇంజనీరింగ్ డిపార్టుమెంటు

No. EE (M) AT / 2356/1226 dt 8-4-1986

టెండరు నోటీసు

డాక్ ఏరియాలో ఎన్ ఎల్ జెడ్ డబ్ల్యు వార్ఫ్‌వద్ద టర్న్‌టేబుల్ స్టేషన్ ఆఫీసు నుండి ఫోర్క్‌లిఫ్ట్ షెడ్‌వరకు గల ప్రాంతమును అస్ఫాల్టింగ్ (తారు) వేయుటకు అనుభవం గల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో టెండర్లు గరువు తేది మ. 2-00 గంటల వరకు కోరబడుచున్నవి

1. అంచనా విలువ . రు 270 550/-
2. ధరావతు . రు. 6764 (Allocation 689)
3. టెండరు పేపర్లకు అర్థర్థవలు చేరవలసిన ఆఖరు తేది : 28-4-1986
4. టెండరు పేపర్ల తెరిచే : ఆఖరు తేది 5-5-1986
5. టెండర్లు తెరచు తేది, : 8-5-1986
   సమయము : సా 2-05 ని తర్వాత
6. అర్హత : పోర్టుట్రస్టులో క్లాసు I/క్లాసు II కంట్రాక్టర్లుగా నమోదైనవారు మరియు తత్సమంటి పనుల నిర్వహణ / నిర్మాణంలో పనులలో అనుభవం గలవారు
7. టెండరు పేపర్ల వెల : రు 100/-
8. పోస్టు ద్వారా పంపులకు టెండరు పేపర్ల వెల . రు 100+రు 15/—
9. చెల్లింపు పద్ధతి: Remittance to F A&CAO,VPT (Allocation-385) } Either by Cash or D D (Cheque and P O Cannot be accepted)

ఒరిజినల్ క్యాష్ రసీదు/ డి డి ని టెండరుపారముల సరఫరాకోసం దాఖలు పర్చవలెను.

దరఖాస్తులతో పాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సుసర్టిఫికేట్, సాల్వెన్సీ సర్టిఫికేట్‌ను, పూర్వానుభవము తెలియజేసే సర్టిఫికేట్‌లను పరిశీలనకొరకు దాఖలు పర్చవలెను.

దరావతును కాషరసీదు/డి డి ని విడిగా ఒక కవరులోనుంచి, దానిని టెండరు పేపర్లకు జతపర్చి సీలువేసి పంపవలసిందిగా టెండరర్లను కోరడమైనది.

చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారి నిర్ణయం మేరకు టెండరు పేపర్లు ఖరీ చేయబడును

(సం) పి. ఎస్. రావు,
చీఫ్ ఇంజనీర్,
విశాఖపట్నం పోర్టు ట్రస్టు.

భూసేకరణ ప్రకటన

1923వ సంవత్సరపు 38వ నెంబరు చట్టము ద్వారా మరియు 1976 వ సంవత్సరపు (22వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణచట్టము ద్వారా సవరణ చేయబడిన 1894వ సంవత్సరపు (నెం 1) భూసేకరణ చట్టము సెక్షన్ 6 క్రింద జారీ చేయబడిన ప్రకటన

ఆర్. సి. నెం జి 13-105/86, తేది: 25-3-86

భూసేకరణ చట్టము 6వ సెక్షను సమపరించి ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన ఎ. 1-25 సెంట్లు విస్తీర్ణము గాని అంతకు కొంచెము ఎక్కువ గాని తక్కువగాని భూమి ప్రజోపయోగార్థము అనగా పీరుళ్ల పాడు గ్రామము నందలి పేదవారికి యిండ్ల స్థలములకొరకై సెక్షన్ 17 (2) క్రింద అవసరమైయున్నదని కృష్ణాజిల్లా కలెక్టరుగారు దృవీకరిస్తూ సెక్షన్ 3, 7ం క్రిందమండలరెవిన్యూఅధికారి. పీరుళ్ల పాడువారిని కలెక్టరు గారి అధికారము లను నిర్వహించుటకు నియమించుచూ సదరు భూమి ని సేకరించుటకు ఆదేశించియున్నాడు. భూసేకరణ చట్టములోని 9 (1) సెక్షను నోటీసులో చూపబడిన భూములను సెక్షన్ 17(2) క్రింద సదరు నోటీసు ప్రకటించిన 15 రోజులు తరువాత స్వాధీనము చేసుకొనవచ్చునని కూడా కృష్ణాజిల్లా కలెక్టరుగారు ఆదేశించియున్నారు. సదరు భూమి యొక్క ప్లాను మండల రెవిన్యూ అధికారి, పీరుళ్ల పాడు వారి కార్యాలయములో వుంచబడినది కార్యాలయపు పనివేళలలో దానిని పరిశీలించుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కృష్ణా మండలము : పీరుళ్ల పాడు గ్రామము : పీరుళ్ల పాడు

భూమియొక్క వివరము సంఖ్య/పుంజ	సర్వేనెంబరు సబ్‌డివిజను నెంబరు	పట్టాదారు / అనుభవదారు	సుమారు విస్తీర్ణము	సాగుభూమా లేక బంజరుభూమా
శేరి పుంజ	102/6	పట్టాదారు చిరుమామిళ్ల కనకమ్మ అనే లక్ష్మీనరసమ్మ అనుభవదారు : చిరుమామిళ్ల రామకృష్ణ ప్రసాద్	0-13	సాగు
"	102/7	పట్టాదారు : వానిరెడ్డి కోటయ్య తండ్రి హనుమయ్య అనుభవదారు . వానిరెడ్డి నాగేశ్వరరావు	0-13	"
"	102/8	పట్టాదారు . వానిరెడ్డి కోటయ్య తండ్రి వెంకట కృష్ణయ్య అనుభవదారు చిరుమామిళ్ల రామకృష్ణ ప్రసాద్	0-14	"
"	102/9	పట్టాదారు : వానిరెడ్డి కోటయ్య తండ్రి హనుమయ్య మరియు 25 యితరులు అనుభవదారు : వానిరెడ్డి నాగేశ్వరరావు	0-44	"
"	102/10	పట్టాదారు : వానిరెడ్డి వెంకటకృష్ణయ్య మరియు వీరభద్రయ్య అనుభవదారు : వానిరెడ్డి వీరభద్రయ్య	0-41	"

మొత్తము : ఎ. 1-25 సెంట్లు

[సం.] ఆర్. పి. అగ్రవాల్,
కలెక్టరు, కృష్ణాజిల్లా.

హెగ్డే రాజీనామా చేయవలసింది

గుల్బర్గా, ఏప్రిల్ 13 సారాదాల్మింగ్ కేసులో, హైకోర్టు తీర్పు వచ్చిన తర్వాత కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే తమ పదవికి రాజీనామా చేసి వుండవలసింది. అని నిన్న ఇచ్చట పత్రికా విలేకర్ల గోష్ఠిలో భారత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంత్ దాదా పాటిల్ వైద్య పరీక్ష మార్కుల కుంభకోణంలో ఆయనకు ప్రమేయం వుందన్న అనుమానాన్ని బొంబాయి హైకోర్టు వ్యక్తం చేయగానే ఆయనను రాజీనామా చేసేట్లు కాంగ్రెసు పార్టీ తగినంత ప్రయత్నంజరిపి రాజీనామా చేసేట్లు చేసిందని ప్రధాని అన్నారు అయితే శ్రీ రామకృష్ణహెగ్డే మొదట రాజీనామా చేసి తర్వాత, అవదనికే ఎన్నుకోబడేట్లు వ్యవహరించారని. శ్రీ రాజీవ్‌గాంధీ విమర్శించారు

కర్ణాటకలో అనావృష్టి సమస్యతీవ్రత గురించి తాముగుర్తించగలిగామనీ, గత రాత్రి కొన్నిచోట్ల వర్షంపడినా దానివలన తేడాలేదనీ ప్రధాని వాక్రుచ్చారు.

తాము కొన్నిప్రాంతాలు ఇంకా సందర్శించవలసి వున్నందున, సహాయ చర్యలుగురించి యిప్పుడే మాట్లాడే సమయం ఇంకారాలేదని అన్నారు

బీజాపూరుజిల్లా ముత్తలగెరెలో దుర్భిక్ష నిధుల వినియోగం గురించి ప్రధాని అసంతృప్తి వ్యక్తంచేస్తూ, పనివారి మస్టర్ రోల్స్‌లో తాము అనేక అక్రమాలు జరిగి వుండటం గమనించామని అన్నారు

విద్యా విధానం

త్వరలో ప్రకటించబడే నూతన విద్యావిధానం దేశంలో విద్యావ్యవస్థకు తగిన ప్రేరణను ప్రచోదనను కల్గించి, అత్యుత్తమ ఉద్యోగ దార్యతలకు అత్యుత్తమ మేధస్సు కల్గినవాడు లభించే అవకాశానికి అనుగుణంగా వుండగలదని ప్రధానమంత్రి విశదంచేశారు.

బెంగుళూరులో భారత జాతీయ విద్యార్థి యూనియన్ కర్ణాటక రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన ప్రసంగిస్తూ "ఉన్నత విద్య అనేది అందరికీ కాదు" అనీ, పరిశోధన చేయగల్గిన ఉపజ్ఞ, అభిలాష కల్గినవారికే అది ప్రయోజనకరం అని పేర్కొన్నారు

మంత్రిత్వ స్థాయిలోనే ఇంతవరకు చర్చించబడిన నూతన విధానప్రణాళిక చేపట్టారని ప్రభుత్వ, ప్రభుత్వ స్థాయిలో చర్చించబడి జాతీయ అభివృద్ధి మండలి (ఎన్ డి సి)కి అందజేయబడుతుందని చెప్పాడు

ఉన్నతవిద్య ఎంపురు చేసిన కొందరికే అనువుగా ఎరిమిలం చేయబడాలి రాగంకొద్ది సంవత్సరాలు శిక్షితులు అయినవాడుఎందరు అవసరం అవుతారో తెలుసుకోవాలి నిర్దిష్టమైనవిద్యలను చేపట్టడానికి పరిమితసభ్యులు కొందరిని ప్రోత్సహించటానికి ఆ రీతిగా వీలవుతుంది అన్నారు ప్రధానమంత్రి

పంజాబు చిక్కు

ఎంతకాలచిక్కు గురించి అతిజాగ్రత్తగా, సరిగా వకర్చుందీగా వ్యవహరించకపోతే "ఇప్పుడు ఎదురయ్యేవాటికంటే మరీదుష్టమైన శక్తులు మనముందు దాపరించే ప్రమాదం ఏర్పడగలదని శ్రీరాజీవ్ గాంధీ బెంగుళూరులోనే కర్ణాటక రాష్ట్ర స్థాయి యువజన ఇందిరాకాంగ్రెస్ వారి ఒక్కరోజు సదస్సులో మాట్లాడుతూ హెచ్చరిక చేశారు

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజలు వోటుచేసి పరిస్థితిని ఎదుర్కొనేందుకు శ్రీ బర్నాలా ప్రభుత్వానికి అప్పగించబడింది

"మేము కూడా, వారితో (అనగా రాష్ట్ర ప్రభుత్వంతో) కలిసి పనిచేస్తూ పంజాబు ఒప్పందాన్ని అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు

పశ్చిమ బెంగాల్‌లో కారల్‌మార్క్స్ గురించి మాత్రమే బోధిస్తారు, మిగతా భారత్ విషయం వారికి ఏమీ తెలియదు అని, ఎన్ ఎస్ యు ఐ సభలో మాట్లాడి నప్పుడు ప్రధాని అన్నారు

తమిళనాడులో అణ్ణాదురై గురించి బోధిస్తాడు. కర్ణాటకలో కన్నడ సంస్కృతిగురించే చెబుతాడు ఇది సరైన పద్ధతికాదు

దేశంలో విద్యావ్యవస్థలో దేశ సమైక్యత సంపుటితత్వ తొలిపించే, కార్యక్రమం చాలా క్లిష్టమైన, కష్టసాధ్యమైన విషయం

కాంగ్రెసు వ్యవస్థా ఎన్నికలు

ఇం కాంగ్రెసు వ్యవస్థా ఎన్నికలు అతిత్వరలో జరుగుతాయి అని, ఇం కాం అధ్యక్షులైన ప్రధాని శ్రీ గాంధీ చెల్లడిస్తూ, పంచి కార్యకర్తలను ఎన్నుకొనవలసినదిగా, పార్టీపంటునూ యువజన సంస్థలనూ కోరారు

9 గంటలసేపు కర్ణాటకలోని 5 జిల్లాలో అత్యంత అనావృష్టి పీడితమైన ప్రాంతాలను 9 గంటలపాటు సందర్శించాక సతీ సమేతంగా ప్రధాని, బెంగుళూరు నేటి మధ్యాహ్నం చేరుకోగానే రాష్ట్ర గవర్నరు బెనర్జీ, రాష్ట్ర హోం మంత్రి శ్రీ రాచయ్య కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు ఫెర్నాండెజ్, బంగారప్ప ప్రభృతులు స్వాగతం ఇచ్చారు విమానాశ్రయం నుంచి కార్యక్రమంలో లేకపోయిన ఆస్పత్రికి వెళ్ళి అక్కడ అస్వస్థతగు చికిత్స పొందుతూ వున్న ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డేను చూచివచ్చారు.

వర్యటనలో ప్రధాని వెంట శ్రీమతి సోనియాగాంధీ కేంద్ర జలవనరుల మంత్రి శ్రీ బి శంకరానంద్, రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ ఎస్ ఆర్ బొమ్మై శ్రీ వీరేంద్రపాటిల్ వున్నారు.

మహిళా కార్మికులకు పురుషులతో సమానంగా వేతనం

పురుషులతో సమానంగా వేతనం ఇవ్వవలసిందిగా దర్వాడ జిల్లా మజ్జారు గ్రామంలో శ్రీ కార్మికుల సౌర్యదినం నిన్న ప్రధాని అధికారులకు ఆదేశాలిచ్చారు

రాష్ట్రపతి, ప్రధాని బైశాఖి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 : నేడు "బైశాఖి" పండుగ పండర్భంలో, రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్, ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ప్రజలకు సందేశం ఇస్తూ, ఐకమత్యంగా పండుగ జరుపుకొని దేశ సమైక్యతను పెంపొందించాలని కోరారు. ప్రజలకు అభినందనలు తెలిపారు.

ప్రధానికి ద్వంద్వ ప్రమాణాలు తగవు

బెంగుళూరు, ఏప్రిల్ 13 సారా సీసాల కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఎందర్భంగా ప్రధానమంత్రి చేసిన ప్రకటన రాజకీయ ఉద్దేశపూర్వకం అని, రాష్ట్రంలో కరవితరై ఉన్న కాంగ్రెస్ ఎ పార్టీకి ధైర్యం కలిగించేందుకు ఉద్దేశించిందని కర్ణాటక రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్ ఆర్ బొమ్మై నిన్న విమర్శించారు.

సారా సీసాల కేసును మహారాష్ట్ర హర్యాణా కుంభకోణంతో పాల్చదరాన్ని ఆయన విమర్శించారు

ప్రధానమంత్రికి ద్వంద్వ ప్రమాణాలు తగవనికూడా శ్రీ బొమ్మైఅన్నారు

ప్రగతపల్లిలో పయోజన విద్యా కేంద్రం

కొయ్యలగూడెం, ఏప్రిల్ 13 - పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం పంచాయితీసమితిలోని ప్రగడపల్లి గ్రామంలో ఇటీవలయోజనవిద్యాకేంద్రాన్ని ప్రగడపల్లి గ్రామ పంచాయితీ ఉపాధ్యక్షుడు శ్రీ ఏ శ్రీరాములు ప్రారంభించారు పయోజన విద్యా కేంద్ర బోధకురాలు శ్రీమతి కె. నాగరత్నం స్వాగతం పలికారు శ్రీ యాదవ కృష్ణారావు, శ్రీ బోదిసిండి నాగేశ్వరరావు, శ్రీ పిసపర్తి రాంబాబు, శ్రీ దాసి విజయరత్నం, శ్రీమతి కె నాగరత్నం, శ్రీ బి దనంజయుడు మొదలగువారు ప్రసంగించారు. తరువాత శ్రీ బి. ధనంజయుడు సభకు వందన సమర్పణ చేశారు. (క)

సహకార రంగంలో రు. 5 కోట్లు గల్లంతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఏప్రిల్ 13. రాష్ట్రంలో సహకార రంగంలో రూ 5 కోట్ల 50లక్షలు గల్లంతు అయినట్లు. ఇందుకు సంబంధించిన 1342 కేసులు దర్యాప్తులో వున్నట్లు సహకారశాఖమంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు తెలిపారు

విశాఖపట్నం జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు విశాఖ జిల్లా సర్వీసంఘంలో తెరచిన బ్రాంచికి ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి ఈ విషయం వెల్లడించాడు

విశాఖజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు 1985-86లో చిన్నకాడు, సన్నకాడు రైతులకి రు 8కోట్లు వరపతి కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నా జిల్లాలో కరువు, కాటకాల కారణంగా రూ 5 కోట్లు మాత్రమే సహాయం అందించగలిగిందని అన్నాడు

సాంకేతిక విద్యాశాఖమంత్రి శ్రీ నిహెచ్. అయ్యన్నపాత్రుడు సభకి అధ్యక్షత వహించాడు. బ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీ పత్తెయ్యనాయుడు స్వాగతం పలికాడు.

డొమ్మేరు పాఠశాల వార్షికోత్సవం

కొవ్వూరు, ఏప్రిల్ 13 : డొమ్మేరులోని శ్రీ పెండ్యాల వెంకటకృష్ణరాయ ఉన్నత పాఠశాల 17వ వార్షికోత్సవం ఆంధ్రా సుగర్స్ కెమికల్స్, ఫెర్టిలైజర్సు డివిజను మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పెండ్యాల నరేంద్రనాథ్ చౌదరి అధ్యక్షతన జరిగింది.

బోర్డు అప్ ఎడ్యుకేషనల్ ఎక్యుకేషన్ చైర్మన్ విజ్ఞాన వృత్తి విద్యా కోర్సుల ప్రదర్శనను ప్రారంభించాడు.

పాఠశాలల రీజినల్‌డైరెక్టరు శ్రీ సి ఎస్. వి సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రదానం చేశాడు

ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. శ్రీరామచంద్రమూర్తి నివేదికను సమర్పించాడు

విద్యార్థి నాయకుడు శ్రీ సి. నరేంద్ర, శ్రీ బి తమ్మిరాజు ప్రసంగించారు (క)

పార్వతీదేవికి 'జీవన్ మిత్ర'

కొవ్వూరు, ఏప్రిల్ 13 : కొవ్వూరు ఎల్. ఐ సి డ్రాంచి మేనేజరు శ్రీ వై. ఉపేంద్రరావు, అసిస్టెంట్ డ్రాంచి మేనేజరు శ్రీ ఏ రుక్మాంగధరరావు "జీవన్ మిత్ర" పాలసీకి సంబంధించిన మొదటి రు. 50 వేల చెక్కును శ్రీమతి కె పార్వతీదేవికి అందజేశారు.

ఈ పథకం గతఆర్థికలో నూతనంగా ప్రవేశపెట్టబడింది శ్రీ కె. మోహనరావు పెన్షనర్లకు సహకరించారని, కేవలం ఒక క్వార్టరు ప్రీమియం చెల్లించిన కారణంగా రు. 25 వేల పాలసీకి రెట్టింపుగా ఆ కుటుంబానికి జీవితా బీమా సంస్థ రు. 50 వేలు యివ్వటం జరిగిందని ఏజంటు శ్రీ కె అశోక్ శ్రీనివాస్ తెల్పారు. (క)

సీతారామ్మూర్తికి సన్మానం

కొవ్వూరు, ఏప్రియల్ 13 : పట్టణంలోని సాంస్కృతికసంస్థ అయిన పర్ ఆర్ట్ కాటన్ కళాయూనిట్ ప్రముఖ నాటకరచయిత శ్రీ పెరు వెంకట సీతారామ్మూర్తిని సన్మానించింది.

ఈ సభకు కళా యూనిట్ అధ్యక్షులు కొప్పిశెట్టి శ్రీ అయ్యమూర్తి అధ్యక్షత వహించారు.

యూనిట్ ఆర్గనైజరు శ్రీ పి. హెచ్ దుర్గారావు స్వాగతం పలికాడు

శ్రీ అజాముల్లా ఖాన్ రచయిత శ్రీ సీతారామ్మూర్తిని నూతన వస్త్రాలతో, పగడంతో సత్కరించాడు.

డాక్టరు శ్రీ బజాక్ అభినందనపత్రం చదివాడు.

శ్రీ యం. వీరేశలింగం, శ్రీ పి. రమేష్‌బాబు, కొప్పిలరు శ్రీ కె. జాన్, శ్రీ నేరుళ్ళ సీతారామ్మూర్తి ప్రసంగించారు.

"దావీది విజయం" నాటకరచయిత స్వర్గీయనేతం ప్రేమచంద్ 13వ వర్ధంతి పందర్భంగా "దావీది విజయం" నాటక ప్రదర్శన కళాయూనిట్ సత్కరించి ప్రదర్శించబడింది (క)

పోలవరం గ్రామ దేశం కమిటీ

కొయ్యలగూడెం ఏప్రిల్ 13 : ఒక వ్యక్తి రెండు పదవుల్లో ఉండరాదనే తెలుగుదేశం పార్టీ నియమం దృష్ట్యా పోలవరం మండల తెలుగుదేశంపార్టీ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి కాంతారావు పోలవరం గ్రామ కమిటీ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశాడు. పోలవరం గ్రామ కమిటీకి అధ్యక్షుడుగా శ్రీ కరిబండి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ సిహెచ్. జాన్‌మోజెస్, కార్యదర్శిగా శ్రీ కళ్ళేపల్లి సూర్యనారాయణ, కోశాధికారిగా శ్రీ పరిక రామ ఎన్నికయ్యారు

మీసౌందర్యంకాపాడుకోండి

గణపవరం, ఏప్రిల్ 13 : యిటీవల దేశాంధన పెద్ద కంపెనీలచే భారత దేశంలో తయారు చేయబడి, ప్రజలచే తమ సౌందర్య పోషణకు, దంతసంరక్షణకు విశేషంగా వాడబడుతున్న పలురకాల పౌడర్లు, క్రీములు, టూత్ బ్రష్‌లు, టూత్‌పేస్టులు, మస్కారా మస్కారా వకిలీ రకాలు, వాటిస్థానే వినియోగదారులకు అమ్ముతున్నందున వారు మోసానికి గురిఅవుతున్నారు.

ఈ నకిలీ ఉత్పత్తులు బొంబాయి, మద్రాసు, హైదరాబాద్, విజయవాడ కేంద్రాలుగా దొంగదాటుగా తయారుచేసి, దొంగదాటుగానే షాపులకు చేరుతున్నాయి వీటికి కొనుగోలు, అమ్మకం బిల్లులు అసలే వుండవు

ఈ నకిలీ ఉత్పత్తులవలన వినియోగదారులు అడవపు సౌందర్యం ఎలావున్నా అసలు సౌందర్యానికే మచ్చ వస్తోంది యింతేగాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సన్నులు రూపేణా అధిక మొత్తంలో నష్టం సంభవిస్తోంది

గాన విచ్చలవిడిగా సాగుతున్న ఈ నకిలీవ్యాపారాన్ని ఉత్పత్తిదార్లు అధికార్లు కలసి అరికట్టు వలసిన ఆవశ్యకతవుంది (క)

విశాఖలో రాజ్యభాష ప్రచార సంఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఏప్రిల్ 13: ఇక్కడి వివిధ ప్రభుత్వ కార్యాలయాలలోని "అధికారభాషా సంఘం" ఆఫీసర్లంతా ప్రముఖ హిందీ భాషా పండితుడు ప్రొ॥ జి. మందరరెడ్డి అధ్యక్షతన సమావేశం అయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో హిందీభాషా ప్రచారం, అమలు ఏ విధముగా సాగుతున్నది, హిందీ భాష అమలులో ఎదురయ్యే సమస్యల గురించి చర్చించాడు చర్చల అనంతరం హిందీ భాష అమలుకి హర్షణీయమైన తీర్మానాలు తీసుకోవడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు ఈ సంఘం పేరు "రాజ్యభాష ప్రచార సంఘం" ఈ కొత్తసంఘానికి ప్రొ॥ జి మందరరెడ్డిని గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు మిగతా కార్యవర్గం అధ్యక్షులు డా॥ ఎస్ కృష్ణదాసు (ఉక్కు కర్మాగారం) ఉపాధ్యక్షులు శ్రీ దీనదయాళ్ (బ్యాంక్ కర్మాగారం), ప్రధాన కార్యదర్శి. డా॥ ఎస్. వి. భాస్కరరావు (విశాఖపోర్టు ట్రస్టు), సహాయ కార్యదర్శులు : శ్రీ కె. మన్మథం (స్టేట్ బ్యాంకు). శ్రీ ఎమ్. మంగరాజు (డాక్ లేబర్ బోర్డు). కోశాధికారి : శ్రీ జి వి సత్యనారాయణరావు (నౌకాదళం)

తూనికలు-కొలతల శాఖ

విశాఖపట్నంలో తూనికలు కొలతల శాఖవారు ఇటీవల దుకాణాలపై దాడులు చేసి, నిబంధనలకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న 134 వ్యాపారస్తులపై కేసులు పెట్టారు 77.768 ఆవాద రుసుం వసూలు చేశారు. ఇదికాక స్టాండింగు రుసుం క్రింద మరొక రూ 72.875 కూడా వసూలు చేశారు ఈ విషయాన్ని అ శాఖ అసిస్టెంటు కంట్రోలర్ తెలియ చేశారు

నన్ను రాజకీయాలలోకి లాగవద్దు !

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఏప్రిల్ 13. నన్ను అనవసరంగా రాజకీయ వివాదాలలోకి లాగవద్దని రాజకీయ నాయకులకి, పత్రికల వారికి, ప్రజలకి విన్నవించుకుంటున్నాను" అని విశాఖ మ్యూనిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ ప్రసన్నకుమార్ మహంతి మీడియాకి సమావేశపరచి పత్రికా విలేఖరుల సమావేశంలో ఆవేశంతో అన్నాడు "నేను తెలుగుదేశం పార్టీని సమర్థిస్తున్నట్లు, కరాంకుళంగా వ్యవహరిస్తున్నట్లు ఒక దినపత్రికలో (ఆంధ్రపత్రిక కాదు) వ్రాయడం నాకు బాధ కలిగించింది సాయంత్రం 4నుంచి, 8 వరకూ అన్నిరకాల పౌరుల్ని నా కార్యాలయంలో కలుస్తూ, వారి ఇబ్బందుల్ని ప్రతిరోజూనా తెలుసుకుంటూ, ఉదయం 8 గంటలకే వార్డులోకి వెళ్ళి, అక్కడ ప్రజల సమస్యల్ని రోజూ తెలుసుకుంటున్నా నన్ను నిరంకుశుణ్ణిగా వ్రాయడం నా నీతిమీతిపట్ల, నా సేవాధర్మంపట్ల దెబ్బతీయడంగా భావిస్తున్నాను" అని శ్రీ మహంతి అన్నాడు.

ఆయన ఇలా అన్నాడు "పట్టణంలో నీటి సరఫరాలో కొన్ని అక్రమాలు జరిగిపడ్డాయి. పలుకుబడి వున్న కొందరు పెద్ద మనుషులు నిబంధనలకి వ్యతిరేకముగా సర్వీసు లైన్ల నుంచి నీరు, మెయిన్ లైన్ల నుంచి సరాసరి కొళాయి కనెక్షన్‌లు పొందారు దీని వలన మంచి నీటి సరఫరాలో దుర్వినియోగం జరుగుతోంది. ఈ అవినీతి జైలుపడడంవలన ఇటువంటి డైరెక్టు కనెక్షన్‌లు అప్పీ అవు చేయడం జరిగింది

మురికివాడలలో నిర్మించిన ఇళ్లు ఎలాటమెంటు జాబితాలో అనధికారికంగా 8 దొంగపేర్లు చేర్చబడ్డాయి అధికారిక జాబితాలో ఈ పేర్లు లేవు కనుక ఈ 8 దొంగపేర్లు తొలగించబడ్డాయి ఈ రెండు సందర్భాలలోనూ కొందరు పెద్ద మనుషులు జంగపాటు చెందారు కొందరి చేత "కమిషనర్ డౌన్ డౌన్" అని అరిపించారు. ఇందులో నేను చేసిన తప్పు ఏమిటో ప్రజలే చెప్పాలి అని అయన ప్రశ్నించారు

నిజాయితీ నా జీవితాశయం నా ఆశయాన్ని ఎవరయినా కించపరుస్తే నేను సహించలేను" అని శ్రీ మహంతి అన్నారు.

పోలవరంలో సాంఘిక సంక్షేమ అధికారిచే మతాంతర వివాహం

కొయ్యలగూడెం, ఏప్రిల్ 13 : పోలవరంలో 9వ తేదీన షేక్ రాజా, వడ్డుత్తి కుమారీలకు సాంఘిక సంక్షేమ సహాయాధికారి శ్రీ జి గోపాలరావు మతాంతర వివాహం జరిపించారు ఈ ఉత్సవానికి సర్పంచ్ శ్రీ ఏ వి. రమణమూర్తి అధ్యక్షత వహించారు. ఆ దంపతులకు శ్రీ ఏ. వి రమణమూర్తి రు. 1000 ల బ్యాంక్ చెక్కు బహూకరించారు. ఆ క్రొత్త దంపతులకు సాంఘిక సంక్షేమ సహాయ అధికారి శ్రీ గోపాలరావు సమాజంలో వారి దాంపత్యం ఇతరులకు అదర్శప్రాయంగా వుండాలని సలహా ఇచ్చారు అనంతరం అయన పక్షాన వందన సమర్పణ చేశారు. (క)

కాకినాడలో పన్ను వసూళ్ళు

కాకినాడ, ఏప్రిల్ 13. కాకినాడ పురపాలక సంఘం 85-86కి పన్నులు పాత బకాయిలు 98 5 శాతం నాన్ టాక్సిన్ 99.2 శాతం మార్చి 31 వ తేదీకి వసూలు అయినట్లు మునిసిపల్ కమీషనర్ శ్రీ వి. వెంకటేశ్వర్లు తెలిపారు. (ని)

విశాఖలో నీటిఎద్దడి నివారణకు 150 బావులు

విశాఖపట్నం, ఏప్రిల్ 13 దానున్న వేసవి దృష్ట్యా విశాఖపట్నంలో మంచి నీటి ఎద్దడి నివారణకు మరో 150 గొట్టపు బావులు త్రవ్వనున్నట్లు నగర మేయర్ శ్రీ ఎన్ ఎస్ ఎన్ రెడ్డి తెలియ జేశారు.

మంచినీటి సరఫరాకు 12 ట్యాంకరు లను ప్రవేశపెట్టనున్నట్లు, బావులలో వూడిక తీయించనున్నట్లు ఆయన ఇక్ర వారనాడిక్కడ పత్రికావారితో చెప్పారు

మేఘాద్రిగెడ్డ మంచినీటి సరఫరా ఎత్తకాన్ని నగరవాసుల సంక్షేమార్థం త్వరలోనే చేపడుతుందని ఆయన చెప్పారు

ఈ పథకం మొదటిదశ ఈ ఏడాది లోగా పూర్తికాగలదని, దీనివల్ల రోజుకు అదనంగా 10 లక్షల గాలన్ల నీరు లభ్యం కాగలదని శ్రీ రెడ్డి వివరించారు రెండవ దశ పూర్తియినపుడు రోజుకు అదనంగా 20 లక్షల గాలన్ల నీరు లభ్యంకాగల దన్నారు

ఊటాడలో సైకిళ్ల పంపిణీ

పాంకొల్లు, ఏప్రిల్ 13 ఇక్కడకు సమీప ఊటాడ గ్రామంలో పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ మన్నె సత్యనారాయణమూర్తి (బాబు) బలహీన వర్గాల వారికి 30 సైకిళ్లు పంపిణీ చేశారు. యలమంచిలి మండలం తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ తమ్మిసీడి రిషురామ్ సభకు అధ్యక్షత వహించారు

మొగల్తూరు సమితి మండలాధికారి శ్రీ టి. బాలకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీ మంతెన జగన్నాథరాజు, శ్రీ యం ఏ. వరీద్ ప్రభృతులు ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని కార్యదర్శి శ్రీ జి. శేషవరావు నిర్వహించారు (క)

చీరాలలో వృద్ధుల సంక్షేమ సమాజం

చీరాల ఏప్రిల్ 13 ఉద్యోగాల నుండి వదవీ విరమణ చేసిన, ఏయస్ పైబడుటచే తమ వృత్తులను విడిచి పెట్టిన వృద్ధుల సమస్యలను ఒకరిపట్ల ఒకరికి అవగాహన పెంపొందించు కొనుటకు, ఆప్తాదరణ వాతావరణం పెంపొందించుటనే ఉద్దేశ్యంతో చీరాలలో "వృద్ధుల సంక్షేమ సమాజం" ఒకటి ఇటీవల స్థాపించబడింది ఈ సందర్భంగా చీరాల సాయిబాబా మందిరంలో ఏర్పాటయిన సభలో తమ సమాజానికి అధ్యక్షులుగా శ్రీరావులదేవేంద్రనాథంపంతులు, ఉపాధ్యక్షులుగా శ్రీవి నుచ్చారావు, కార్యదర్శిగా శ్రీ కన్నంరెడ్డిలక్ష్మయ్య, కోశాధికారిగా శ్రీ శంఖం వీరయ్యలను ఎన్నుకున్నారు వృద్ధులంతా ఉత్సాహంగా తమ సమాజంలో సభ్యులుగా చేరాలని సమాజ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు (క)

చీరాల భీమా ప్రగతి

జీవితబీమా సంస్థ, చీరాలబ్రాంచి గత సంవత్సరం కంటె గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు బ్రాంచిమేనేజరు శ్రీ ఎమ్ సత్యనారాయణ తెలియజేశారు 85-86కి రు 4,70,62,000 వ్యాపారం జరిగింది గత 7 సంవత్సరాలనుండి అభివృద్ధిఅధికారి శ్రీకె వెంకటేశ్వర్లు భీమా కోటీశ్వరుడిగా గుర్తింపబడుతుండగా, ఈ సంవత్సరం శ్రీ వై వెంకటప్పయ్య కూడా కోటీశ్వరుడిగా మారుటకు పై బడి వ్యాపారము చేసినట్లు శ్రీ సత్యనారాయణ వివరించారు. (వి)

శాళ్లపాలెం వైరుధానలోపై 970 వేల అంచనాతో నిర్మించతలపెట్టిన వారధికి శాసనసభ్యులు శ్రీ పి. వి కృష్ణారావు శంఖుస్థాపన చేశారు గ్రామ సర్పంచి శ్రీ యర్రా వెంకటరాయుడు నీటిపారుదల శాఖ యి యి శ్రీ రామేశ్వరరావు పాల్గొన్నారు

కళ్యాణ మండపం ప్రారంభోత్సవం

మార్కాపురం, ఏప్రిల్ 13 ఉగాది రోజున శ్రీశైలంలో ముఖ్యమంత్రి శ్రీ యన్ టి రామారావు శ్రీశైలం ట్రస్టు బోర్డు చైర్మన్, మాజీ ఎంబోమెంట్ కమీషనర్ కళాప్రపూర్ణ పైడి లక్ష్మయ్య రచించిన జ్ఞాపకాలు-వ్యాసకాలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. నిత్య శివ తాండవ నృత్య ప్రదర్శనను ఆయన ప్రారంభించారు నెల్లూరు శ్రీ నటరాజ కూచిపూడి నాట్య అకాడమీకి చెందిన కళాకారులు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు

రు 11 లక్షలతో నిర్మించిన నిత్య కల్యాణ మండపాన్ని శ్రీ యన్ టి రామారావు ప్రారంభించారు.

ఆసందర్భంగా మాట్లాడుతూ వివిధ రంగాలలో శ్రీ పైడి లక్ష్మయ్య చేసిన సేవలను కొనియాడారు ప్రతి వారు లక్ష్మయ్య రచనలను చదవాలని, వాటిని అనుసరించాలని కోరారు.

ఈ అపూర్వ తెలుగు సంవత్సరాది రోజున ఈ పవిత్ర స్థలంలో పుస్తక ఆవిష్కరణ, తెలుగు విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన వంటి మంచి పనులు చేయడం తన కెంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు

అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఆకాశ సంవత్సరంలంతాశుభంగాజరిగాలనికోరారు

ముందుగా శ్రీ రామారావును రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు యతిరాజారావు, ఇ. కృష్ణమూర్తి, ముద్దుకృష్ణమనాయుడు రాజగోపాల్‌రెడ్డి, ఫరూక్, కమీషనర్ శ్రీ వినాయక్, తదితరులు దేవాలయ గౌరవాలతో, వేద పండితుల వేద ప్రవచనాలతో, పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు

శ్రీ మల్లికార్జున స్వామికి, శ్రీ భ్రమరాంబకు అర్చనలు నిర్వహించారు.

ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వారిలో ట్రస్టుచైర్మన్ శ్రీ పైడి లక్ష్మయ్య, సభ్యులు కూడా ఉన్నారు ముఖ్యమంత్రికి ప్రసాదంతో పాటు పట్టు శేషవస్త్రాన్ని వారు బహూకరించారు.

శివాజి స్మారక భవనానికి సమీపంలో కృష్ణానది ఒడ్డున 20 ఎకరాలలో ప్రశాంతంగా ఉన్న స్థలంలో తెలుగు విశ్వవిద్యాలయ భవనానికి శ్రీ రామారావు శంకుస్థాపన చేశారు ఈ విశ్వవిద్యాలయం తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఆయన అన్నారు

సభకు విద్యామంత్రి శ్రీ ముద్దు కృష్ణమనాయుడు అధ్యక్షత వహించారు

పోయిన సంవత్సరం విశ్వవిద్యాలయానికి రు 4 కోట్లు, ఈ సంవత్సరం రు 2 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి అన్నారు

వేద ప్రవచనం తరువాత, మాతెలుగు తల్లికి అనేపాట పాడారు. శివాజీస్మారక భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలుగునేల గొప్పతనాన్ని శ్రీ రామారావు వివరించారు. ఆ భవనంలో మీటింగ్ హాల్‌కు ఆయన శంకుస్థాపన చేశారు.

జాతీయస్థాయిలో స్మారకభవన నిర్మాణానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, మనమంతా భారతీయులమని అందరూ గుర్తుంచుకోవాలని శ్రీ రామారావు అన్నారు

శ్రీ వీరభద్రునికి, శ్రీ భద్రకాళికి 10 కిలోల వెండి తొడుగులను ప్రదానం చేశారు. వాటిని హైదరాబాదుకు చెందిన శ్రీ వెంకటరత్నం బహూకరించాడు

రు 18 వేలతో అభివృద్ధి పరచిన అడిటోరియంకు దేవాదాయ శాఖామంత్రి శ్రీయతిరాజారావు ప్రారంభోత్సవం చేశారు

రు ఒక లక్ష 23 వేలతో అభివృద్ధి పరచిన అన్నపూర్ణ నిత్య అన్నదాన మందిరానికి హోంమంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు.

పాతబస్టాండు రోడ్డు వద్ద విశాలంతో నిర్మించిన వాణిజ్య వ్యవసాయ శాఖ మంత్రి ప్రారంభించారు (క)

ప్రతనాంధ్ర ఆనందము
బిల్ సిరాతో
ఇవికూడా లభిస్తాయి
ఆఫీసు గమ్, పేస్టు, స్టాంప్ పాడ్లు & స్టాంప్ పాడ్ సిరాలు.
ADWAVE/IRC/12450/TEL

నెల్లూరుజిల్లా సహకారశాఖ ప్రగతి

నెల్లూరు, ఏప్రిల్ 13 నెల్లూరు జిల్లాలో గల వరఎతి సహకార సంఘములకు స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణముల క్రింద నెల్లూరుజిల్లా కేంద్ర సహకార బ్యాంకు దాని అనుబంధశాఖల ద్వారా 1985 జులై నెల 1వ తేదీ నుండి యీ సంవత్సరం ఫిబ్రవరి నెలాఖరు వరకు 27-01 లక్షల రూపాయలు బట్వాడా చేయబడినది ఇందులో బలహీన వర్గములు, షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలవారికి 14-59 లక్షల రూపాయలు, యితర వర్గాలవారికి రు. 12.42 లక్షల రూపాయలు అందచేయబడినవి

దీర్ఘకాలిక ఋణములు

జిల్లాలో ప్రాథమిక వ్యవసాయాభివృద్ధి బ్యాంకుల ద్వారా 1985 జులై ఒకటవ తేదీ నుండి యీ సంవత్సరం ఫిబ్రవరి మాసాంతము వరకు 129 03 లక్షల రూపాయలు సభ్యులకు బట్వాడా చేయడమైనది ఈ మొత్తమును భూమి మరమ్మతు, బావులత్రవ్వకం, ఆయిల్ ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్లు, ట్రాక్టర్లు మొదలగు వ్యవసాయాభివృద్ధి కొరకు బట్వాడా చేయబడింది

సహకార మార్కెటింగ్

జిల్లా స్థాయిలో మార్కెటింగ్ సహకార సంఘము తాలూకాస్థాయిలో 20 మార్కెటింగ్ సంఘములు పనిచేయుచున్నవి నెల్లూరు జిల్లా మార్కెటింగు సహకార సంఘము ద్వారా 263047 రూపాయల విలువగలిగిన ఎడువులు సభ్యులకు సరఫరా చేయబడినవి

సహకార సంఘముల ద్వారా సరఫరా చేయుటకు 740 టన్నుల చక్కెర కేటాయించగా అందులో 10-52 లక్షల విలువగల 80 టన్నుల చక్కెర సరఫరా చేయడమైనది.

బలహీన వర్గముల సహకార సంఘములకు ఆర్థిక సహాయం

బలహీన వర్గముల సహకార సంఘములకు ఈ ఆర్థిక సంవత్సరమునకు 22000 రూపాయలు కేటాయించగా అందులో 18000 రూపాయలు వాటా ధనము కంట్రిబ్యూషన్ క్రింద ఎద్దులు కొనుగోలుకు సభ్యులకు మంజూరు చేయబడింది, షేడుకాపిటల్ కంట్రిబ్యూషన్ క్రింద ఆత్మకూరు గ్రామీణ విద్యుద్దీకరణ సహకార సంఘము వారికి 10 లక్షల రూపాయలు మంజూరుకాగా ఆ మొత్తమును ఆ సంఘమునకుబట్వాడా చేయడమైనది

షెడ్యూలుకులాల అభివృద్ధి పథకము

ఈపథకంక్రింద 1-950 లక్షల రూపాయలు 420 మంది షెడ్యూలు కులాలవారికి ఆర్థికసహాయము చేయుటకు కేటాయించబడింది,

గతజనవరి నెలలోకురిసిన అకాల అధికవర్షములకు చెడిపోయి రంగుమారిన ధాన్యమును రైతులవద్దనుండి కొనుగోలు చేయుటకు రైస్ పెడరేషను యొక్క ఏజంట్లుగా పనిచేయుటకు 7 సహకార సంఘములను జిల్లాలో ఎంపిక చేశారు.

నెల్లూరుజిల్లా సహకార శాఖాధికారి శ్రీ కె నుచ్చారావు ప్రత్యేక కృషి ఫలితంగా సహకారరంగంలో గణనీయమైన ప్రగతి సాధింపబడింది (వి)

యలమంచిలిలో తె. దే. కార్యాలయం

పాలకొల్లు, ఏప్రియల్13 ఇక్కడకు సమీప యలమంచిలి గ్రామంలో తెలుగు దేశం మండల కార్యాలయం జిల్లా అధ్యక్షులు శ్రీ మన్నె సత్యనారాయణమూర్తి బాబు ప్రారంభించారు

ప్రతినెల గ్రామ కమిటీ సమావేశాలు 1వ తేదీ నుండి 10 తేదీలోపు వేసి సమస్యలను మండల కమిటీ సమావేశాలు ప్రతినెల 10 నుండి 20 వరకు గ్రామ కమిటీల సమస్యలను చర్చించి తీర్మానాలను జిల్లా కమిటీకి నివేదించాలని, జిల్లా కమిటీ సమావేశాలు 20 నుండి 30 వరకు ఆ తీర్మానాలను చర్చించి ఆ సమస్యలను జిల్లా బోర్డు మీటింగ్‌లో చర్చకు దోహదం జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమం కార్యదర్శి శ్రీ జి శేషవరావు అధ్యక్షంలో నిర్వహించబడినది. (క)

పూనే, ఏప్రిల్ 13. కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్స్ సంస్థపై విదేశీమారకం నియమాల చట్టంక్రింద పెట్టబడిన కేసులో ఈ 15న ప్రాసెక్యూషన్ ఆరోపణల పత్రం సమర్పిస్తుంది ఆ తర్వాత ఆరోపణలపై విచారణ ఆరంభమవుతుంది

కొన్ని పేర్లలోనే ఉంది ఆ దర్జా, ఆ గొప్పదనం!
సునీల్ గవాస్కర్, యింకా దినేష్ ఎక్స్‌క్లూజివ్స్ లాగా.
ఇద్దరూ తమ తమ మైదానాల్లో అందరికంటే ముందే ఉంటారు గవాస్కర్ అసమానమైన బాట్స్‌మన్ దినేష్ ఎక్స్‌క్లూజివ్స్ అసమానమైన ప్యాబ్రిక్స్ మనవారి సూటింగ్స్‌లో ఎంతో దర్జాగా గొప్పగా చెప్పుకోదగే ప్యాబ్రిక్ దినేష్
ఇద్దరూ విశేషమే-ఇద్దరూ తమ తమ మైదానాల్లో అంటే ప్రసిద్ధి
dinesh
దినేష్ ఎక్స్‌క్లూజివ్స్
రేజెన్సీ · డైనాస్టీ · బ్లూ చిప్
తరతరాలుగా వంశ పారంపర్యంగా ప్రతిపాత్రమైనది.
SDM 1924 TL
దినేష్ మిల్స్ ప్రత్యేక షోరూమ్
మెసర్స్ ప్రేమ్
ఫస్ట్ ఫ్లోర్, 'ప్రియాధామ్', బ్రాడీ పేట్,
గుంటూరు 522 002



పచ్చదనం-పరిశుభ్రం

గ్రామీణ వృక్ష సంక్షేమానికి చక్కగా పోషించి పచ్చదనాన్ని పెంచే వారికెవరికైనా సరే ఉచితంగా మొక్కలు సంపకం చెయ్యాలని ప్రభుత్వ నిర్ణయం

పెరట్లో నాటడానికి	: జామ, సపోటా, కొబ్బరి
రోడ్ల కిరువైపులా నాటడానికి	: ఎక్కువకాలం మనగలిగి దట్టంగా చల్లని నీడనిచ్చే వేప, మామిడి, గానుగ, చింత, కుంకుడు, గుల్ మొహర్ ఇత్యాదులు
చెరువుల తీరాలలో	: తుమ్మ
చెరువుల గట్లపై	: కొబ్బరి, మామిడి
కాలవ గట్లపై	: కొబ్బరి
చేల గట్లపై	: సుబాబుల్, నీలగిరి, సరివి
పాఠశాలల, కార్యాలయాలల ప్రాంగణాలలో	: మామిడి. వేప, నేరేడు, కొబ్బరి, జామ ఇత్యాది రకాలు
పారిశ్రామిక కేంద్రాలలో	: వేప, గానుగ, నేరేడు, చింత, నిద గన్నేరు, నీలగిరి, గుల్ మొహర్, శిశు ఇత్యాది రకాలు

ఈ నెల 30 వ తేదీ లోగా

ఎవరికి ఎన్నెన్ని మొక్కలు ఏఏరకాలు కావాలో ఆ వివరాలు మండల రెవిన్యూ అధికారికి అందచేస్తే అవన్నీ ప్లానింగుబోర్డు సమావేశంలో పరిశీలించి నిర్ధారిస్తారు.

జూన్, జూలై, ఆగస్టు నెలలలో వర్షరుతువు ప్రారంభమయినప్పుడు చేపట్టే ఈ కార్యక్రమానికి త్వరపడితేగాని అనుకున్న మొక్కలివ్వడం కష్టమని గ్రామీణ ప్రజానీకానికి ముందుగా తెలియ చేయడమౌతున్నది.

వాతావరణ కాలుష్యాన్ని నివారించి కళకళలాడే కమ్మదనంతో సుజలాం సుఫలాం సస్యశ్యామలంగా మన ఆంధ్రావని పరిమళించాలన్న పారమార్థిక చింతనతో ఈ కార్యక్రమాన్ని ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్నది.

పచ్చదనాన్ని-పరిశుభ్రాన్ని పెంపొందించుదాం
వృక్ష సంక్షేమానికి గట్టి కృషిచేద్దాం

తెలుగు సమాచారం — ఆంధ్ర ప్రదేశ్ సమాచారం

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం చైత్రమాస శు పంచమి : సోమవారం
1986 వ సం ఏప్రిల్ 14 సోమవారం శు పంచమి : రా. 11-02.
రోహిణి. ఉ 7-52. వర్జ్యం: వ 2-10 మొదలు 3-58 వరకు.
1986వ సం ఏప్రిల్ 15 మంగళవారం శు షష్ఠి: రా 1-22.
మృగశిర : వ 10-52. వర్జ్యం రా 8-13 మొదలు 10.00 వరకు.

శ్రీ క్షయనామ సం చైత్రమాస శు పంచమి 14-4-1986 సోమవారం



శ్వాసమండలంలోని రోగాల వల్ల కనబడే లక్షణాలు - 3

(గత సంచిక తరువాయి)

కఫం. శ్వాసమండలంలో ఏర్పడే కొన్ని రోగాలవల్ల వస్తుందని అలా కఫం వచ్చేటప్పుడు దాని ప్రమాణం రంగు, రక్తజీర మొదలయిన వాటిని పరిశీలించాలని గతవారం తెలియజేశాను.

లౌతికంగా గాని, రసాయనికంగా గాని, సూక్ష్మక్రిముల ప్రభావంవల్లగాని శ్వాసమండలంలోని మ్యూకస్ పొర దాదించ బడినప్పుడు కఫం ఉత్పత్తి హెచ్చగుతుంది అలా కఫం ఉత్పత్తి అవటంవల్ల చీరాకు కలిగించే ఎస్తువుగాని క్రిమిగాని నిర్వీర్యం చెయ్యబడుతుంది. తర్వాత దగ్గురావటంవల్ల కఫం ఉమ్మి వేయబడుతుంది.

శ్వాసమండలంలో సూక్ష్మక్రిముల ప్రభావమువల్ల ఊపిరితిత్తులు దెబ్బతినినప్పుడు జీవకణాలు మొదలయినవి గాలిగొట్టాల గోడలద్వారా కఫాన్ని చేరుకుంటాయి ఊపిరితిత్తులలో రక్తస్రావం జరిగితే కఫంలో రక్తపు జీరగాని కఫంపూర్తిగా రక్తంతో మిశ్రమమైగాని కనబడవచ్చును

న్యుమోనియా మొదలయిన రోగాల వల్ల ఊపిరితిత్తులు దాదిలబడినప్పుడు కఫంలో తుప్పవట్టినట్లు మరకలు కనిపించవచ్చును

ఊపిరితిత్తులలో ఉన్న రోగాన్నిబట్టి కఫం పలుచగా జిగురుగాను, నల్లగాను, పీచులుగాను, రక్తంతో కలిసిగాని, తుప్పవట్టినట్లుగాని, ముద్దలు ముద్దలుగా గాని ఏర్పడవచ్చును

కఫాన్ని గాజుగ్లాసులలోకి ఉమ్మి వేయటం ద్వారా పై విషయాలను మరింతగా గమనించవచ్చును.

పిగరెట్లు పీల్చేవారికి ఎక్కువ మసిపొగ ఉన్న ప్రాంతాలలో నివసించే వారికి కఫం నల్లగా రావచ్చును

డిఫ్తీరియా, శ్వాసనాళాలలో వాపులు, అవరోధులు ఉన్నప్పుడు కఫం తెల్లగా గాని, పీళ్ళలాగాని ఉంటుంది దీనితో బాటుగా నిడుగుడుండటంకూడా సహజమే!

పీసులాగా, దుర్వాసనతో వచ్చేకఫం సూక్ష్మక్రిముల ప్రభావాన్ని తెలియజేస్తుంది

రక్తపు జీరతోగాని, రక్తంతో మిశ్రమమైనా కఫం వచ్చినప్పుడు క్షయరోగం గాని, క్యాన్సర్‌గాని ఉన్నదీ లేనిదీ తీర్మానించవలసి ఉంటుంది.

ఇంతకుక్రితమే చెప్పినట్లుగా ఊపిరితిత్తులలో న్యుమోనియా అనేవాపు ఉన్నప్పుడు కఫంలో తుప్పు మరకలు కనబడతాయి

ఆస్మారోగంగాని, ఈస్నోఫీలియా అనే రోగలక్షణం ఉన్నవారికి కఫం కొంతవరకు ముద్దలుముద్దలుగా ఉంటుంది.

బ్రాంకైటిస్ (గాలిగొట్టాల వాపు) బ్రాంకి యెక్టేసిస్ (గాలిగొట్టాలు పెరిగి వటం) మొదలయిన రోగాలు ఉన్నప్పుడు 24 గంటలలో ఉమ్మివేయబడే కఫాన్ని గాజు గ్లాసులలోపట్ట ఏరీజీంచటం చాలా అవసరం

కఫం ఉత్పత్తి అవుతూ ఉన్నప్పుడు దానిని లేబరేటరీలో పరీక్షించటం చాలా అవసరం ఎ ఎఫ్ బి స్పెయిన్ చేయిస్తే క్షయ రోగక్రిములు ఉన్నదీ లేనిదీ తెలుస్తుంది గ్రామ్స్ స్పెయిన్ చేయించటంవల్ల ఇతర సూక్ష్మక్రిములు తెలుస్తాయి

కొన్ని పందర్భాలలో కఫాన్ని "కల్చర్ అండ్ సెన్సిటివిటీ" పరీక్ష చేయించవలసి ఉంటుంది లేబరేటరీలో కఫంలోని సూక్ష్మక్రిములను కనుగొని వాటిని పెంచి, అవి ఏమందులకి లొంగుతాయో కనుగొనటమే ఈ పరీక్షలో ముఖ్యోద్దేశము

శ్వాసమండలంలో రోగాలవల్ల ఏర్పడే ఇతర లక్షణాలను గురించి వచ్చేవారం పరిశీలిద్దాం

—డా॥ కె. వెంకటేశ్వరరావు

ఉత్తరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

13వ సర్గ

తత్ర విద్రాం సమావిష్టః కుంభకర్ణో మహాబలః
బహూన్యబ్ద సహస్రాణి శయానో న ప్రబుద్ధ్యతే 7

కుంభకర్ణుడు మహాస్థానాన శయనగృహములో ప్రవేశించాడు మంచం పట్టుకున్నాడు అవులింత తీశాడు పడుకు వాల్చాడు వాటంతట అవే కళ్ళు మూతలుపడ్డాయి సంవత్సరాల తరబడి నిద్ర సాగుతూంది. మధ్యను మేల్కొల్పడం అనేదే లేదు

నిద్రాపి భూతేతు తదా కుంభకర్ణే దశాననః
దేవర్షి యక్ష గంధర్వాన్ సంక్షిప్తోహి విరంతపః 8

కుంభకర్ణుడు అలా నిద్రిస్తూ ఉండగా దశకంఠుడు లోకాలపై దండయాత్ర చేసి దేవతలను యక్షులను గంధర్వులను ఋషులను అడ్డూ అదూ లేనివాడై హతమార్చాడు

[కిరీట బలం, వరబలం- వాటితో గర్వంపెరిగి హింసాకర్ముడయాడు నిష్కారణంగా.]

(సశేషం)

గుండె సెగలు

కాపీ కొట్టడానికి మా విద్యార్థులకు సిగ్గు
లంచం పుచ్చుకోడానికి మా అధికారులకు ధర్మం
పథకాలసొమ్ము కాజేయడానికి మా నాయకులకు నీతి
పన్నులు ఎగగొట్టడానికి మా ధనవంతులకు న్యాయం
ఎన్నడూ భావించరు.

—కీర్తి నాగరాజు

విస్తరిస్తున్న కేంద్రం - అస్తమిస్తున్న రాష్ట్రాలు - 3

దిక్కుతోచని సర్కారియా సంఘం

(గతసంచిక తరువాయి)

రాష్ట్రప్రభుత్వాల ఆదాయపు వనరులను అర్థికాభివృద్ధికాలాను కించిత్తుగూడా పెంచే ప్రయత్నం కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలో, చోటుచేసుకొనకుండా వస్తూన్నది. ఆ పరవడిలోనే నడిచింది వర్తమాన సంవత్సరపు బడ్జెట్టుకూడా 1984-85 తో పోలిస్తే కేంద్రంనుండి రాష్ట్రాలకు కేంద్రప్రాయిత రాష్ట్రాలకు బదిలీఅయ్యే నిధులుగానీ వివిధపథకాలకు కేంద్రం అందించే సహాయంగానీ గ్రాంట్లుగానీ 51శాతం పెరిగాయని, కేంద్ర అర్థిక శాఖామాత్యులు తెలిపారు. ఇది రు 7542కోట్లనికూడా వాక్రువ్రాయ వంతోసం అయితే వన్నుల వసూళ్లు పెరగడం, చిన్నమొత్తాల పొదుపులో పెరిగిన విల్వలవల్ల కేంద్రానికి అదనంగా నిధులందాయి దాంతో రాష్ట్రాలకు వాటావున్నది అదేవారికి బదలాయించటం జరిగింది. పైగా చిన్న మొత్తాలపొదుపు పెరగడంతో రాష్ట్రప్రభుత్వాల ప్రమేయం, ప్రయత్నం వుండనేవున్నాయి. కనుక పైన పేర్కొన్నట్లు రాష్ట్రాలకు అదనంగా నిధులందాయని కేంద్ర విత్తీయమంత్రి పేర్కొనడం- అది హైదరాబాదులోని కేంద్ర దొరతనంవారి ఉదారతకు సాంకేతం మాత్రం కాదు. మార్కెట్ రుణాలలో రాష్ట్రప్రభుత్వాలకు వాటా పెంచాలని సిఫారుచేసింది 8వ విత్తీయ సంఘం. కేంద్రానికొచ్చే మార్కెట్ రుణాలలో రాష్ట్రాలకు 45 శాతం అందించేవాడు అది చతుర్థ పంచవర్ష ప్రణాళికనాటిమాట. అది ఆరవప్రణాళికా వాటికి 23శాతానికి దిగజారింది 8వ విత్తీయ సంఘంవారి సిఫారుసును అమలుచేసే ప్రయత్నానికి ఇంతవరకూ శ్రీకారమే చుట్టలేదు.

కేంద్రప్రభుత్వంవారు ప్రకటించే వార్షిక బడ్జెట్టు తాతి ఆశయాలకు ప్రతిబింబంగా నుండాలి. జనం అభీష్టాలను ఈడేర్చడానికి బాటలు వెయ్యాలి దేశం సర్వతోముఖాభివృద్ధి చెందడానికి పరవడి దిద్దాలి. కేంద్ర బడ్జెట్టుప్రతిపాదనల ప్రభావం, మనం కావాలనుకొన్న వద్దనుకొన్న రాష్ట్ర ప్రభుత్వాలపై పడితీరుతుంది జాతీయ అర్థిక ప్రగతిని బడ్జెట్టు నిర్దేశించాలి. మన భారత ఉపఖండం సమగ్ర అభివృద్ధిని సాధించి, ప్రగతి పథాన పయనించాలంటే, రాష్ట్రప్రభుత్వాల అర్థిక స్థితిగతులను, ఆదాయపు వనర్లను, అవసరాలను గూడా పరిగణనలోనికి తీసుకొని బడ్జెట్టు రూపొందించాలి అదిలేకుండా, మాది కేంద్ర దొరతనం, రాష్ట్రప్రభుత్వాల అవసరాలతోను, అక్షరాలా ప్రజల తనీస మనుగడను గమనంలోనికి తీసుకొనకుండా, బడ్జెట్టును తయారుచేయటంవల్ల వనగూడేది పరిమితమైన ప్రయోజనం మాత్రమే కాగలదు కేంద్ర దొరతనం వారి ప్రణాళికేతర వ్యయం పెచ్చుపెరుగుతూన్నది దానితో ప్రభుత్వాదాయం ఎంత పెరిగినా, అదికాస్తా హరించుకుపోయి, చివరికి మున్నాకు మున్నా, హళ్ళికి, హళ్లిగా మిగిలిపోతూన్నది రాష్ట్రాలను అర్థిక క్రమశిక్షణ నలవర్చుకొనమని గీతోపదేశం గావించే కేంద్ర దొరతనంవారు, తమ ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించుకొని, దాన్ని అభివృద్ధి పథకాల అమలు చేయడానికై, రాష్ట్రాలకుతరలించడం అవసరం. ఆ దిశగా మన ఆలోచనలు సాగాలి

వ్యవసాయాభివృద్ధికి, గ్రామీణోద్ధరణకు అదనంగా నిధులు కేటాయించామని ప్రగల్భాలు పలుకుతూన్నది. కొత్త ఢిల్లీ దొరతనం- మంచిదే.

గ్రామీణ, వ్యవసాయ రంగాల అభివృద్ధి అనేది రాష్ట్రాల బాధిలలో నున్నాయి కానీ దానికి విరుద్ధంగా నిధులను,రాష్ట్రాలకుఅందజేయకుండా ఈ కార్యక్రమాలను కేంద్రమే చేపడుతుంది అని, నిధులను వారిముడ్డి క్రింద పేరుకోనడం, రాజ్యాంగ విరుద్ధం సప్తమ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి నిర్దేశించిన నిధులలో 40 శాతం గ్రామీణాభ్యుదయాన్నిసుదీర్ఘంపరిధ్ధ నిధులలో 55 శాతం కేంద్ర దొరతనం వారే వ్యయపరచే విధంగా, వర కాలను ప్రణాళికలను రూపొందించుకొనడం, గమనార్హం సర్కారియా సంఘంవారు కేంద్ర రాష్ట్ర సంబంధాలపై పరిశీలన జరుపుతున్నారు. కేంద్ర-రాష్ట్ర అర్థిక సంబంధాలపై కూడా వారి పరిశీలనలో చోటుచేసుకొంటూన్నది అయితే ఆ సంగతికి కాంగ్రెసుపార్టీవారి నివేదిక ఇప్పటికీ బయటకొచ్చేదు అఖిలభారత కాంగ్రెస్ వర్కింగ్ సమర్పించవలసిన నివేదికను రూపొందించే భాధ్యతను ముందు శ్రీ శివశంకర్‌కువప్పజెప్పారు దాన్ని శ్రీయుతులు విశ్వనాథప్రతాప్‌సింగ్, పాముల పాటి వెంకటలక్ష్మీ నరసింహారావులను పరిశీలించమన్నారు ఆ తర్వాత ఆ పనికి శ్రీ ప్రణబ్ ముఖర్జీని నియమించామన్నారు చివరికి తిరిగి కాగితాలు శ్రీ శివశంకర్‌కే చేరుకున్నాయి. వారేమో వాణిజ్య శాఖామాత్యులయ్యారు కేంద్రం నుండి వచ్చిన నిధులను, రాష్ట్రం సక్రమంగా వాడడం లేదని ప్రచారం చేస్తూ, దేశంలో తిరుగుతున్నారు ఈ గడబిడలో పడి సర్కారియా కమీషన్‌కు కాంగ్రెసు వారం దించవలసిన నివేదిక జరాదు కాలేదు దానితో దిక్కుతోచని సర్కారియా సంఘం వారి గడువు కాలాన్ని పొడిగించవలసినదిగాకోరుతున్నది జాతీయ అభివృద్ధి మండలి, ఈ పిడాది అరంభంలో సప్తమ ప్రణాళికను ఆమోదించినప్పుడు, సర్కారియా కమీషన్ వారి సిఫార్సులు సమర్పించినాక, ప్రణాళికా పత్రంలో తగిన మార్పులు జరుగగలవని ఆశించారు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అందుకే సర్కారియా కమీషన్‌వారి సిఫార్సుల కొరకు జనం ఆత్రంగా వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు అయితే వారి సిఫార్సులు ఏమగునో విత్తనట్లుగా తున్ - మని పోవని ఆశిద్దాం.

(అయిపోయింది)

—డాక్టర్ యలమంచిలి శివాజి

మహిళలు - ఉద్యోగాలు

స్వాతంత్ర్యానికి పూర్వం భారతీయ మహిళలు పూర్తిగా వంటయింటికే పరిమితమయి వుండేవారు కడచిన రెండున్నర దశాబ్దాలుగా మహిళాలోకంలో చైతన్యం పురివిప్పింది ఈరోజున అన్ని రంగాలలో మహిళలు, పురుషులతో సమానంగా ముందంజవేస్తున్నారు

1973లో నమోదయిన ఉద్యోగుల సంఖ్య 51 లక్షలు, 1983 నాటికి ఇది 63 లక్షలకు పెరిగింది అంటే పెరుగుదల శాతం 22 అన్నమాట. ఇందులో పురుషుల సంఖ్య 45 లక్షల నుంచి 53 లక్షలకు (16 శాతం) పెరిగింది మహిళల సంఖ్య 60 వేల నుంచి 90 వేలకు (50 శాతం) హెచ్చింది మొత్తం ఉద్యోగుల లేదా కార్మికుల నమోదులో పురుషుల వాటా 1973లో 89 శాతం కాగా 1983 నాటికి ఇది 84 3 శాతానికి పడిపోయింది ఇదే కాలంలో ఉద్యోగినుల లేదా మహిళా కార్మికుల వాటా 11 శాతం (1973) నుంచి 15 7 శాతానికి (1983) పెరిగింది 1973 నుంచి 1983 వరకు అమలులోవున్న రిజిస్టర్ (లయిన్ రిజిస్టర్)లో వున్న వారివేర్లను పరిశీలించినట్లయితే అలాంటివారి సంఖ్య 51 లక్షలనుంచి 178 లక్షలకు అంటే 249 శాతం పెరిగింది ఇందులో పురుషుల సంఖ్య 45 లక్షలనుంచి 151 లక్షలకు అంటే 234 శాతం పెరగగా, స్త్రీల సంఖ్య 60 వేలనుంచి 27 లక్షలకు అంటే 3550 శాతం పెరిగింది! ఇక్కడకూడా స్త్రీలశాతమే ఎక్కువ- వృత్తి, సాంకేతిక, విద్యుత్, శాస్త్రీయ, ఇతర రంగాలలో మహిళలు అధికారి రంగం ఉద్యోగాలను కోరుతున్నారని ఈ అంకెలవల్ల తేలుతోంది

ప్రభుత్వరంగాలలో 1973 లో మొత్తం ఉద్యోగుల సంఖ్య 107 లక్షలు 1983లో ఈ సంఖ్య 151 లక్షలు అంటే 41 1 శాతం పెరుగుదల కాగా ఈ రంగంలో ఉద్యోగించేసే మహిళలసంఖ్య 90 లక్షలనుంచి 15 లక్షలకుఅంటేదాదాపు67శాతంపెరిగింది ఇదే ప్రయివేట్ రంగాలలో 1973లో మొత్తం ఉద్యోగాల సంఖ్య 68 లక్షలు కాగా 1983 నాటికి ఈ అంకె 73 లక్షలయింది ఇందులో మహిళల సంఖ్య 1973లో 11 లక్షలనుంచి (1973) 13 లక్షలకు (1983) పెరిగింది పెరుగుదల 18 1శాతం అటు ప్రైవేట్ రంగంలోను, ఇటు ప్రభుత్వరంగంలోను మహిళలు ప్రముఖ పాత్రవహిస్తున్నారన దానికి ఇంతకంటేవిదర్శనం ఏంకావాలి? తమకు ఉద్యోగాలయితే బాగానేవస్తున్నాయికాని హోదాలేదా ప్రతిపత్తిఅనేది లభించడంలేదని మహిళల ఫిర్యాదు పురుషులతోపాటుగా స్త్రీలకు సమాన హోదా లేదా ప్రతిపత్తి యివ్వని పక్షంలో ఉత్పాదన, పని పాడ్యం పడిపోయే ప్రమాదం వుందని నిపుణులు అంటున్నారు ప్రభుత్వేతర రంగాలలో స్త్రీలలో మూడు నాలుగు శాతం మాత్రమే పెద్ద పదవులలో వున్నారు మిగిలిన వారంతా పైస్థిపుణులు, గుమస్తాలు, టెలిఫోన్ ఆపరేటర్లుగా పనిచేస్తున్నవారే పురుషులతో సమానంగా మహిళలకు వివిధ రకాల విద్యలో శిక్షణగరపడం అవసరమనిపిస్తుంది మహిళల కోసం తగినటువంటి ఉపాధికల్పన విధానం కూడా అవసరం చేతివృత్తుల్లో, వహకార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించవలసి వుంది, మహిళా ఉపాధి కార్యక్రమాలకు భారతీయ బ్యాంకులు అవసరమయిన పర్యాలు తీసుకోవాలి ఇవన్నీ జరిగితే భారత దేశపు అర్థికాభివృద్ధికి మహిళలు కూడా పురుషులతోపాటుగా సమానంగా పాటుపడతారనడం కాయం

-ఆర్వి

చర్మ కారుల శిక్షణా కేంద్రం

ఆర్యా, 'పెనుమంట్ర' మండలంలో చర్మకారుల శిక్షణాకేంద్రము నొకదానిని 4 నెలల క్రితం ప్రారంభించియున్నారు ఈ శిక్షణా కేంద్రము హరిజనులకు దళిత హీన వర్గముల వారికి మాత్రమే నిర్దేశింపబడియుండగా, రాజకీయ పలుకుబడి గల స్థానిక నాయకులు మండలాధికారిని లోపరచుకుని అగ్రవర్ణాలవారైన క్షత్రియ రెడ్డి కులముల అభ్యర్థులకు సీట్లునిచ్చి హరిజనులకు ద్రోహం చేయుచున్నారు ఇవ్విధముగా హరిజనులు పొందవలసిన రాయితీలు అగ్రవర్ణాలవారు అపహరించుట హరిజనులకు అన్యాయము జరిగించుటయేయని ప్రాంతీయ హరిజన నాయకులు అంటున్నారు ఇందుగల విజ్ఞాపనలు ప్రభుత్వంవారు పరిశీలించి హరిజనులకు న్యాయం జరిగేలా చూడవలసిందని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను

యస్. జే పేడిడి, పొలమూడు శివాడు చెన్నాడ చెరువు, పెనుమంద్ర మండలం - 534240.

బస్‌స్టేషన్ కొరత

ఆర్యా. మండలకేంద్రము వాలుగు కూడలుల జంక్షను మరియు జాతీయ రహదారి జంక్షనుగాగల జగ్గంపేటలో ఏనాటినుంచో బస్‌స్టేషన్ సౌకర్యము లేకపోవడం వలన సమస్యగా పరిణమించినది గత సంవత్సరము పేపర్లలో బస్‌స్టేషన్ మంజూరు అయినట్లుగా వ్రాసినారు కాని ఇంతవరకు శంకుస్థాపన జరగలేదు బస్‌స్టేషన్ లేక ప్రయాణీకులు అ చెట్టుకింద, ఈ చెట్టుకింద నిలబడి కాలంగడుపుచున్నారు ఈ సమస్య తీరేదెన్నడో? విముక్తి కలిగేదెన్నడో?

హెచ్ వి ఎ శ్రీనివాస్. కేరళ శ్రీ హెచ్ వి కె మోహనరావు జగ్గంపేట

"తెలుగు" గ్రామాల బదలాయింపు

ఆర్యా. 1956లో రాష్ట్రాల పరిహద్దులు పునర్వ్యవస్థీకరణవలన జరిగిన మార్పులలో తెలుగుభాష మాట్లాడే జనాలు అత్యధికంగా ఉన్న కొన్నిగ్రామాలను కూడా ఆంధ్రప్రదేశ్‌కి పరిహద్దు రాష్ట్రాలయిన, ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో కలిపివేయటం జరిగింది అప్పటి రాష్ట్రప్రభుత్వం ఈ మార్పుని పెద్దగా పట్టించుకోలేదు, ఇలాంటి గ్రామాలను

ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి కలిపివేయాలని కేంద్రప్రభుత్వాన్ని మరియు ఆయా రాష్ట్రప్రభుత్వాలను కోరాలని 1968లో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రవేశపెట్టిన ఒక అనధికార తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించింది ఆ తరువాత ఈ 18సం॥లలో రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధగా వ్యవహరించినట్లు కన్పించదు 'తెలుగు ధనం" కోసం కృషిచేస్తున్న తెలుగుదేశ ప్రభుత్వం రాష్ట్ర సరిహద్దులలో ఇతర రాష్ట్రాలలో ఉన్న "తెలుగు గ్రామాలను" రాష్ట్రానికి తిరిగి బదలాయింపుకోసం గట్టిగా కృషి జరుపవలసిఉంది ఈ విషయంలో ఎత్తికలుకూడా తగిన సమాచారం సేకరించి ప్రభుత్వానికి ప్రజలకు తెలియజేస్తే బాగుంటుంది

నున్నా మధుచూదనరావు, బి పి 247 ఇర్రంమంజిల్ కాలనీ, హైదరాబాద్-500482.

హాస్యాస్పదం

ఆర్యా వండుగ దినాలలో జంతు హింసని నిషేధిస్తూ సంబంధిత ప్రభుత్వ అధికార్లు పత్రికా ప్రకటనలు విడుదల చేస్తుండడం, అవి ఎత్తికలలో ప్రచురిస్తూ ఉండడం అందరికీ తెలిసిన విషయమే మానవులు తోటిప్రాణుల్ని (జంతువుల్ని) వంపుతూ ఆహారంగా తినడం యుగాల నుండి సర్వసాధారణ విషయం అయింది తెల్లారి లేచేటప్పటికి కసాయిలాంటి లక్షలూ, కోట్లు జంతువుల తలలు దేశంలో తెగిపోతూవుంటాయి కత్తితో జంతువుల కుత్తుకలు కోయడానికి, కత్తిపీటతో కూరలు తరిగడానికి మధ్యవున్నతేడా మానవులు ఎన్నడూ తెలుసుకోవడంలేదు మనం మంచినీళ్ళు తాగడం ఎంత సర్వసాధారణవిషయమో, కోట్లాది జంతువుల కుత్తుకలు నరకడంకూడా రోజూ మనకి అంతసర్వ సాధారణవిషయం అయింది.

అతిసాధారణ విషయంగా సాగిపోతున్న ఈ చర్యని ఎండగవూట ఎందుకు నిషేధించాలి ఎండగరోజున జంతుహింస నిషేధిస్తూ ప్రభుత్వాదికార్లు చేస్తున్న ప్రకటన చదివినవుడు ఎండగరోజున ఎవరూ హత్యలు చేయకూడదు, ఎండగపూట ఎవరూ వ్యభిచారం చేయకూడదు. ఎండగపూట ఎవరు దొంగతనాలు, మోసాలు చేయకూడదు! అన్నట్లుగా నాకు అనిపిస్తున్నది

కొండిణ్య. 16-8-10. అసిషియల్ కాలనీ మహారాణిపేట, విశాఖపట్నం-2.

డిగ్రీ కాలేజి

ఆర్యా. మండలకేంద్రమైన జగ్గంపేటలో జూనియర్ కాలేజీ మాత్రమే ఉన్నది డిగ్రీ కాలేజీ లేదు. విద్యార్థులు చాలా ఆందోళన చెందుచున్నారు హైస్కూల్ సౌకర్యముకూడా లేదు

హెచ్ వి. ఎ శ్రీనివాస్ తండ్రి హెచ్ వి. కె మోహనరావు, జగ్గంపేట



తిరుమల ప్రజల విన్నపం

ఆర్యా! మేమూరరతరాలుగాతిరుమలగ్రామములో శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుటకువచ్చు యాత్రికులకు ఇతోధికసేవలు చేసుకుంటూ, వారివల్లరాగల ఆదాయముతో మా జీవనము గడుపుకొనుచున్నాము

1975 సం॥ తి. తి దే॥ వాడు తిరుమలకు ఒక "బృహత్పథకము"ను తయారుచేయుటకు నిశ్చయించి భారత దేశములోని ప్రముఖులైన సాంకేతిక నిపుణులను పిలిపించిరి

పదకు బృహత్పథకమువలన తిరుమల గ్రామ ప్రజలమైన మేమూనైవము బాగు పడగలమన్న ఆశతో ఎదురుచూచాము

కాగా నేడు తిరుమల తిరుపతి దేవస్థానం వాడు పూర్తిగ్రామమును స్వాధీనము చేసుకొను ఉద్దేశముతో తిరుమలలో స్వంతబాగాలయున్న 32 మంది యజమానులకు భూసేకరణచట్టముక్రింద 4(1) నోటీసును పత్రికా ప్రకటనలు చేసిరి మిగిలినవారికి సిద్ధమౌతున్నది.

యాత్రికులకువసతికల్పించనెపముతో వారికి కాటేజిలు పత్రములు, నిర్మించుటకు మా బాగాలు కోరుట తి తి. దే॥ వారికి న్యాయమేనా! స్థలములను వరిలించకనే తి తి దే వారి అభ్యర్థనను మన్నించి లాండు అక్విజేషన్ వాడు ప్రభుత్వముఅనుమతి కోరడంన్యాయమా!

శ్రీ వెంకటేశ్వరస్వామి వారు పురవీధులలో ఊరేగునప్పుడు వీధికి యిరుపైపులా జనమున్నచో మొంతఅందముగా నుండునూ హారతులు యిచ్చునపుడు యెంతమంది భక్తులు శ్రీ స్వామి అనుగ్రహం నందుకొనుచుండిరి ఇప్పుడు శ్రీ స్వామివారు తిరువీధులందు పోవునపుడు ఎందరు హారతులు యిస్తున్నారు ఎంతజనము వస్తున్నారు? ఒక్క మాట పెద్దలుపూహించిన అర్థమగును

పూర్వములో శ్రీ మహంతుల వారు మమ్మ తిరుమలకు ఆహ్వానించి తిరువీధులందు నివాసములకు కావలసిన ఏర్పాట్లు చేయించి, నివాసములుకల్పించి వచ్చు భక్తులకు సేవచేయుచూ వుండమని ఆదేశించిరి

గమక, ఇప్పటికైనా పురవీధులందు స్థావికులకు తగువసతులు యేర్పరచి, తిరుమల ప్రజలకు అన్యాయం జరుగకుండా చూడాలని మా మనవి

ఆకుల సుబ్రహ్మణ్యం (శ్రీ బాలాజి గృహయజమానులసంఘం, తిరుమల)

డెయిలీ సీరియల్



(గత సంచిక తరువాయి)

48 చక్రవర్తి ముఖారకోపం ఎదురుచూస్తున్నాడు రెండు మూడుసార్లు అప్పటికే పైముచూసాడు అమెవస్తూవుండటం దూరంనుంచేచూసాడతను గట్టిగా విట్టూర్చాడు ఓ-రి వద్ద పడ్డకుని ముఖం తుడుచుకుని కర్చీపు జేబులో పెట్టుకున్నాడు - అమెవైపే చూస్తూ.

"పైమెంతయింది ?" రాగానే అడిగింది అమె.

"అలేవారండీ . ఊరోజల్లో ఆడవాళ్ళు హైస్కూలు చదువుల్నుంచే వాచీ వ్యానిటీ బాగ్ అలవాటు చేసుకుంటున్నారు కాని మీదు పేరేవిధంగా కనబడటం ఆశ్చర్యంగా వుంది " అన్నాడతను పైము చెప్తూ

మరాత అతనివైపు పరిశీలనగా చూసింది

"అంత అవసరమా ?" తనే అడిగింది.

"అవసరమో కాదో మీ ఆడవాళ్ళకే తెలియాలి "

"వాచీ పైముకోసం ఎవర్నడిగిన చెప్తాడు ఇంట్లో అలారం పైము వీనుంది రోడ్డుమీద వాచీతోటి పనుందదు ఇంక వానిటీ బాగ్ అంటారా, బాగ్‌లో పెట్టుకునే వస్తువులు నాదగ్గర ఏమున్నాయి ? అందుకే వాటికోసం నేను పాకులాడను లేవని దాచడను మీ ప్రశ్నకు జవాబు దొరికిందనుకుంటాను." అంటూ ముగించిందామె

చక్రవర్తి ముఖం పాలిపోయింది "బావకొట్టేసి నోడుమూసేయటం అంటే యిదే !" అన్నాడతను అంతకన్నా వీనవాలో తెలియక

అతను ఎదురుగా వక్కున ఎవ్వాడు.

"ఎందుకు నవ్వుతున్నాడు ? . నన్నుచూసేనా లేక పైము అడిగినందుకా?"

"మిమ్మల్ని చూసి నవ్వడానికేముందండీ ! మీ అభిప్రాయం చెప్పాడు అంతే ! మీదుచెప్పిన ప్లాస్టిక్ నవ్వు తెప్పించింది ' అన్నాడు చక్రవర్తి.

"మిమ్మల్ని బాధిస్తే క్షమించండి " అర్థించిందామె

"బాధించేదేముంది యిందులో ? పైములో వనిలేకుండానే మీదు మీ పని చేస్తూవుంటారు చాలామంది పనంటే బద్ధకంగా వుంటారు నేనుమాత్రం పని చేయలేక మీవైపు చూస్తూ వుంటాను. అది గుర్తుకొచ్చి నవ్వొచ్చింది "

"చక్రవర్తి వివరంగా చెప్పి ముందుకు నడుస్తుంటే మరాతకూడా అనుసరించింది.

"మీదు ఎంతవరకూ వుంటారిక్కడ ?" అడిగిందామె

"అప్పుడే వెళ్ళి ఏంచేస్తాడు ?" ప్రశ్నించాడతను.

"ఏం లేకపోయినా యింటికి త్వరగావెళ్ళటం మంచిదికదా... రోజులపరిదాగోలేవు మీకేమైనా ఎమర్జెంటయితే "

విజాని కామెకు కూడా యింటికి వెళ్ళాలని లేదు. ఎదో వ్యాపకం వుంటే గతాన్ని మరిచిపోయేందుకు వీలవుతుంది విశ్వనాథ్‌ని సాధ్యమైనంత త్వరగా మరిచిపోవాలని ఆమె వుద్దేశం. కాని ఏంజరుగుతుందోనన్న భయం ఆమెక్షణం వేదిస్తూనే వుంది ప్రస్తుతం చక్రవర్తితో సాంగత్యం కొంత రిలీఫుగానే వుంటోంది

అక్కడున్న సిమెంటు బెంచీమీద యిద్దరు కూర్చున్నారు.

"ఇలా మీకెదురుగా కూర్చున్నందుకు మీకేమీ అభ్యంతరంలేదమకుంటాను" చక్రవర్తి అడిగేడు

"ఉంటే మీదు రమ్మనగానే వచ్చేదాన్ని కాదు. అమాత్రం నమ్మకం లేకపోతే ఎలా ?" మరాత దోరణి తనకే అర్థం కావటంలేదు.

"చూడండి- ఈ ఆఫీసులో అయిదారోరేదలమేలేరు ఆడవాళ్ళున్నారు ప్రతి వారికీ ఏదో దరిద్ర, కథ వుందంటారు, ఇక మీకేమో ఇంకా పెళ్ళి కాలేదు, పిల్లలున్నా లేకపోయినా ఎదుటివాళ్ళని గురించి వ్యాఖ్యానించటం యీ లోకం రివాజు మనం భయపడితే బతకలేము ఎదుట తిరిగితేనే అవదు జీవితం తెలుస్తుంది అప్పట్నుంచే అనుభవం గుర్తుచేస్తూ వుంటోంది కొత్తమలుపు అప్పట్నుంచే ప్రారంభం అవుతుంది " అన్నాడతను వేదాంత ఫక్కిలో.

మీదు దాగా మాట్లాడతాడు అనుభవం పొందేరా ?" నవ్వుతూ అడిగిందామె.

"నాకు ఈ ఉద్యోగం ఏమీ నచ్చలేదు. అందులో యీ పెళ్ళమ మీ పెళ్ళనుకు వచ్చేయాలంది, అప్పుడేనా విమగు, అలుపు మరిచిపోగలుగుదను."

చక్రవర్తి మాటలకు అమె అడ్డువడింది

[యింకావుంది]

దినఫలం

14-4-1986 సోమవారం శక సం 1908 - చైత్రం - 24

మేషం
వృషభం
మిదునం
కర్కాటకం
సింహం



తెలంగాణా, రాయలసీమల్లో దుమారాలు

ఏప్రిల్ నెలలో ఆంధ్రప్రదేశ్‌లో 39 డిగ్రీల(సెం) మించిన ఉష్ణోగ్రత వుండే ప్రదేశాలను, గరిష్ఠ ఉష్ణోగ్రతను సమవర్షపాతాన్ని పై పటంలో సూచించడం జరిగింది.

ఏప్రిల్ నెలలో పగటిపూట ఉష్ణోగ్రత, రాత్రిపూట ఉష్ణోగ్రత వేగంగా పెరుగుతాయి. కోస్తాలో గాలిలో తేమ అధికంగా వుంటుంది. లోతట్టుప్రాంతాలలో తగ్గిపోతుంది. తెలంగాణా రాయలసీమలలో గాలిదుమారాలు వస్తాయి. తెలంగాణాలో రెండు, మూడురోజులపాటు ఉరుములతోకూడిన జల్లులు పడవచ్చు. మిగిలినచోట్లకూడా ఒకటి, రెండురోజులు జల్లులు పడవచ్చు. వీటితోపాటు గంటకు 63 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం వుంది.

— దేశిరాజు కృష్ణారావు

సినిమా సమీక్ష

సినిమాలలో మార్పులు

సినిమాల నేటి పరిస్థితి గురించి తలచుకుంటే ఎంతో బాధ వేయడం వల్ల, ముఖ్యంగా మన తెలుగు సినిమాల పరిస్థితి, మరీ దయనీయంగా మారిపోయింది పాత సినిమాలకి వెళ్ళినప్పుడు ఎంతో ఆనందం, సంతృప్తి కలిగేది అదే ఇప్పుడు వస్తున్న సినిమాలకి వెళ్ళితే వస్తేది బాధ, ఆ సంతృప్తి అనాటి సినిమాలలో కథలోకాని, మాట పాటల్లో అయితే నేమి, నటనలో అయితే నేమి మనకు ఎంతో సంతృప్తి నిచ్చేది అదే ఇప్పుడు వస్తున్న సినిమాలలో నెత్తురు ప్రాధాన్యత ఇస్తూ, హత్యలు చేయడంలాంటివి చూపించడంవల్ల సినిమాల్ని పెడదారి పట్టిస్తున్నాయనటంలో సందేహంలేదు. ముఖ్యంగా యువతీ యువకులను రెచ్చగొట్టడమే కాకుండా వారిని నైతిక పతనానికి, నేరప్రవృత్తి వ్యాప్తికి ఈ సినిమాలు దోహదం చేస్తున్నాయనటంలో సందేహంలేదు.



సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల పరిష్కారానికి ఈనాటి దర్శకచిత్రాలు కొన్ని వస్తున్నా, కొంతోలేస్తుంటున్న ఇటువంటి ప్రయోజనాత్మక చిత్రాలు ఇంకా ఎన్నో రావలసి వుంది ఇలాగే సినిమాలలో రావలసిన మార్పులు చాలా వున్నాయి. ఆ మార్పులు సమాజాభివృద్ధికి సామాజిక జీవనంలో మార్పుకి దోహదంచే స్వేచ్ఛసినిమాలకి దేశాభివృద్ధికి, భావితరానికి బాటలు వేయటంలో తనదైన ఓ పాత్ర వుందని అనటంలో సందేహం లేదు.

-వి. రాఘవేంద్రరెడ్డి
తిరుపూరు.

శతవార్షికోత్సవం జరుపుకున్న బారువ పంచాయతీ

1885లో యూనియన్‌పంచాయితీగా ఏర్పడిన బాడువా గ్రామం సకాస్వామ్య విశేంద్రీకరణలో వివిధ దశలను దాటి ఇటీవలే శతసంవత్సర మహోత్సవాన్ని జరుపుకొన్నది ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో భీమునిపట్నం, మొదటి మున్సిపాల్టీగా అవాడు ఏర్పడినే బాడువా మొదటి పంచాయితీ యూనియన్‌గా ఏర్పడినది తీరప్రాంతమగు ఈ గ్రామం శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం శేంద్రావిరి మజాడ 8 కి॥మీ॥ దూరంలో వున్నది

ఈ గ్రామానికి సమీపంలోనున్న మహేంద్రగిరి పర్వతాలలో అర్జునుడు తపస్సు చేయుచూ పవిత్రమైన కపిల గోవును లేడిగా భావించి విల్లు ఎక్కుబెట్టి బాణాన్ని ఆ గోవునుండి కారిన రక్తపు చుక్కలు ఒకటి తక్కువగా కోటి శివలింగాలుగా మారాయని ఇప్పటి ప్రజలు చెప్పుకుంటారు ఈ కారణంగానే ఈ గ్రామాన్ని గుప్తకాశి అనికూడా పిలుస్తారు అంతేగాక గోహత్యా పాప విముక్తికై అర్జునుడు ఈ గ్రామంలో వున్న జనార్దనస్వామి ఆలయ ప్రాంగణంలో యజ్ఞము చేయగా దేవతలు సంతసించి పవిత్రమైన లింగాడు అక్షింతలు వల్లారని భారీవర్షాలు పడినప్పుడు అవి ఈ ప్రదేశంలో గొడుగుతాయవి అంటారు

ఇప్పటి మహేంద్రతనయా నది : ముద్రంలో కలుస్తుంది శ్రీ కృష్ణదేవరాయలు కటక్‌పై విజయంసాధించి తిరిగి వస్తున్న సమయంలో మహేంద్ర తనయా నదిలో స్నానంచేసి తన సర్వ ఆస్తిరాసు ఉమజ్ఞనం చేసినట్లు ప్రతీతి అతను బహుకరించిన జేగంట జనార్దనస్వామి ఆలయంలో ఇప్పటికీ వున్నది

బాడువాకు సుదీర్ఘమైన రాజకీయచరిత్ర వున్నది అప్పటి దిల్లానాయకులయిన పుల్లెల శ్యామసుందరరావు, సర్దార్ గౌతులచ్చన్న, ఎల్ ఎన్.పాణిగ్రహి, దుర్గల సాహు నాయకత్వంలో ఈ గ్రామప్రజలు స్వతంత్ర పోరాటంలో పాల్గొని ఉప్పుసత్యాగ్రహంవంటి ఉద్యమాలలో ముందంజవేసి ఓట్లపెట్టెలో ఒక్కఓటు కూడా వేయకుండా జాతీయ త్రివర్ణపతాకం, గాంధీజీ, నెహ్రూ, పటేల్, సుభాస్‌చంద్రబోస్‌వంటి జాతీయనాయకులను ఆశ్చర్యచకితులనుచేయగా గాంధీజీ బాడువా గ్రామాన్ని 1927వ సం॥లో స్వయంగా సందర్శించారు

జమీందారి వ్యవస్థకు వ్యతిరేకంగా రైతుకూలీ ప్రజలు జరిపిన పోరాటంలో బాడువాలో జరిగిన మహాపక్షకు జాతీయ కమ్యూనిస్టు నాయకులయిన హిరేన్ ముఖర్జీ, అజయ్‌ఘోష్, డాంగే, గోపాలన్ ప్రభృతులు విచ్చేశారు.

శ్రీ జనార్దనస్వామివారి కోవెల

ఆంధ్ర రాష్ట్ర గ్రంథాలయోద్యమ సందర్భంగా ఇప్పటి జరిగిన సభలకు కీ॥శే॥ కాశీనాదుని నాగేశ్వరరావువంటివారు, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, మాడపాటి హనుమంతరావు, అయ్యదేవర కాళేశ్వరరావు ప్రభృతులు హాజరై తమ అమూల్య సందేశాలను అందజేశారు. ఇప్పటి జరిగిన రాజకీయ సభలలో కీ॥శే॥ డా॥ రాజేంద్రప్రసాద్, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు, ప్రొఫెసర్ ఎన్ జి రంగా, డా॥ బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కొత్తపల్లి పున్నయ్య వారిసోదరులు కొత్తపల్లి వర్షయ్య నేటి రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి ప్రతిభాభారతి పుట్టింది ఈ ఊరిలోనేకాగా నేటి రాజకీయ దురంధరులు, ప్రజాశాలి, ప్రజాసేవకుడు సర్దార్ గౌతులచ్చన్న స్వగ్రామం ఇదే.

జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల 30 పడకల ఆసుపత్రి స్థాపనకు శ్రీ కొత్తపల్లి సరిపయ్యా అవిరళ కృషి చేశారు ఇప్పటి ఒకప్పుడు ఓడరేవు ద్వారా దూరప్రాంతాలకు వాణిజ్యం జరుగుచుండెడిది అది ఇప్పుడు ఆగిపోయినది పనిచేయని లైట్‌హౌస్ మాత్రమే మిగిలియున్నది ఇప్పటి రాష్ట్రప్రభుత్వం కొబ్బరిపిందెల ఉత్పత్తి కేంద్రం పీచు పరిశ్రమ కేంద్రాలను స్థాపించినది.

5 మహిళా సంఘాలుకూడా స్థాపించబడివున్నవి ఇప్పటి కొబ్బరి పీచు పరిశ్రమ కేంద్రంలో సుమారు 450 మంది శిక్షణ పొందుతున్నారు. ఇవేకాక 500 మంది చేపలవృత్తిపై జీవించుచున్నారు.

బాడువాకు సమీపంలో 500 ఎకరాల విస్తీర్ణంలోవున్న "దీలా" అనే పీట పరమ్పలో ప్రపంచం నలుమూలలనుండి వేలాది పక్షులు వలసవచ్చి 6 నెలల తరువాత తిరిగివెళ్ళిపోతాయి ఈ గ్రామంలో తీవ్రమైన పీటియెద్దడి ఉన్నందున పీటి సమస్యను పరిష్కరించవలసిన అవసరం ఎంతైనావున్నది. ఈ గ్రామానికి వచ్చుటకు రహదారి సౌకర్యాలు ఏర్పరచవలసివున్నది.

ప్రస్తుత సర్పంచ్ శ్రీ చంద్రపాత్రుడుగా 1885లో యూనియన్ పంచాయితీగా ఏర్పడినప్పుడు మొదటి అధ్యక్షులుగా ఎన్నుకోబడిన కీ॥శే॥ వాసుదేవ పాడికడుగా మనిషనవడు కావటం ఒక విశేషమనకతప్పదు.

—డా॥ పి. రంగారావు

కోటిలింగేశ్వరస్వామి ఆలయం

"ఆత్మబంధువు" పాటలలో ఆత్రేయకలంబలం

తమిళనాడులో 85 ఆగస్టు 15 వ విడుదలై పంచలనం సృష్టిస్తూ నేటికి పలు కేంద్రాల్లో ప్రదర్శింపబడుతూ దిగ్విజయాన్ని సాధించిన ... బారతీరాజా చిత్రం "ముదల్ మరియాదై" మరియు పూర్ణ ప్రకాష్ "ఆత్మబంధువు"గా తెలుగులోకి రూపొందించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని మే మొదటి వారంలో విడుదలకు సిద్ధమైంది.

బారతీరాజా ప్రతిభకు ప్రతీకగా నిలచిన యీ "ఆత్మబంధువు" చిత్రంలోని పాటలను పాత్రికేయులకు ఏప్రిల్ 9 న సాయంత్రం "దేవి-శ్రీదేవి" థియేటర్‌లో ప్రదర్శించారు. అతిముఖ్యాలైన 6 పాటలు రమణీయంగా పూర్తి బిట్ రూపంలో చిత్రీకరించబడ్డాయి ప్రతిపాటను ఇళయరాజా తన సంగీతంలో ప్రాణప్రతిష్ఠ చేసారు అని చెప్పక తప్పదు. మహా నటుడు శివాజీ - రాధ. మాతన కారలు రంజని - దీవన్ యీ పాటల్లో మనకు కన్పిస్తారు. ముఖ్యంగా "మనిషికోస్నేహం ... మనమకోదాహం", "ఏయ్‌గువ్వా ... ముద్దుగువ్వా", "పట్టి తెల్సామలే వంకు వెన్నెల్ని నేవే నా మావ కోసం" అంటూ సాగిన 3 పాటలు రసజ్ఞులను తలకింపజేస్తాయి. ఈ పాటలకు తమిళం మూలమే అయినా అజరేయ కలం అందాల్ని విరజిమ్మింది. ప్రతి పాటను ఆయన చక్కగా వ్రాసారు.

ఎస్ ఆర్. ఆర్ట్ క్రియేషన్స్ "ఆత్మబంధువు"లో రాధ

గ్లామర్ తారగా కన్పించే రాధకు యీ చిత్రంలోని పల్లెటూరి పిల్ల పాత్ర ధరించిన రాధకు ఎంతో వ్యత్యాసముంది యీ చిత్రంలో రాధ పల్లెటూరి పిల్లలకు ప్రతిబింబంలాంటి పాత్రలో అసమాన నటనను ప్రదర్శించి. అందరి ఆభిమానాన్ని పొందుతుంది. నడిగర్ తిలకం శివాజీగణేశన్ ఓ కొత్తపాత్రలో మనకు కన్పిస్తారు. రంజని - దీవన్ మరోజంటగా అరుణ, ఎడివుక్కరసి, పళ్ళరాజ్, జనకరాజ్ యితర పాత్రధారులు

కంపోజియం. పూర్ణప్రకాష్ సమర్పిస్తున్న యీ దక్కని చిత్రానికి నిర్మాత శ్రీమతి యం. బుధావిజి, స్క్రీన్‌ప్లే - దర్శకత్వం - బారతీరాజా.

—జి గన్

ఆర్.టి.సి. లో క్రమశిక్షణ ఎంతవరకు పెరిగింది!

సూర్యాపేట, ఏప్రిల్ 13 : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో క్రమశిక్షణ పెంచి ప్రజలకు మరింత సేవ చేయాలని సంస్థ సంకల్పించి క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకున్నప్పటికీ, క్రింది స్థాయిలో మాత్రం వారి ప్రవర్తనలో ఏ మార్పు మార్పురాలేదని ప్రజలు, ప్రయాణీకులు బాధపడుతున్నారు.

బస్సుస్టాండులో ఆర్టీసినుండి బస్సు కూలీలుగా లైసెన్సు తీసుకున్న కూలీల విషయం పేరే చెప్పనక్కర్లేదు. ఆర్టీసి వారు ప్రతి టిక్కెట్టుకు 50 కిలోల తూకం గల వివిధ పరకలకు ఉచిత లగేజి ప్రకటించింది. కూలీలకు తగు రేట్లను నిర్ణయించింది అయినా ఆర్టీసి కూలీలు వెనుకా ముందు ఆలోచించకుండా ప్రయాణీకులనుండి విపరీతమైన కూలీ రేట్లు గుంజుతున్నారు. ఏ మాత్రం కొంచెం తూకం మూటను బస్సు లోపల పెట్టినా లేక బస్సుమీద వేసినా 60 పైసలనుండి రూపాయివరకు తగ్గక గొడవచేస్తూ తీసుకుంటారు వీరిఆగడాలు ప్రయాణీకులు భరించలేకపోవుతున్నారు. వీరివాడు తమ పొట్టలు గడవక వలస వెళ్ళి కూలీ పనులకు పోయే తమతో వారి తట్ట చెంబు వగైరా చిల్లరసామాను (అంత కలిపితే అయిదు కిలోలసామాను బస్తామూట)కు కూడా రూపాయి తీసుకున్న సంఘటనలు జరుగుతున్నాయి

ఈనెల 5వ తేదీ సూర్యాపేట బస్సు స్టాండులో కూలి పనులకు పోయివస్తున్న మోతుకూడు గ్రామానికి చెందిన కూలీలు కొందరు తమ సామాను మూటలు, చేతిలో ట్రంకు పెట్టెలను బస్సులో పెట్టుకొనేందుకు పూనుకోగా ఆర్టీసి కూలీలు అడ్డగించి సామాను మూటకు 50 పైసలు పెట్టెకు ఒక్కరూపాయి చొప్పున బలవంతంగా వసూలు చేశారు వీరి అక్రమాలను ఆర్టీసి అధికారులు పట్టించుకోవడంలేదు.

సూర్యాపేటలో కూలీలు అసభ్యంగా మాట్లాడినా, ప్రవర్తించిన అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణీకులు బాధపడుతున్నారు ఆర్టీసి కూలీలో క్రమశిక్షణ పెరగాలని అసభ్యంగా మాట్లాడి, అక్రమాలకు పాల్పడే కూలీలపై తగుచర్య తీసుకోవాలని సూర్యాపేట నుండి ప్రయాణీకులుబాధిస్తున్నారు (క)

బస్సులు వేళప్రకారంసడపండి

సిద్దిపేట, ఏప్రిల్ 13. స్థానిక ఆర్టీసి డిపో బస్సులను నిర్ణీతవేళలను సడపాలనిపట్టణ బి జె పి. ప్రధానకార్యదర్శి శ్రీ ఎల్. వెంకటేశం సంబంధిత అధికారులను కోరారు, ప్రయాణీకుల ఇష్టాగోష్టి సమావేశంలో చేసిన సూచనలను అమలు చేయడం లేదన్నారు బస్సులు ఆలస్యంగా బయలుదేరడంవల్ల మండల కేంద్రాలకువెళ్ళే గ్రామీణ ప్రజలు యిబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఎక్స్‌ప్రెస్ బస్సులకన్నా మామూలు బస్సులు తక్కువగా వుండటం వల్ల మధ్యలో దిగిపోవాల్సిన ప్రయాణీకులు దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయారని శ్రీ వెంకటేశం ఆరోపించారు మామూలు బస్సులసంఖ్య పెంచాలని, సిద్దిపేటనుంచి తిరుపతి, భద్రాచలం, విజయవాడ, శ్రీశైలం, మంత్రాలయం ప్రాంతాలకు బస్సులు నడపాలని కోరారు

స్థానిక బస్‌స్టేషన్‌లో బస్సుల రాకపోకల వేళల పట్టికను పెట్టాలని విదారణగదిలో నిల్చొంది ఎల్లవేళలా వుంటూ ప్రయాణీకులకు తోడ్పడాలని శ్రీ వెంకటేశం సూచించారు పెక్కురిటీగార్డును ఏర్పాటుచేసి స్టేషనులోకి మేకలు,యితర జంతువులు రాకుండా కట్టుదిట్టం చేయాలన్నారు, స్టేషన్‌లో తిరగని పందాలను దూరచేయించాలన్నారు. (క)

విద్యా వ్యవస్థకు లయన్స్ సేవలు

రాజమండ్రి. ఏప్రిల్ 13 : విద్యా వ్యవస్థకు లయన్స్‌క్లబ్ విస్తృత సేవలను అందిస్తోందని లయన్ డిస్ట్రిక్టు గవర్నర్ డాక్టర్ కె. విశ్వనాథం పేర్కొన్నారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర అనం కళాకేంద్రంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ 5 వ వార్షిక సమావేశాలకు ఆయన అధ్యక్షత వహించారు

విశదపరిచిన లయన్స్‌క్లబ్ 12 కలర్ టి. వి నెట్టును వివిధ విద్యా సంస్థలకు గత తొమ్మిదినెలల కాలంలో ఇచ్చిందని అదేవిధంగా లయన్స్ కళాశాల స్కూలు భవనాల నిర్మాణానికి కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణానికి విరాళాలు ఇస్తూ సాంకేతిక స్వయం ఉపాధికల్పన శిక్షణ పాఠశాలల స్థాపనకు కృషిచేస్తున్నాయని ఆయన చెప్పారు.

లయన్స్ క్లబ్, లయన్ లేడీస్‌క్లబ్ లియోక్లబ్ గోదావరి అధ్వర్యంలో జరుగుతున్న ఈ సమావేశాలలో వివిధ ప్రాంతాలకు చెందిన లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ కోట మధ్రహ్మణ్యం, శ్రీ పై. వెంకటేశ్వరరావు, శ్రీ జి మురళీకృష్ణ శ్రీ జె పార్థసారథి, శ్రీ ఎం శ్యామలరావు, శ్రీ కె మోహనరావు ప్రభృతులు ఈ సమావేశాలను నిర్వహించారు. (వి)

విలేఖర్లపై విమర్శలు

రాజమండ్రి, ఏప్రిల్ 13 : సి పి ఐ నాయకుడు శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ కోటగుమ్మం సెంటర్లో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ పత్రికా విలేఖరులపై విమర్శల వర్షం కురిపిస్తూ కొందరు జర్నలిస్టులు అమ్ముడుపోతున్నారనటం వల్ల స్థానిక పత్రికా విలేఖరులు ఈ సమావేశాన్ని బహిష్కరించారు (వి)

శ్రీకాళహస్తీశ్వరస్వామి బ్రహ్మోత్సవ ఆదాయం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 13 : శ్రీకాళహస్తీశ్వరస్వామి బ్రహ్మోత్సవ ఆదాయం రు 69. 847. గత సంవత్సరం హుండీ వసూళ్లు రు 71,951 వచ్చింది. ఈసంవత్సరం ప్రవేశటిక్కెట్లు, స్పెషల్ దర్శనటిక్కెట్లు, లింగోద్భవ దర్శనటిక్కెట్లు, యితర ఆదాయాలు కలసి రు. 1.57.085. గత సంవత్సరం అన్నిరకాలవసూళ్లు రు. 1,59 817. 1984లో అన్ని రకాల వసూళ్లు రు. 1.27 722.

ప్రతి సంవత్సరం మహాశివరాత్రి ఆదాయం రు ఒకటిన్నర లక్ష దాటి నప్పటికి శివరాత్రి బస్సుమాత్రం రు50 వేలకు కమీషనరు మంజూరు చేయడం విచారకరంగా వున్నది.

సంవత్సర ఆదాయం రూ 25 లక్షలు దాటింది, కాని బ్రహ్మోత్సవ కాలంలో రథోత్సవానికి రథాలు లేక మామూలు బండ్లపై దేవుని ఊరేగించడం బాధాకరంగా వున్నది

కాన కమీషనరు వెంటనే రెండు రథాలు ఈ దేవాలయానికి మంజూరు చేయవలసి ఉంది. (క)

నిధిలావస్థలో ఉన్న మార్తాండేశ్వరాలయం

కడపగిరి, ఏప్రియల్ 13 : ఇక్కడి కొండమీదగల మార్తాండేశ్వరస్వామి శివాలయం పాలకుల నిర్లక్ష్యానికి గురి అయి శిథిలావస్థకి చేరుకుంటోంది దేవస్థానానికి ఆస్తిపాస్తులు చాలా ఉన్నాయి. దేవుని ఆస్తిమీద వేలాది రూపాయల ఆదాయం లభిస్తున్నా దేముడ్జీమాత్రం ఎవరూ పట్టించుకోవటంలేదు దేముడికి నిత్య నైవేద్యం కరువైంది కనీసం దేవస్థాన ప్రాంగణం శుభ్రపరిచేవారు కూడా లేరు. మల, మూత్ర విసర్జనలు జరుగుచున్నా పట్టించుకొనే దిక్కులేదు. వాస్తవంగా ప్రణాళికా పథంలో, దేవాలయ ఆస్తిపాస్తులను పక్రమంగా వినియోగించేలా చర్యలు గైకొన్నా- వచ్చే ఆదాయంలో దేవస్థాన నిర్వహణకు సగం ఇచ్చు చాలు.

కావున దేవాదాయ ధర్మాదాయశాఖవారు ధర్మకర్తల మండలి, ఈ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పలువురు కోరుతున్నారు. (వి)

శ్రీ కాళహస్తి బార్ అసోసియేషన్ కార్యవర్గం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 13 : స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులు శ్రీ కె. నారాయణస్వామి నాయుడు అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ పి ఎస్. గోపాలకృష్ణదాస్, ఉపాధ్యక్షులు శ్రీ ఇ దత్తవత్సల నాయుడు కార్యదర్శి శ్రీ పి. వట్టాలిరెడ్డి. సం కార్యదర్శి శ్రీ కె వి. రమణరావు, కోశాధికారి శ్రీ ఎం. ప్రసాద్. (క)

మే 11 న కళాసాగర్ బహుమతి ప్రదానోత్సవం

మద్రాసు ఏప్రిల్ 13 : ఈ నెల 20 న జరుగవలసివున్న కళాసాగర్ 14 వ వార్షికోత్సవాన్ని అనివార్య కారణంచేత మే 11 నాటికి మార్చడమైనది అందుచేత 12 వ కళాసాగర్ ఫిలిం క్రిటిక్స్ అవార్డు సంచన్ మద్రాసులో మ్యూజిక్ అకాడెమి (ఎ సి) హాలులో మే 11 ఆదివారం సాయంకాలం 6 గంటలకు ఘనంగా జరుగుతుందని కళాసాగర్ గౌరవ కార్యదర్శి శ్రీ ఎం వి మదన్ తెలిపారు

ఈ ఉత్సవంలో ఈసారి శ్రీయుతులు కోదండపాణి, పి హెచ్ రామారావు, మురళీమోహన్, విజయశాంతి, సుధాచంద్రన్, ఊర్వశి శారద, పద్మిని, కోట శ్రీనివాసరావు, రమాప్రభ ఎన్ పి దాసు, బహ్మణ్యం, పి. సుశీల మొదలగు సినీ ప్రముఖులు కళాసాగర్ ఫిలిం అవార్డులను అందుకుంటారు అని ఆయన తెలిపారు

బహుమతి ప్రదానోత్సవం

సిరిగుప్పా ఆనకట్టకు రిపేరు

బళ్ళారి, ఏప్రిల్ 12 : విడుగుప్పా విజయనగర ఆనకట్ట రిపేర్లులేక తెంచన కొండదిగ్గరవున్న ఆనకట్టవద్ద తుంగభద్రానది నీరురంధ్రాలద్వారా కారిపోయి, అనేకమందికి నీటి కొరతను రైతులకు పంట నష్టమును కలుగుచేస్తోంది పైగా యీ సంవత్సరం కొన్ని మాసాలుగా కాలువకు నీరు రాలేదని విడుగుప్పా మిలాద్ సమితి అధ్యక్షులు శ్రీ అబ్దుల్ నబి తెలిపారు

ఆనకట్ట రిపేరు చేయించి. కాలువలోని చెత్తాచెదారం తీయించి. నదినీరు కాలువకు వచ్చునట్లు చూడాలని యిందు మూలంగా రైతులు పంటఉత్పత్తి పెరగగలదని, అందుకు సంబంధిత అధికారులు శ్రద్ధవహించాలని వాటు కోరారు.

త్యాగరాజ ఆరాధన

తెలుగు, కన్నడ సాంస్కృతిక సమన్వయ మండలి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ రామచంద్రస్వామి దేవస్థానంలో 3రోజులపాటు శ్రీ త్యాగరాజస్వామి, పురందరదాసుల ఆరాధనోత్సవాలు జరుపబడ్డాయి.

శ్రీ లీడువ్వశెట్టి, శ్రీ కె. ఎల్. వరలింగరావు, శ్రీ జి తిమ్మప్ప పథలకు అధ్యక్షత వహించారు. 40 మంది కళాకారులు కార్యక్రమం నిర్వహించారు.

సమ్మె విరమణ

ఆదాయపన్నుశాఖ సమ్మెను విరమించుకొని మార్చి 31నుండి పనులకు హాజరయినట్లు కర్నాటక ఆదాయశాఖ ఉద్యోగులసంఘ అధ్యక్షులు శ్రీ ఎల్. బొరయ్య గ్రామ లెక్కాధికారులసంఘం అధ్యక్షులు శ్రీ హనుమంతప్ప తెలియచేశారు.

రు. 35 వేలు అపహరణ

స్థానిక వలదాత్ చిత్ర మందిరం ఉద్యోగి రామారావు, రాయల్‌సర్కిల్ సిండికేట్ బ్యాంకు నుండి రు 35 వేలు తీసుకొని సైకిల్ ఎక్కబోతుండగా, ప్రక్కనవున్న వ్యక్తి డబ్బుక్రింద పడింది తీసుకోమన్నాడు. క్రిందపడిన పిల్లర తీసుకొనేలోగా డబ్బుబ్యాగ్‌ను జనహరించి, ఆ వ్యక్తి పరారయ్యాడు. యీ విషయం తెలుసుకొని చిత్రమందిరం యజమాని గాంధీనగర్ పోలీస్‌స్టేషనులో నిర్యాదుచేయగా, అపరాధికోసం తీవ్రంగా గాలిస్తున్నారు. వేరాలకు దండన.

* * *

హోస్పేట తాలూకాలో పేకాట ఆడుతున్న 18 మంది పిని, మట్కా ఆడుతున్న 8 మందిని పోలీసులు అరెస్టుచేసి కోర్టులో హాజరుపరచగా న్యాయాధీశులు తలా రు 25 దండన విధించినట్లు తెలిసింది. (క)

నదులుఉన్నా నీటి ఎద్దడే!

కోటబొమ్మాళి, ఏప్రిల్ 13 : మెళియాపుట్టి మండలంలో తీవ్ర మంచినీటి ఎద్దడి ఏర్పడింది. అక్కడున్నట్లు రక్షిత మంచినీటి పథకాలు అమలు జరపకపోవడం, దాదాపు గొట్టపుబావులు ఏర్పరచకపోవడం, త్రవ్విన గొట్టపుబావులు కొన్ని పనిచేయకపోవడం, ఈ మంచినీటి ఎద్దడిని తీవ్రతరం చేసాయని, మండలి తెలుగుయువత అధ్యక్షులు శ్రీ కె. టి. కుమార్ తెలిపారు.

శ్రీకాకుళం జిల్లాలో వనరులుండి కూడా నీటికోసం కటకటలాడే ప్రదేశాలు అక్కడక్కడ కారణాలుఉన్నాయి "మహేంద్ర తనయా" లాంటి జీవనది "పాయి" పారుతూ ఉన్నప్పటికి ఆ నదీ పరీవాహక ప్రాంతంలో గల ఈ మండలి గ్రామాలకు అటు సాగునీటికోసం ఇటు రక్షిత మంచినీటి సౌకర్యంకోసం ఏర్పాట్లు చేయడంగానీ ఇంతవరకూ జరగలేదు

4 సంవత్సరాల క్రితం దాదాపు వద్ద రక్షిత మంచినీటి పథకం ప్రారంభించాలని, తద్వారా 4 గ్రామాల ప్రజలకు మంచినీటి సౌకర్యం ఏర్పడుతుందని. 15 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరుచేసింది. అయితే ఆ పథకం అలోచన నిమ్మకిందారని శ్రీ కుమార్ విచారం వ్యక్తపరిచారు

వెంటనే అధికారులు నీళ్ళబాంబుల ద్వారా నీరు సరఫరా చేయాలని మరికొన్ని బోర్ బావులు త్రవ్వవలసి అయిన ప్రభుత్వాన్నికోరుతున్నారు (క)

నక్కపల్లి సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఈ నెల 5 న బాలికలచే ఏర్పాటు చేయబడిన సైన్సు ఎగ్జిబిషన్‌కి ప్రారంభోత్సవంచేస్తున్న సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి కె. ప్రతిభా భారతి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ. సీతామహాలక్ష్మిని చిత్రంలో చూడవచ్చు.

గ్రామ పంచాయతి కార్యాలయం,

భట్టిప్రోలు

ఆర్. ఓ. సి. నెం. 128/85ఎ1, తేది: 11-4-86

టెండరు నోటీసు

రేపల్లె పంచాయతి సమితిలోని భట్టిప్రోలు గ్రామ పంచాయతీకి దిగువ తెల్పిన రోడ్ల పనులు, కూరగాయల మార్కెటు శాశ్వత దుకాణములలో గదులుగా విభజించి నామరాయి పరచుట మరియు ఎమ్. వి. లాంపులనుసప్లయి చేయుటకు నీటు వేసిన టెండర్లను ది. 24-4-1986వ తేదీ సాయంత్రం 3-00 గంటల వరకు పంచాయతీ కార్యనిర్వహణాధికారి గారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. సదరు టెండర్లను అదే రోజు సాయంత్రం 3-30 గంటలకు హాజరైన టెండరుదార్లు లేక వారి ఏజంట్ల సమక్షమున తెరువబడును. పంచాయతి వారిచే నిర్ణయించిన ధరావతును చెల్లించి టెండరు దరఖాస్తును దాఖలుచేయవలయును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

క్ర. నెం.	వివరము	ఎస్టిమేటు రు.	ధరావతు రు. పై.
1.	ఆదినారాయణ వీధికి మెటలుతో రోడ్డును వేయుట.	7700/-	190-00
2.	పంచాయతి కూరగాయల మార్కెట్టులోని శాశ్వత దుకాణముల షెడ్లలో గదులుగా విభజించి నామరాయిని పరచుట.	10000	250-00
3.	ఎమ్. వి. లాంపుల సెట్లు (250W గల బల్బుతో సహా) కావలసిన పరికరములతో ఐఆర్. జి. ఇ. సి. ఫిలిప్పు కంపెనీల అథరైజుడు డీలర్ల మంది మాత్రమే (8అ.ల పొడవు, 1½సైజు జి.ఐ.పైపుకు ½ ప్లేటుతో తయారుచేయబడిన క్లాంపుతో సహా సప్లయి చేయుట.	—	500-00

(సం) జి. నాగేశ్వరరావు,
కార్యనిర్వహణాధికారి.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

నెం. 8/86. తేది 1-4-1986.

ఈ దిగువ తెలియర్చిన 3 పనులకు వేర్వేరుగా నీలువేసిన టెండర్లను డివిజనల్ సీనియర్. కన్‌స్ట్రక్షన్, నెం.18.మిల్లర్స్‌రోడ్.బెంగుళూరు-540046 వారిచే 12 మే. 1986 సా. 3 గంటలవరకు స్వీకరించబడి అదే రోజు సా. 3-30 గంటలకు తెరువబడును. ఇతర సమాచారమును టెండరుపారం నందు చూడవచ్చును. వీటిని 12 మే, 1986 మ. 12 గంటల వరకు విక్రయించబడును.

క్ర. నెం.	పని వివరము	సుమారు విలువ	ధరావతు
	బెంగుళూరు సిటి-గుంతకల్ కన్వర్షన్: ఈదిగువ కనిపించిన 22.5 కి.మీ. ఎత్తు బ్రడ్ లైన్ ఎలివేషన్ పరపరా, ఫాబ్రికేషన్, ఎరక్షన్ చేయుటకు మరియు గాల్వనైజింగ్ చేయుటతోపాటు ఫౌండేషన్లు కూడా చేయవలెను.	రూ.	రూ.
1.	యెలహంక స్టేషన్ యార్డు-2 నెం.	66300/-	1700/-
2.	కన్నవంద్ర స్టేషన్ యార్డు-2 నెం.	66300/-	1700/-
3.	ధర్మవరం స్టేషన్ యార్డు-3 నెం.	98450/-	2500/-

టెండరు ఫారం 1కి వెల రు. 31-35 (ముప్పయి ఒక్క రూపాయలు, ముప్పయి ఐదు పైసలు మాత్రం) (పోస్టుద్వారా పంపుటకు అదనంగా రు. 10/- చెల్లించాలి) (ఈ పైకం తిరిగి యివ్వబడదు). టెండరు ఫారమును నగదుగా డివిజనల్ క్యాషియర్ (కన్‌స్ట్రక్షన్). దక్షిణ రైల్వే బెంగుళూరు-560046 వారికి లేదా దక్షిణ రైల్వేలోని ఏ స్టేషన్ మాస్టరుకైనను చెల్లించి, రసీదును అభ్యర్థనతోపాటు టెండరు ఫారం సరఫరా కోసం దాఖలుపర్చవలెను.

Pub. 4/I/A/9/5/2-4-86.

భూసేకరణ ప్రకటన

1923 వ సంవత్సరపు 38 వ నెంబరు చట్టము ద్వారా మరియు 1976వ సంవత్సరపు (22 వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టము ద్వారా సవరణ చేయబడిన 1894వ సంవత్సరపు (నెం. 1) భూసేకరణ చట్టము సెక్షను 6 క్రింద జారీ చేయబడిన ప్రకటన.

ఆర్. సి నెం. జి 13-106/86. తేది : 25-3-86

భూసేకరణ చట్టము 6వ సెక్షను సమసరించి ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన ఎ. 2-48 సెంట్లు విస్తీర్ణము గాని అంతకు కొంచెము ఎక్కువ గాని తక్కువ గాని భూమి ప్రజోపయోగార్థము అనగా పెద్దాపురం గ్రామము నందలి పేదవారికి యిండ్ల స్థలముల కొరకై సెక్షను 17 (2) క్రింద అవసరమైయున్నదని కృష్ణాజిల్లా కలెక్టరుగారు ధృవీకరిస్తూ సెక్షను 3. 7ల క్రింద మండల రెవిన్యూ అధికారి, పీడుగ్గపాడు వారిని కలెక్టరుగారి అధికారములను నిర్వహించుటకు నియమించుచూ సదరు భూమిని సేకరించుటకు ఆదేశించియున్నారు. భూసేకరణ చట్టములోని 9 (1) సెక్షను నోటీసులో చూపబడిన భూములను సెక్షను 17 (2) క్రింద సదరు నోటీసు ప్రకటించిన 15 రోజుల తరువాత స్వాధీనము చేసుకొనవచ్చునని కూడా కృష్ణాజిల్లా కలెక్టరుగారు ఆదేశించియున్నారు. సదరు భూమి యొక్క ప్లాను మండల రెవిన్యూ అధికారి, పీడుగ్గపాడు వారి కార్యాలయములో వుంచబడినది. కార్యాలయపు పనివేళలలో వానిని పరిశీలించుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: కృష్ణా మండలము : పీడుగ్గపాడు గ్రామము : పెద్దాపురం

భూమి యొక్క వివరము నంజ/పుంజ	సర్వే నెంబరు సబ్ డివిజను నెంబరు	పట్టాదారు / అనుభవదారు	సుమారు విస్తీర్ణము	సాగు లేక బంజరుభూమా
పుంజ	183	పగ్గుర్తి రాములు " వెంకయ్య " చినవాగయ్య " రోశయ్య " పెదనాగయ్య	ఎ.2-48 సెంట్లు	సాగు

మొత్తం: ఎ. 2-48 సెంట్లు

[సం.] ఆర్. పి. అగ్రవాల్,
కలెక్టరు. కృష్ణాజిల్లా.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, మోటూరుమండలం, తమిరిశ గ్రామములో యున్న చెరువు సరియు సత్రం తాలూకు R S. No. 493లో ఎ 9-00 ల విస్తీర్ణము గల చెరువులో చేపలపట్టుటనే హక్కు రెండుసంవత్సరములకు అనగా 30-6-87 వరకు నీడ్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరుదారు రు. 1000-00 ధరావతు డిమాండుడ్రాఫ్టు ద్వారా టెండరుకు జతపరచి యీ క్రింది అడ్రసు వారికి 26-4-86 తేదీ సాయంత్రం 3 గంటల లోపల పంపుకొనవలెను. ధరావతు లేని టెండర్లు అంగీకరించబడవు. టెండర్లు టెండరుదార్ల సమక్షమున అదేరోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును. మిగతా వివరములు మరియు షరతులు చైర్మన్‌గారిని కలసి తెలుసుకొనవచ్చును.

బొప్పన రామమోహనరావు,
ధర్మకర్తలమండలి అధ్యక్షులు,
చెరువు & సత్రం.

తమిరిశ 11-4-86 } తమిరిశ. Pin. 521327

సాహిత్య మాసపత్రిక
"భారతి"
చదవండి!



లగేజి వ్యాను బోల్తా: ఒకరి దుర్మరణం

రామచంద్రపురం. ఏప్రిల్13: రామచంద్రపురం - మండపేట రోడ్డులోని మాచవరం వంతెనవద్ద 9వ తేదీ తెల్లవారు జామున ఒక లగేజి వ్యాను ప్రమాదవశాత్తు రోడ్డుప్రక్కనే ఉన్న కాల్వలోనికి జారిపడిపోవడంతో వ్యానులో ప్రయాణిస్తున్న శ్రీ మంజులూరి ఆంజనేయులు (45) అక్కడికక్కడే మరణించాడు. మహేంద్రవాడకు చెందిన శ్రీ ఆంజనేయులు కాకినాడలోని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలో సూపర్‌వైజరుగా పనిచేస్తున్నట్లు తెలిసింది.

గ్రామాలలోని సహకార సంఘాలకు పంపిణీకై, జనతా వస్త్రాల బేళ్ళతో పాటుగా ఈ లగేజి వ్యానులో శ్రీ ఆంజనేయులు కాకినాడ నుండి బయలుదేరారని తెలిసింది.

బట్టల మూటల మధ్య నీళ్ళలో చిక్కుకుపోయిన శ్రీ ఆంజనేయులు శవతిక కాయాన్ని బయటకు తీయడానికి చాలా శ్రమపడవలసి వచ్చింది. స్వల్ప గాయాలతో వ్యాను డ్రయివరు ప్రమాదం నుండి బయటపడ్డాడు. శవాన్ని పోస్టుమార్టంకు పంపి, స్థానిక ఎస్. ఐ. శ్రీ వి. వెంకటేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నాడు.

శ్రీ ఆంజనేయులు భార్య, నలుగురు కుమార్తెలు రామచంద్రపురంలోనే నివాసముంటున్నారు.

శ్రీ ఆంజనేయులు మృతిపట్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రాయవరం సమితి అధ్యక్షులైన శ్రీ వుండవిల్లి సత్యనారాయణమూర్తి, స్థానిక న్యాయవాది శ్రీ పిల్లా జానకి రామయ్య, ఇంకా పలువురు సహకార సంస్థల ఉద్యోగులు తీవ్ర సంతాపం ప్రకటించారు. (క)

న్యాయవాది ఇంట్లో బాంబులు

సిహోర్. ఏప్రిల్ 13 : స్థానిక న్యాయవాది ఒకరి ఇంట్లో జరిపిన అలమారులో ఒక ప్లాస్టిక్ సంచిలో రెండు బాంబులుదొరికాయని ఎస్.పి.శ్రీ ఎస్.పి. గుప్త తెలిపాడు.

ఆ తర్వాత ఆ న్యాయవాది కోసం కోర్టు వద్దకు వెళ్తే ఆయన కనిపించలేదు.

అదలా వుండగా నిన్న 7 బాంబుల స్వాధీనం సందర్భంగా అరెస్టయిన ముగ్గురు వ్యక్తులకు మేజిస్ట్రేటు నేడు పోలీసు కస్టడీ విధించాడు.

యస్. గోపాలరావు

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్. ఏప్రిల్ 13 : నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెసు (ఐ) పార్టీ కార్పొరేటర్ల నాయకుడుగా శ్రీ యస్. గోపాలరావును పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు నామినేట్ చేశారు.

ఉపనాయకుడిగా శ్రీ కె.వి.కె. రామారావును, కార్యదర్శిగా శ్రీ యం. మూసీషను, కోశాధికారిగా శ్రీ అమరనాథ్‌ను, విప్‌గా శ్రీ వి.యస్. రెడ్డిని కూడా ఆయన నామినేట్ చేశారు.

గ్రామ పంచాయతి కార్యాలయం, కలిదిండి.

ఆర్. ఓ. సి నెం : 42/86. తేది. 7-4-86

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, కలిదిండి మండలం, కలిదిండి గ్రామ పంచాయితికి 1986-87 సంవత్సరానికి కావలసిన ఈ క్రింది అర్టికల్సు మరియు ఈ క్రింది వివరించిన రోడ్లు పనులు చేయుటకుగాను అర్హతగల డీలర్ల నుండి మరియు ఈ పంచాయతి రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి ది. 24-4-86 వ తేదీ గురువారము మధ్యాహ్నము 3-00 గంటల వరకు ఈ గ్రామ పంచాయతి కార్యనిర్వహణాధికారిచే గాని లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని సదరు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నము 3-30 గంటలకు హాజరు కాబడిన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరము	ఎస్టిమేటు మొత్తము రు.	చెల్లించవలసిన ధరావత్తు రు.
1.	1986-87 సంవత్సరానికి కలిదిండి గ్రామ పంచాయితికి కావలసిన లైటింగ్ అర్టికల్స్ సప్లయి చేయుటకు గురించి	——	500/-
2.	1986-87 సంవత్సరానికి కలిదిండి గ్రామ పంచాయితికి కావలసిన స్టేషనరీ సామానులు కొనుగోలు చేయుటకు గురించి	——	200/-
3.	1986-87 సంవత్సరానికి కలిదిండి గ్రామ పంచాయితికి కావలసిన పబ్లిక్ హెల్త్ అర్టికల్స్ సప్లయి చేయుటకు గురించి	——	200/-
4.	కలిదిండి గ్రామ పంచాయితి ఏరియాలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి రామాలయం వరకు రోడ్డు రిపేరు చేయుటకు గురించి	10,000/-	500/-
5.	కలిదిండి గ్రామ పంచాయితి ఏరియాలో పేట కలిదిండి ఆర్ అండ్ బి రోడ్డు నుండి జి. బలరామయ్య ఇంటి వరకు రోడ్డుకు క్వారీడస్ట్ పోయుటకు గురించి	10,000/-	500/-

కార్యనిర్వహణాధికారి నోటు: పై సూచించిన లైటింగ్ అర్టికల్స్ సప్లయి చేయుటకు స్మాల్ స్కేలింగ్స్ ఇండస్ట్రీస్ వారికి మాత్రము ప్రత్యేకత ఇవ్వబడును.

(సం) కె. వి. రాఘవులు,
కార్యనిర్వహణాధికారి.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నెం. 11/86

ఈ క్రింది పనులు చేయుటకుగాను విడి విడిగా నీలువేసిన టెండర్లు యీ క్రింది సంతకందారునికి ది 8-5-1986 నాడు ఉ. 11 గం. వరకు కోరబడుచున్నవి.

పనుల నెం.	పని వివరణ	సుమారు విలువ లక్షలలో	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము
	మోటుమర్రి నుండి జగ్గయ్యపేట వరకు ఒక క్రొత్త బ్రాడ్‌గేజ్‌లైను నిర్మించుట.		
1)	ch. 800M నుండి ch. 11145M వరకు పట్టాలు వేయుట, కలుపుట. 50 mm రాతి కంకర సప్లయి చేయుట, పేర్చుట, టాంపింగ్ వగైరా - రీచ్-I.	14.60 లక్షలు	20,000
2)	ch. 11145M నుండి 19735 M వరకు పట్టాలు వేయుట, కలుపుట, 50 mm రాతి కంకర మరియు మొదుం కంకర సప్లయి చేయుట, పేర్చుట, టాంపింగ్ వగైరా-రీచ్-II.	14.40 లక్షలు	20,000
3)	ch. 1973 M నుండి 30080M వరకు పట్టాలు వేయుట, కలుపుట, 50 mm రాతి కంకర, మొదుం కంకర సప్లయి చేయుట, పేర్చుట, టాంపింగ్ వగైరా-రీచ్-III.	16.90 లక్షలు	20,000

టెండర్లు ఈ క్రింది వివరకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత ఫారములందే వుండవలెను. వీటికిగాను ప్రతి పనికి సెట్టు ఒకటికి రు. 31-85 (రు. 30+1-85 APGST) చీఫ్ క్యాషియర్, దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్, విజయవాడ, హుబ్లీ మరియు గుంతకల్‌నకు లేదా దక్షిణమధ్య రైల్వేలోగల ఏదేని స్టేషను మాస్టరుకు చెల్లించి అట్టి పొందిన అట్టి రసీదును వ్రాతిమూలకమైన అభ్యర్థనతో జతపర్చినంపుతూ స్వయంగా ది 5-5-86 సా. 5 గం. వరకును లేదా లేదా రు. 41-85 (30+1-85 APGST + రు. 10/- పోస్టేజి కొరకు) చెల్లించి పోస్టుద్వారా 28-4-86 నాటికు పొందవచ్చును. ఈ ఆఫీసుకు సమసరి పంపబడు చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము వాపసు చేయబడదు. ధరావతుసొమ్మును 7-5-1986 నాడు మ. 2-30 గంటకు ముందుగా జమకట్టవలెను, టెండర్లు ది. 8-5-1986 నాడు ఉ. 11-30 గం.కు తెరువబడును.

చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)
దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్.

PRU 12/86-87

థాయ్‌లాండ్ వెళ్లాలని అనుకుంటున్న స్నేహ

న్యూఢిల్లీ. ఏప్రిల్ 13 : ధార్మిక్ శోభరాజ్‌ను భారత న్యాయస్థానానికి ఒప్పగించటానికి సంబంధించిన పత్రాలను పరిశీలించటానికి అతడి స్నేహితురాలు, న్యాయవాది కుమారి స్నేహ సెంగార్ థాయ్‌లాండ్ వెడదామనుకున్నట్లు క్రైమబ్రాంచి పరిశోధకులు వెల్లడించారు. శోభరాజ్‌కు సంబంధించిన కేసును కుమారి స్నేహ రూపొందిస్తున్నారు. ఆమె ఏప్రిల్‌లోనే లలిత్‌పూర్‌లోని తన ఇంటికి వెళ్ళాలనుకున్నారు. అయితే తన ఒప్పందంపై అప్పీలు దాఖలుచేసేదాకా ఢిల్లీలోనే వుండమని శోభరాజ్ ఆమెను ప్రోత్సహించాడు. ఆమె మార్చిలో తన ఇంటికి వెళ్ళేముందు శోభరాజ్‌ను రాజేంద్ర పేథియాను కలుసుకున్నారు.

తిహార్‌జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ తాను శోభరాజ్‌ను చూడటానికి వెళ్ళినప్పుడు తమను అతని గదిలో ఏకాంతంగా వదిలివేసారని కుమారి స్నేహ చెప్పినట్లు పరిశోధకులు తెలిపారు.

శోభరాజ్‌ను కలుసుకున్న వారిలో అనేక మంది విదేశీయ లేకాక రాజోరి గార్డెన్స్‌కు చెందిన యశపాల్ మరొక మాజీనేరస్థుడుకూడా వున్నాడు.

నా యాయవాదికి వ్యక్తుల మనస్తత్వాన్ని తెలుసుకోవటం అత్యవసరమని శోభరాజ్ భావించేవాడని అందుకే తనకు అతనితో విస్తృతంగా పాఠాలు చెప్పాడని కుమారి స్నేహ తెలిపారు. తాను అందించిన న్యాయ సహాయానికి గాను పేథియాకుండి రు. 24 వేలు తీసుకున్నట్లు ఆమె అంగీకరించిందని పరిశోధకులు తెలిపారు. అయితే తాను రు. 10 వేలు మాత్రమే తీసుకున్నట్లు స్నేహ తెలిపింది.

శోభరాజ్ పరారీలో వీడియో గించిన తన వ్యవహార హావభావాన్ని పోలీసులు యాంకా చేయించవలసివుంది. రాజేంద్ర పేథియా భార్య శ్రీమతి లక్ష్మి దర్జిత్‌సింగ్ పల్లా పేరిట ఒక లండన్ బాంకు శాఖనుండి పెద్ద మొత్తాన్ని న్యూఢిల్లీ బాంకుకు బదలాయించారు. ఈ మొత్తంలో శోభరాజ్ పరారీకి ఎంత వినియోగించారన్నది యింకా తెలియలేదు.

ఢిల్లీ బాంకుకు మళ్ళించిన రు. 12 లక్షలలో రు. 2.5 లక్షలకు మారి ఎస్. మిత్రా పేరిట తిరిగి వెళ్లాయి. పల్లాకు, ఆమెకుగల సంబంధాన్ని పోలీసులు నిర్ధారించుకుంటున్నారు.

పోలీసులు వర్గీకిస్తున్న నవీన్ కుమార్ శర్మ శోభరాజ్ స్పెయిన్ తదితర దేశాలు సందర్శించిన సమయంలోనే ఆయా దేశాలు సందర్శించారు. ఇతడు శోభరాజ్ సహచరుడని తెలుస్తోంది. అయితే తాను శోభరాజ్‌ను 1978లో కోర్టులో చూశానని, 1981లో అతడి గురించి పుస్తకం దదివానని శర్మ అన్నాడుకాని శోభరాజ్ సహచరుడైన చాదరియేఇతడని పోలీసుల భావన. అందువల్ల శోభరాజ్ తనకుడితుడమైన ఇతడిని గుర్తించడని వాడు అంటున్నాడు. అతడికి థాయ్‌లాండ్, భారత్‌లో ఎనిమిది హత్యలతో సంబంధం వున్నందున భయంవల్ల అతడిని గుర్తించటానికి ఎవరూ ముందుకు రారని అనుకుంటున్నాడు.

థాయ్‌లాండ్‌నుండి అతడి పాద,హస్త ముద్రలకోసం ఎదురు చూస్తున్నాడు. చాదరి యింతవరకు ఎప్పుడూ అరెస్టు కాలేదు. "నేనే చాదరినని ఎలా నిరూపిస్తాడు" అని అతడు సవాల్ చేస్తున్నాడు. శర్మతల్లి దండ్రులకు కూడా అతడు చాదరి పేరుతో వ్యవహరించిన విషయం తెలియదుపోవచ్చునని పోలీసులు అన్నారు. గోవాలో అతడిపై ఏకేనూలేదు. అతడు 1984 నుండి అక్కడేవున్నాడు.

హరిద్వార్‌కి నూతన శోభ

హరిద్వార్, ఏప్రిల్ 13 : హరిద్వార్, ఋషికేశ్‌లకు కుంభమేళా పరంగా పరిణమించింది. ఈ సందర్భంగా కేటాయించిన మొత్తం రు 12 కోట్ల బడ్జెట్‌లో రు 8 కోట్లు శాశ్వత సౌకర్యాలపై వినియోగించారు.

దీనిలో ప్రధానమైనది మంచినీటి సౌకర్యం. ఇప్పటి నిర్మాణాలవల్ల వచ్చే 20 సంవత్సరాలలో ఆ రెండు పట్టణాల మంచినీటికొరత నివారణ కాగలదు.

ప్రస్తుతం గల 320 లక్షల, 60లక్షల లీటర్‌ల సీ సరఫరా సామర్థ్యాన్ని వరుసగా హరిద్వార్, ఋషికేశ్‌లకు 690 లక్షలు, 90 లక్షల లీటర్‌లకు పెంచుతున్నారు.

కుంభమేళా సందర్భంగా చేసే ఏర్పాట్లలో నివాసితులకు వినియోగపడే విధంగా రోడ్లు మెరుగుపరచటం ఇప్పుడు ఉన్న వంతెనలు బలపరచటం, కొత్త వంతెనలు నిర్మించటం కొత్త అధిక, అల్ప టెన్షన్‌గల లైన్లు వేసి విద్యుత్ సరఫరా ఇనుమడింప చేయటం, తంతి సమాచారాలను విస్తరింప చేయటంవంటి సౌకర్యాలు కలవు.

ఇవేగాక యాత్రికుల ప్రధానకేంద్రం ఋషికేష్ సమీపానగల లక్ష్మణ్‌జూలావద్ద ప్రస్తుతమున్న సస్పెన్షన్ వంతెన గాక మరో కొత్త సస్పెన్షన్ వంతెననిర్మాణం చేపట్టబడింది. కుంభ మేళా సందర్భంగా దానిని పాదచారుల సౌకర్యార్థం తెరిచారు. ఇది పాత వంతెనకు 1 కి.మీ. దూరాన ఉంది. అతి స్వల్పకాలంలో రు. 1 కోటి ఖర్చుతో దీనిని నిర్మించారు.

హరిద్వార్ స్టేషన్‌లో 18 కోచీలు గల రైళ్ళు నిలబడేవీలుగా ప్రస్తుతమున్న 6 ప్లాట్‌ఫారమ్‌లకు అదనంగా మరో 2 ప్లాట్‌ఫారాలు నిర్మించారు.

ఇవిగాక జాతీయరీతిగా 3 ప్లాట్‌ఫారంలు గల ఒక స్టేషన్‌ని మోతీచూర్ వద్ద నిర్మించారు. ఇది హరిద్వార్ స్టేషన్ నుండి 2 కి.మీ. దూరంలో ఉంది.

కుంభమేళా సందర్భంగా హరిద్వార్, ఋషికేశ్‌లకు వచ్చే 40, 50 లక్షల యాత్రీకులలో 4వ వంతు రైల్వేల ద్వారా రాగలరని భావిస్తున్నామని ఒక సీనియర్ రైల్వే అధికారి అన్నారు.

ఏప్రిల్ నెల మొదటి పదిరోజులలో 2.5 లక్షల ప్రయాణీకులు వచ్చారు వారిలో చాలామంది దూరప్రాంతాల నుండి వచ్చినవారు. పొరుగురాష్ట్రాల లోని దగ్గర ప్రాంతాలనుండి వచ్చేవారు రోడ్డుపై ప్రయాణాన్నే అభిలషించారు.

ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఢిల్లీ రాష్ట్రం రోడ్ రవాణా సంస్థలు, వివిధ ప్రాంతాలనుండి 2వేల కుంభమేళా ప్రత్యేకబస్సులనుపడిపాయి.

భూసేకరణ ప్రకటన

1923వ సంవత్సరపు 38వ నెంబరు చట్టము ద్వారా మరియు 1976వ సంవత్సరపు (22వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టము ద్వారా సవరణ చేయబడిన 1894వ సంవత్సరపు (నెం. 1) భూసేకరణ చట్టము సెక్షను 6 క్రింద జారీచేయబడిన ప్రకటన.

ఆర్. సి నెం- జి13-110/86, తేది : 25-3-86.

భూసేకరణ చట్టము 6వ సెక్షను సమసరించి ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన ఎ. 4-59 సెంట్లు విస్తీర్ణము గాని అంతకు కొంచెము ఎక్కువ గాని, తక్కువ గాని భూమి ప్రజోపయోగార్థము అనగా గూడెం మాధవరం గ్రామము నందలి పేదవారికి యిండ్ల స్థలముల కొరకై సెక్షను 17 (2) క్రింద అవసరమైయున్నదని కృష్ణా జిల్లా కలెక్టరుగారు ధృవీకరిస్తూ సెక్షను 3. 7 ల క్రింద మండల రెవిన్యూ అధికారి, పీడుగ్గపాడు వారిని కలెక్టరుగారి అధికారములను నిర్వహించుటకు నియమించుచూ సదరు భూమిని సేకరించుటకు ఆదేశించియున్నారు. భూ సేకరణ చట్టములోని 9 (1) సెక్షను నోటీసులో చూపబడిన భూములను సెక్షను 17 (2) క్రింద సదరు నోటీసు ప్రకటించిన 15 రోజులు తరువాత స్వాధీనము చేసుకొనవచ్చునని కూడా కృష్ణా జిల్లా కలెక్టరుగారు ఆదేశించియున్నారు. సదరు భూమి యొక్క ప్లాను మండల రెవిన్యూ అధికారి, పీడుగ్గపాడు వారి కార్యాలయములో వుంచబడినది. కార్యాలయపు పనివేళలలో వానిని పరిశీలించుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కృష్ణా. మండలము : పీడుగ్గపాడు. గ్రామం : గూడెంమాధవరం.

భూమి యొక్క వివరము నంజ లేక పుంజ	సర్వే నెంబరు సబ్ డివిజన్ నెం.	పట్టాదారు/ అనుభవదారు	సుమారు విస్తీర్ణం ఎ.నెం.	సాగు భూమా లేక బంజరు భూమా
రేరిపుంజ	21/2	పట్టాదారు: వల్లమాల శీతారామయ్య అనుభవదారు: వల్లమాల వెంకటకృష్ణారావు	3-50	సాగు
"	23/5ఎ	పట్టాదారుమరియుఅనుభవదారు వల్లమాల వెంకటేశ్వరరావు తండ్రి వెంకటనరసయ్య	0-55	"
"	23/5బి	పట్టాదారుమరియుఅనుభవదారు వల్లమాల కోటేశ్వరరావు తండ్రి రంగయ్య	0-54	"

మొత్తం : ఎ. 4-59

[సం.] ఆర్. పి. అగ్రవాల్,
కలెక్టర్, కృష్ణాజిల్లా.

నామ్ వేదిక సిద్ధం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 : ఏప్రిల్ 16 నుంచి 4 రోజులు జరిగే నిఖిల దేశాల సమన్వయ సంఘ సంప్రదింపుల సమావేశానికి వేదిక తయారయింది. అంతర్జాతీయ రీతిలో నిర్మించిన ప్రధాన వేదికపై ఇప్పటికే ఏర్పాటు చేస్తున్న ఏలు సమస్యలు చర్చించబడగలవని తెలుస్తోంది.

ఈ సంవత్సరం ఆగస్టులో విషం రోధ్యమ(నామ్) నాయకత్వం జాంబియాకు సంక్రమించేలోగా ఇది నిర్దేశాలు గల మంత్రుల సమావేశం కాగలదు. సమన్వయ సంఘ సమావేశంలో చర్చలకు ముందు సీనియర్ అధికారుల 2 రోజుల సమావేశం రేపటి నుండి ప్రారంభం కాగలదు.

మహాసభలో పాల్గొనేవారు రావడం ప్రారంభమైంది. విజ్ఞానంలో వారి భద్రతా ఏర్పాట్లు మధ్య సమావేశమౌతారు 1983 లో 7వ నిబంధనేతర సమావేశ వేదిక కూడా విజ్ఞాన భవనమే.

ఆర్. టి. సి బస్ ఢీ కొని బేతపూడియువకుని మృతి

విజయవాడ, ఏప్రిల్ 13 : నేటి మధ్యాహ్నం అమ్మపాలెం నుండి విజయవాడ వెళ్ళే ఆర్. టి. సి బస్ లాడ్జ్ నగర్ వద్ద సైకిలు మీద వెళ్ళుతున్న బేతపూడి గ్రామానికి చెందిన యువకుడు గుండాల సీనుని గుద్దింది.

గాయాలు పొందిన సీనుని ఆసుపత్రిలో చేర్చిన వెంటనే చనిపోయాడు. అతను నష్టపోయాలు అమ్ముకోటానికి వేరొక నేమోచునిరోకరిని యిద్దరూ సైకిళ్ళపై విజయవాడకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు చెప్పారు. మంగళగిరి ఎస్ ఐ శ్రీ కె శ్రీనివాసరావు దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖపట్నం విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగిన ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి ప్రజల అభినందనలు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు, విశాఖ మేయర్ శ్రీ ఎస్ ఎస్ ఎన్ రెడ్డి, పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు, జిల్లా కలెక్టరు శ్రీ కె వి రాఘవులు మరియు ఈచిత్రంలో చూడవచ్చు

జనతా అధ్యక్షతకు ఏకీభావం సమస్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 : జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ రాజీనామా అనంతరం అధినేత వారసుని ఎన్నిక విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం కావడంలేదు.

గంపెడు రోజులుగా ఈ విషయంలో కేంద్రస్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నాయి.

ప్రస్తుతానికి ముగ్గురి పేర్లు వినవస్తున్నాయి. శ్రీ దేవీలాల్, శ్రీ ఇందుభాయి పటేల్, శ్రీ రవీంద్రవర్మ.

నామినేషన్లకు ఆఖరి తేదీ 24. ఇంతవరకు శ్రీ పటేల్ పేరును శ్రీ విజయభాస్కర్ నామినేట్ చేయడంమాత్రం జరిగింది. ఆయనకు తగిన మద్దతే ఉన్నాయని పేరు గుజరాత్ వెలువడం లంతగా వినరాదని పరిశీలకులు భావిస్తున్నారు

శ్రీ పటేల్ గుజరాత్‌లోని పార్టీ కరపిలిపి ఉండలేకపోయినందుని నిమిత్తం అందుబాటులోనున్నారు. దంగావతే అయితే, ఆయన పార్లమెంటేరియన్‌గా అందరికి తెలుసునని, ఆయన నిలిచేందుకు అంగీకరిస్తే గెలిచేందుకు అవకాశం బాగా వుందని వారి భావం అయితే ఏకగ్రీవ అభ్యర్థిగా అయితేనే అధ్యక్షుడుగా ఉంటానని శ్రీ దంగావతే స్పష్టంచేశారు

శ్రీ మొరార్జీదేశాయి మొదట శ్రీ రవీంద్రవర్మ పేరుకు అనుకూలత చూపారుగాని, శ్రీ పటేల్‌కూడా కాంగ్రెస్ (ఐ)వర్గానికి చెందినవ్యక్తేగనుక ఆయనను సమర్థించడానికి విముఖులుగా ఉండినది అభిజ్ఞ వర్గాలు అంటున్నాయి

శ్రీ చంద్రశేఖర్ మరొక విధత అధ్యక్షులుగా ఉండాలనే ప్రతిపాదన కూడా ఒకటి ఉంది. ఏకాభిప్రాయం కుదుర్చకపోతే శ్రీచంద్రశేఖర్ కొనసాగేలా ప్రయత్నించాలనే బలమైన వర్గం ఒకటి ఉంది.

ఉపసంహరణలకు ఆఖరి తేది 28 పోటీ అంటూ ఉంటే ఆ పదునాలు పూనే వద్ద నున్న పెరెంద్వాడీలో జరిగే జాతీయ సమితి సమావేశంలో ఎన్నిక జరుగుతుంది. సదలు నాలుగు రోజులు జరుగుతాయి

ఆ సమావేశంలో వివాదాస్పదమైన ముస్లిం మహిళల బిల్లు విషయంలో పార్టీ వైఖరి నిర్ణయించబడుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ వాపూసాహెబ్ కాల్‌దత్ విలేఖరులతో అన్నాడు.

కృష్ణారావు అరెస్ట్ : మస్తాన్‌వలి వివరణ

కాకినాడ, ఏప్రిల్ 13 : పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలకు ఇళ్ళ స్థలాలు లభింపజేసేందుకై గత సంవత్సరం ఏర్పడిన "ప్రజా సంఘర్ష కమిటీ" సభ్యుడు శ్రీ జోగి కృష్ణారావుపై పోలీసులు ఇటీవల హింసాత్మక చర్యలు జరిపారన్న వార్తలు నిజంకానని కాకినాడ ఇన్‌స్పెక్టరు శ్రీ షేక్ మస్తాన్ వలి తెలిపాడు. ఎన్నోసార్లు అహింసాత్మక చర్యలు జరిపినందుకు, కొందరిని మోసగించినందుకు నిందితుడిగా శ్రీ జోగి కృష్ణారావును అరెస్టుచేశారని, అలాగే గతనెల 23న కొండరి శ్రీలతోగల ప్రవర్తన కారణంగా నిందితునిగా కస్టడీలో ఉంచినట్టు ఆయన తెలిపాడు

ఇదియిలా ఉండగా ప్రస్తుత "ప్రజా సంఘర్ష కమిటీ" అధ్యక్షులు శ్రీ మల్లేశ్వరరావు మరికొన్ని వివరాలు తెల్పాడు. శ్రీ జోగి కృష్ణారావు "ప్రజా సంఘర్ష కమిటీ" ఏర్పడిన మొదట్లో కార్యదర్శిగా ఉన్నారని, అయితే అతనిదుడును ప్రవర్తన శ్రీల పట్ల గల వీడ ప్రవర్తనల కారణంగా అతన్ని కమిటీ నుంచి బహిష్కరించడం జరిగిందని ఆయన అన్నాడు.

ప్రజా సంఘర్షకమిటీ సభ్యులందరూ తక్షణమే తన వద్దకు వచ్చి అధికారిక ఇవ్వబోతున్న వినేశన స్థలాలు పొందాలని మల్లేశ్వరరావు కోరుతున్నాడు. (క)

విశ్వోదయ కళాశాల ప్రిన్సిపాల్‌పై ఆరోపణలు

వెంకటగిరి, ఏప్రిల్ 13 : స్థానిక విశ్వోదయ ప్రభుత్వకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి.వి. ఆంజనేయులు అధ్యాపకుల పట్ల, అధ్యాపకేతర సిబ్బంది పట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్నారని వేధింపు చర్యలు సాగిస్తున్నారని ఆరోపిస్తూ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి చెందిన మరో తొమ్మిది మంది నాయకులుకూడా సంతకాలు చేశారు. (ప)

హాజరయినప్పుడు ఇన్విజిలేషన్ పనిని అప్పగించడానికి నిరాకరించారని వారు ఆరోపించారు.

ఈ ప్రిన్సిపాల్ చేతిలో తమ సర్వీసులకు భద్రత వుండదని భయపడుతున్నామని, ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయ సమ్మతంగాను, స్వేచ్ఛగాను దర్యాప్తు జరిపించాలని వారు కోరారు.

ఈ టెలిగ్రామ్ మీద సంయుక్త కార్యాచరణ సంఘం అధ్యక్ష కార్యదర్శులతో పాటు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి చెందిన మరో తొమ్మిది మంది నాయకులుకూడా సంతకాలు చేశారు. (ప)

శ్రీ కుసుమకి సన్మానం

అమలాపురం, ఏప్రిల్ 13 : శ్రీ నరహరశెట్టి అమృతన్న మెమోరియల్ కళ్యాణమండపంలో మాజీ పార్లమెంటు సభ్యులు, శ్రీ కుసుమ కృష్ణమూర్తి ద్యాంకింగు సర్వీసెస్ రిక్రూట్‌మెంటు బోర్డు చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా అభినందనసభ జరిగింది. సభకు నాల్గు తాలూకాల నుండి కాంగ్రెసుకార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ మంత్రి శ్రీ సంగీతం వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

అభినందన సభ కమిటీ తరపున అమలాపురం సమితి అధ్యక్షులు శ్రీ శిరంగు కుక్కుడేశ్వరరావు, శ్రీ కృష్ణమూర్తిని పూలమాలాంకృతులను చేసి శాలువతో సన్మానించారు.

పట్టణ కాంగ్రెస్(ఐ) కమిటీ అధ్యక్షులు శ్రీ రేకపల్లి శ్రీనివాసమూర్తి సన్మాన పత్రం సమర్పించారు. వివిధ సంస్థల తరపున శ్రీ కృష్ణమూర్తిని పూలమాలాంకృతులను గావించారు.

అమలాపురం ఇం. కాం. శాసన సభ్యులు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు, పి. గన్నవరం సమితి అధ్యక్షులు శ్రీ బోళ్ళ సర్వనారాయణ, మాజీ మునిసిపల్ చైర్మన్లు శ్రీ కె. ఎస్.ఎస్. సాగరం, రాజోలు సమితి అధ్యక్షులు శ్రీ వసంతరావు, దొమ్మేటి నాగేశ్వరరావు, శ్రీ రుద్రరాజు భీమరాజు, శ్రీ పేరి కామేశ్వరరావు, ఇందుపల్లి సర్పంచి పొలమూరి బాలకృష్ణ, వీరవల్లిపాలెంసర్పంచి యమ్. నారాయణస్వామి ప్రసంగించారు.

శ్రీ కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ కుక్కుడేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (క)

ఆరోగ్యమే మహాభాగ్యం

నెల్లూరు, ఏప్రిల్ 13 : ఈనెల 7వ తేదీన నెల్లూరులో ప్రపంచ ఆరోగ్యదినోత్సవం జరుపబడింది. ఈ సందర్భమున ఏర్పాటుకాబడిన సభకు సదర్నేట్ జడ్జి శ్రీ టి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

అదనపు వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టరు శ్రీమతి లలితరమణ స్వాగతం పలికారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషను అధ్యక్షులు డా॥ కరిముల్లా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆవిర్భావము ఆశయాలను, సాధించిన ప్రగతినిగూర్చి తెలియచేశారు.

అధ్యక్షతవహించిన శ్రీ టి. నారాయణరెడ్డిగారు మాట్లాడుచూ ఆరోగ్యమే మహాభాగ్యమనియు, అదే దేశానికి సౌభాగ్యమనియు, దానిని కాపాడుకోవలయునని ఉద్ఘాటించారు.

డాక్టర్లు శ్రీయుతులు వెంకటనారాయణ వై. వి. రత్నం, శ్రీమతి విమల, శ్రీ యస్. శ్రీరామమూర్తి ప్రపంచ ఆరోగ్యదినోత్సవ ప్రాముఖ్యతను గూర్చి ముచ్చటించారు. జిల్లా ఆరోగ్యబోధకుడు శ్రీ వీరాస్వామివందనసమర్పణ చేశారు. తదుపరి "ఆరోగ్యం-వైద్య చికిత్స విధానాలు"ను గురించి జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో సినిమా ప్రదర్శన జరిగింది. (వి)

నాయుడుపేట తపాలా కార్యాలయం స్థాయి తగ్గింపు

నెల్లూరు, ఏప్రిల్ 13 : నెల్లూరుజిల్లా నాయుడుపేట తపాలా కార్యాలయపు స్థాయిని సబ్ తపాలా కార్యాలయపు స్థాయిని తగ్గించారనియు యీ ఏర్పాటు మే నెల 1వ తేదీ నుండి అమలులోకి వచ్చునని అధికారికంగా తెలియచేశారు. (వి)

నాదెండ్ల పర్యటన

బందరు, ఏప్రిల్ 13: ప్రతిపక్షనేత తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శ్రీ నాదెండ్ల భాస్కరరావు ఈనెల 17 వేకువజామున విజయవాడకువచ్చి కనకదుర్గ గుడిలో పూజచేసి, అక్కడినుండి దుగ్గిరాల, తెనాలి మీదుగా దోనేపూడి చేరుతారు. 17. 18 దోనేపూడిలో మకాంచేసి 19 సాయంత్రం తిరిగి హైదరాబాదు చేరుకుంటారు అని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మోటేపల్లి రామకృష్ణ తెలిపారు. (వి)

సంచార వైద్యశాలలకు రుగ్మత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 13: నిరుపేద, సముద్రతీర ప్రాంతాల్లో నివసించే జాలరులకు వైద్యసౌకర్యం కల్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంచార వైద్యశాలలు అనేక "దుగ్మత"లతోనైనా నిస్సత్తువగా పడిపోయాయి

రాష్ట్రంలో మొత్తం 37 సంచార వైద్యశాలలుండగా వాటిలో కేవలం ఎనిమిది మాత్రమే తీరప్రాంతాల్లోవున్నాయి. కొన్ని యూనిట్లకు సిబ్బంది కొరవు ఇంకొన్నిచోట్ల గ్రామాలకు వెళ్ళవలసిన వాహనాలు పెడిపోయి మూలాయించటం, మరికొన్నిచోట్ల వాహనాలకు ఇంధనం కొరత, ఇంధనంకోసం తగినంత నిధుల కేటాయింపు లేకపోవటం మూలాన తీరప్రాంతాల్లోని జాలర్లకు సరైన రీతిలో వైద్య చికిత్స లభించటంలేదు. ఈ సమాచార వైద్యశాలలకు ప్రభుత్వం వాహనాలను సమకూర్చి రు 40 వేలు వెచ్చించిన రు 5 లక్షలు పైచిలుకు డబ్బు ఎటో పోసిన పన్నీరే అవుతుంది

కోస్తా తీరప్రాంతంలో ఒక సంచార వైద్యశాలలు తెలంగాణా-రాయలసీమల్లో ఎక్కువ్కటి చొప్పున సంచార వైద్యశాలలను 1979లో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. శ్రీకాకుళంలోని ఇచ్ఛాపురం, పశ్చిమగోదావరిలోని భీమవరం, కృష్ణాజిల్లాలోని అవనిగడ్డ, గుంటూరులోని రేపల్లె, ప్రకాశంజిల్లాలోని చీరాల, నెల్లూరుకు చెందిన కావలి, అనంతపురంలోని కళ్యాణదుర్గం, అదిలాబాద్‌లోని చెన్నూరులలో ఈ సంచార వైద్యశాలలున్నాయి.

ఈ వైద్యశాలల నిమిత్తం సుమారు రు 5లక్షలు కేటాయించింది సదరు యూనిట్‌కోసం ఎనిమిదేండ్లు వెచ్చించిన రు. 51 వేలు విలువచేసే మోటారు వాహనాలను సమకూర్చి రు 40 వేలు విలువచేసే వైద్య పరికరాలను సమకూర్చటం జరిగింది.

ప్రతి యూనిట్‌లో ఒక మెడికల్ ఆఫీసర్, ఫార్మసిస్టు, నర్సింగ్ అర్డర్లీ, సుంకరపాని, డ్రయివరును నియమించాలని ప్రభుత్వం ఉద్దేశించి వీరి వేతనాల నిమిత్తం ఏటా రు. 24 వేలను ఖర్చు పెడుతోంది.

మారుమూల గ్రామాల్లోని జాలరుల వద్దకు వెళ్ళి వైద్యం చేయటానికి ఏటా రు. 40 వేలు విలువచేసే మందులను సరఫరా చేస్తున్నారు. మొదట్లో ఉత్సాహంగా మారుమూల గ్రామాల్లోకి వెళ్ళిన డాక్టర్లు ప్రస్తుతం పశ్చిమ ప్రాంతాల్లోని జాలరులకు చికిత్స చేస్తున్నారు.

ఒక్కో యూనిట్ పరిధి వందనుండి రెండువందలకిలోమీటర్లుపుండిరోజుకు ఒక పర్యాయం వెళ్ళినా నెలకు కనీసం 15 వందల కిలోమీటర్ల దూరాన్ని ఈ వాహనాలు పర్యటించవలసి వుంటుంది. అలాగే ఇంధనం కోసం ప్రభుత్వం అరు నెలలకు ఐదువందల రూపాయలకు మించి మంజూరు చెయ్యటం లేదు

సక్రమంగా ఈ యూనిట్లు పనిచేస్తే ప్రభుత్వమిచ్చే డబ్బు నెల రోజులకు కూడా సరిపోదు. ఇంధనానికి డబ్బులేక కొన్ని వాహనాలు మూల పడిపోయాయి. డబ్బు కూడా పట్టాయి.

కొన్ని చోట్ల సర్వింగ్ అర్డర్లీలు డాక్టర్లు కూడాలేని వైద్యశాఖకి చెందిన ఒక అధికారి పేర్కొన్నాడు.

అవినీతి నిర్మూలనలో ప్రభుత్వ తాత్సారం

నెల్లూరు, ఏప్రిల్ 13 : అవినీతి-అధికార దుర్వినియోగాలు-లంచగొండితనం మున్నగు ఆరోపణలు వున్న అధికారులపై చర్యలు తీసికొనకుండా ప్రభుత్వం నిర్లిప్త వైఖరిలో వుండున్నదని ఇటీవల ఒక ఉదంతం ద్వారా తెలుస్తోంది.

నెల్లూరు జిల్లా వెంకటగిరి పంచాయతి సమితి అభివృద్ధి అధికారి శ్రీ పిద్దెల వెంకటేశ్వర్లుపై వచ్చిన అవినీతి ఆరోపణలో నెల్లూరు అవినీతి నిరోధకశాఖవారు గత సంవత్సరం డిసెంబరు 24, 25 తేదీలలో అతని ఇళ్ళపై దాడులు జరిపి యావదాస్తులను పరిశీలించటం జరిగింది. ప్రాథమిక పరిశీలనలో సమితి అభివృద్ధి అధికారికి అతనికి వుండవలసిన న్యాయమైన ఆస్తులకన్న అధిగమించి ఎన్నో లక్షల రూపాయల విలువగల ఆస్తులు వున్నట్లు వి. సి. బి. అధికారులు ప్రకటించడం జరిగింది. అందుమీదట అతని విషయంలో యింకా దర్యాప్తులో వుందనియు ఇంతలోపల అతనిని సస్పెండుచేయాలని ప్రభుత్వానికి ఎ సి.బి. అధికారులు గత మార్చినెలలో సిఫారసు చేశారని విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఇంతవరకు ప్రభుత్వమువారు ఎ సి.బి. అధికారులపై ఎలాంటి చర్య తీసికొనటం జరగలేదు.

ఇది ఇట్లుండగా కొన్ని రాజకీయ శక్తులు రంగంలో ప్రవేశించి ఎ సి బి వలలోపడిన అధికారిని ఏదో విధంగా రక్షించాలనియు అతనిని సస్పెండు కాకుండా చూడాలని ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో ప్రభుత్వం తగు చర్య తీసికొనటలో ఆలస్యము చేయుటలో అటు పరిశీలకుల లోనైతేనేమి, ప్రజాసామాన్యులో అనుమానం కలుగుతుంది

సమితిఅభివృద్ధిఅధికారి తనఆస్తులపై ఎ సి. బి వారు దాడులు జరిపినప్పటి నుండి తన పదవీ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటంలేదనియు, అతనియుక్తాసారము సరయిన కారణాలు లేకుండా సెలవు పెట్టడం జరుగుతుందనియు దాదాపుగా వ్యవహరించుచున్నాడని అతనిపై తగు చర్య తీసికోవాలని సమితిఅధ్యక్షులు శ్రీ అల్లం లింగేశ్వరయ్య పలు పర్యాయములు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయటం జరిగింది.

'హైపర్ టెన్షన్'పై కావలిలో ప్రసంగం

కావలి, ఏప్రిల్ 13 : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖవారు, ఏర్పరచిన సమావేశంలో, డాక్టర్ ఆర్. మురళీబాబురావు (హృద్రోగ నిపుణులు) "బుడర్న్ ట్రెండ్స్ ఇన్ మేనేజిమెంట్ ఆఫ్ హైపర్ టెన్షన్" అనే విషయాన్ని గూర్చి విజ్ఞానాత్మకమైన ప్రసంగం చేశారు ఈ సభకు ప్రముఖ వైద్యులు స్థానిక బి. ఎం, ఏ. అధ్యక్షులు అయిన డాక్టర్ ఎస్. ఎల్. నరసింహం నాయుడు అధ్యక్షత వహించారు.

డాక్టర్ వి వి వెంకట్రామయ్య, డాక్టర్ డి, వెంకయ్యనాయుడులను సభ అభినందించింది.

డాక్టర్ టి. కృష్ణారావు (కార్యదర్శి) వందన సమర్పణ చేశారు (వి)

దాశరథికి సన్మానం

ఏలూరు, ఏప్రిల్ 13 : స్థానిక జాలరి గ్రంథాలయం పాలకుడు శ్రీ బి. వి. దాశరథికి ఇండో-ఇంగ్లీషు నూతన వార్షికోత్సవం సందర్భంగా ఘన సన్మానము జరిగింది.

ఆర్ లండ్ బి ఎడ్డిస్ట్రాబ్ ఇంజనీరు శ్రీ సోమరాజు అధ్యక్షత వహించారు. సెయింటెరెసా ప్రిన్సిపాల్ సిస్టరు విన్ ఫ్రెడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ అల్లూరి నరసింహరాజు ఈ కార్యక్రమం నిర్వహించారు. (వి)

ఎతిచర్లలో జాతీయ సేవా పథకం శిబిరం

శ్రీకాకుళం, ఏప్రిల్ 13 : ఎతిచర్ల ఆంధ్ర విశ్వవిద్యాలయం పోస్టుగ్రాడ్యుయేటు ఎక్స్‌టెన్షన్ కేంద్రంలో 20 రోజుల "జాతీయసేవాపథకం" ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 50 మంది విద్యార్థులు, 5గురు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు. "తెలుగు గ్రామీణ క్రాంతిపథం" పథకం క్రింద ప్రవారీగోడను నిర్మించారు.

ఈ శిబిరం ముగింపు సమావేశంలో విశ్వవిద్యాలయం యస్. యస్. యస్. కోఆర్డినేటర్ ప్రొ॥ బి ఆర్. కె, రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యకర్తలు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులోకూడా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు

సభకు అధ్యక్షత వహించిన ప్రత్యేక అధికారి ప్రొ॥ పి. వి. శర్మ ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయడానికి రు. 85 వేలు మంజూరు చేసిన జిల్లా ప్రణాళికాధికారికు, విశ్వవిద్యాలయాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు తమ అనుభవాలను వివరించారు.

శ్రీ యస్. వి. పర్వతరావు అతిథులకు స్వాగతం పలికారు. డా॥ వెంకటరాయుడు వందన సమర్పణ చేశారు. (క)

అతుల్యమోష్ ఆరోగ్యం క్లిష్టం

కలకత్తా, ఏప్రిల్ 13 : 80వ పడి దాటిన వృద్ధ కాంగ్రెస్ నాయకులు శ్రీ అతుల్యమోష్ నేడు స్పృహలేని స్థితిలో దక్షిణ కలకత్తాలోని ఒక ఆసుపత్రిలో చేర్చబడ్డాడు.

ఆయన పరిస్థితి క్లిష్టంగా ఉందని వైద్యులు అన్నారు ఆయనకు బ్రెయిన్ హెమరేజ్ జరిగినట్లు భావింపబడుతోంది. సిలకగా ఉన్నారని, సూమూలుగా భోజనం చేయలేదని, ప్రతిరోజువలె సిల్లలతో గడిపేందుకు టిఫిన్ తిని ఉద్యానానికు వెళ్ళలేదని వారి సతీమణి చెప్పారు.

కేంద్రమంత్రులూ మర్యాద నేర్చుకోండి

(1వ పేజీ తరువాయి)

కేంద్ర మంత్రులు విపర్యులు ప్రతి విమర్శలతో వివాదాలకు దిగడం హర్షణీయం కాదని ఆయన అన్నాడు.

వివిధ పథకాలకు కేంద్రప్రభుత్వం అన్ని నిధులు యిచ్చింది. ఇన్నినిధులు యిచ్చిందని చెప్పకోవడన్నికూడా శ్రీ ఉపేంద్ర తీవ్రంగా వ్యతిరేకించాడు కేంద్రంయిచ్చే సొమ్ము ప్రజాధనమని, దానికి కేంద్రం అనిపేరు చెప్పకోవడం సమంజసంకాదని, రాష్ట్రానికి న్యాయంగా రావలసిన మొత్తాలను కేంద్రంయిస్తోందని ఆయన అన్నాడు

పట్టిడీ రియ్యాం బలహీనవర్గాల గృహనిర్మాణం మొదలయిన పథకాలకు కేంద్రం ఆర్థిక సహాయం చేసినా అందులో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎంతెంత ఖర్చు చేసినదీ ప్రచారం చేసుకోవడం సరయినపద్ధతి కాదన్నారు. ఆ పథకాలను అమలుచేసి కీర్తిప్రతిష్ఠలు సంపాదించాలన్నారు.

కేంద్ర ప్రతిపాదిత పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం పేరుమార్చి తన పథకాలుగా ప్రచారం చేసుకుంటోంది కేంద్రం చేస్తున్న సమర్పణను ఒక పరికరి శ్రీ ఉపేంద్ర దృష్టికి తీసుకురాగా, ప్రజలకు అర్థమయ్యేవిధంగా పథకాలను అమలు జరుపుతున్నామని ఆయన చెప్పారు.

మధులతకు కవితా బహుమతి

అనకాపల్లి, ఏప్రిల్ 13 : అనకాపల్లికి చెందిన కుమారి ఆర్. మధులతకు సాంస్కృతిక సమన్వయ రాష్ట్రీయ కమిటి 1985కి నిర్వహించిన కిందిస్థాయి కవిత బహుమతి కవితల పోటీలో ద్వితీయ బహుమతి లభించింది.

ఈ స్థానిక బహుమతి న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ కవులు తిలకులు ఆరుద్ర, లక్ష్మీపట్ల రామమోహనరావు మొదలైన [illegible] (క)



గాలి అవసరం ఎక్కడో ఖేతాన్ అక్కడ

మీ జీవిత శైలితోపాటు సమానముగా—అన్ని స్థలములలో ఇది ఎందునేతనంటే అతి విస్తార శ్రేణిలో ఖేతాన్ ఫాన్లు కలవు. 110 రకములకు పైన అనేకమైన మోడల్స్, సైజులు, రంగులు సీలింగ్, టేబుల్, వాల్, కాబిన్ పెడస్టల్, కూలర్ ఎగ్జ్‌హాస్ట్ మరియు ఫ్రెష్‌ఎయిర్ ఫాన్లు ప్రతిఒక్కటి ఫాన్ సాంకేతిక విజ్ఞానములో ఒక అద్భుతము! సహజమే! ఫాన్లలో మొట్టమొదట మీరు తలచే పేరు. ఖేతాన్ కనుక!

ఖేతాన్-ఫాన్లలో ఒకే ఒక పేరు

చౌక బియ్యం సరఫరాలో నియమం తప్పలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రియల్ 13 : గిరిజన ప్రాంతాల్లో బియ్యం సరఫరా చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందంటలేదని, చిత్తశుద్ధితో ఆదేశాన్ని పాటిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు స్పష్టం చేశారు.

కొద్దిగా అధిక వ్యయం ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం కిలోకు ఒక పైసా చొప్పున సబ్సిడీని భరించి 2 రూపాయలకు కిలో బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపాడు

గిరిజన ప్రాంతాల్లో 1.85 పైసలకు కిలో బియ్యం చొప్పున అమ్మాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉల్లంఘించి రాష్ట్ర ప్రభుత్వం 2 రూపాయల చొప్పున విక్రయిస్తున్నదని ప్రధాని చేసిన వ్యాఖ్యను ప్రస్తావిస్తూ ఆయన ఈ విధంగా తెలిపారు.

ప్రధాని పేర్కొన్న 1.85 పైసల ధర కేవలం కామన్ వెరైటీ మాత్రమే నని గిరిజన ప్రాంతాల్లో సరఫరా చేసే ఫైన్, సూపర్‌ఫైన్ వెరైటీ బియ్యానికి కాదని ఆయన వివరించారు.

కేంద్రం పూల్ నుంచి రాష్ట్రానికి కేటాయించే బియ్యంలో 90 శాతం ఫైన్ సూపర్‌ఫైన్ వెరైటీల బియ్యంమాత్రమే నని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో అధిక మొత్తంలో ఫైన్, సూపర్ ఫైన్ వెరైటీలు మాత్రమే పండిస్తారని కామన్ వెరైటీ బియ్యాన్ని [illegible] పండిస్తారని, రాష్ట్రంలో సేకరించిన బియ్యం కోటాలో నుంచే కేంద్రం బియ్యాన్ని రాష్ట్రానికి కేటాయిస్తుందని ఆయన పేర్కొన్నారు.

1984 - 85లో యూనిట్ ధర 17 లక్షల టన్నులకు పైగా బియ్యాన్ని సేకరించగా అందులో 10 లక్షల 26 వేల టన్నుల మంచి బియ్యం ఉందని తెలిపారు. అందులో 60 840 టన్నులు మాత్రమే కామన్ వెరైటీ బియ్యం కల్పలు ఉండగా మిగిలిన మొత్తం ఫైన్, సూపర్ ఫైన్ వెరైటీల బియ్యం నిల్వలు ఉన్నాయని చెప్పారు గిరిజన ప్రాంతాల్లో బియ్యం సేకరణ నిమిత్తం తూగే విధంగా నిల్వలు [illegible] వుంటే ఉంటే అయినప్పటికి, కేంద్రం కేటాయించిన [illegible] శాఖానికి మిన్నగా ఉండిందని స్పష్టంచేశారు.

ఏదేమైనప్పటికి జాగ్రత్తగా పరిశీలించి కామన్, ఫైన్, సూపర్‌ఫైన్‌వెరైటీల మధ్య 1:4:5 నిష్పత్తి ఉంటే ఇవి క్రిందివిధంగా ధరలు ఉంటాయని ఆయన తెలిపారు. కామన్ వెరైటీ ఒక యూనిట్‌కు 1.85 పైసలు ఫైన్‌వెరైటీ వారికి యూనిట్‌కు 7-80 పైసలు సూపర్‌ఫైన్ వెరైటీ ఐదు యూనిట్లకు 10-5 పైసలు యిచ్చినట్లయితే యూనిట్లకు 20 రూపాయల 15 పైసలు చొప్పున ధర ఉంటుందని యూనిట్ ధర రెండు రూపాయలు చొప్పున చొప్పున పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం కిలోకు ఒక పైసా చొప్పున సబ్సిడీ భరించి పేదలకు సరఫరా చేస్తున్నదని వివరించారు. (క)


....విశ్రాంతికి ముందు వెళ్ళవలసిన దూరం ఎంతో వుంది!!
మీకు క్షణం తీరిక వుంటుంది నిరంతరం ప్రయాణమే! దూరం అనేది మీను వెగు చుక్కా, సమయిక్క భూమి ఈ భారత దేశంలోని అద్భుతాలను మళ్ళీ, మళ్ళీ చదువుతే సాహసం చిన్నపిల్ల మనస్సుల్ని పురికొల్పుతుంది ఈ భారతావనిలో కులం మతం, వర్ణం, భాష అనేవి వైవిధ్యానికి, భిన్నత్వానికి చెర్పు మాత్రమే!
మీకూ ఎన్నో సమస్యలు వుంటూనే వుంటాయి మా ప్రగతి, సౌభాగ్యాలకు అవి ఎన్నాయా - ముఖ్యంగా ఈనాడు అపరిమితం కావటం లేదు నేటి భారతదేశం అభివృద్ధి సాధనకు ఉత్సాహంతో పరుగులు తీస్తుంది!!
పాలు, పాలు జాతితో పాటుగా మేమూ ముందుకు సాగిపోతున్నాము దేశంలోకల్లా అతి పెద్దదయిన లాభకరంగా సాధనంగా మారిపోయినాము ఇప్పుడు పట్టణాలు, పల్లెల్లో పరిశ్రమలు ముందుకు తీసుకుపోవటానికి సిద్ధంగా వుంది! కొంగొత్త సమయిక్క, సుసంపన్నమయిన భారతదేశం తయారవుతుంటగల నవ శతాబ్దం అతి దగ



బందరులో మల్లిఖార్జున మృతికి కారకులెవరు?

బందరు, ఏప్రిల్ 13 : పవరిమీద నయినా పోలీసుకు ఫిర్యాదు వస్తే, అవతల వ్యక్తిని రప్పించి విచారించటం, ఒకవేళ ఆ వ్యక్తి త్రాగివుంటే, లేదా గాయాలతో వున్నప్పుడు మెమో వ్రాసి ప్రభుత్వ వైద్యాధికారి వద్దకు పంపటం, పోలీసు శాఖ చేస్తున్న పని, చేయాల్సిన విధి. అటుతే యిక్కడి ఇనుగుడుపోలీసు స్టేషనులో యిందుకు విరుద్ధంగా జరగటం, స్టేషనుకు రప్పించబడి స్టేషనులో వుంచి వదిలివేయబడ్డ వ్యక్తి ఉదయానికి ఆసుపత్రిలో చనిపోవటంతో పట్టణమంతటా సంచలనం సృష్టించింది.

రాజాపేటకు చెందిన పోసిన మల్లిఖార్జునరావు (35) అనే ఒక కాపీమేస్త్రీ మీద నాంచారమ్మ అనే వృద్ధురాలు తనని కొట్టాడని ఫిర్యాదు యివ్వటంతో మల్లిఖార్జునరావును స్టేషనుకు తీసుకు రావటం జరిగిందని, 11 సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఈ వ్యక్తి స్టేషనుకు రప్పించబడినట్లు, సుమారు 7 లేదా 7-30 సాయంత్రం తిరిగి పంపివేసినట్లు, ఆ వ్యక్తిని ఆసుపత్రికి పంపేందుకు అతను త్రాగిన మైకంలో నిరాకరించటంతో వదిలివేసినట్లు పోలీస్ యిన్‌స్పెక్టరు శ్రీ కె. కొండలరావు అంటున్నాడు.

త్రాగిన వ్యక్తి, పైగా గాయాలున్న వ్యక్తిని బలవంతంగా ఆసుపత్రికి చేర్చాల్సిన బాధ్యత పోలీసుమీద వుంది కదా! అపస్మారక వ్యక్తినిసాయంత్రం6గంటలకురప్పించి తెల్లవారుజామున వదిలినట్లు పోలీసులు కూడా అతనిని హింసించినట్లు పరిస్థితి విషమిస్తున్నందున నిమ్మరసం త్రాగించి, అతని భార్యతో అతనిని పంపారని, మల్లిఖార్జునరావు పరిస్థితి ఆందోళనగా వుండటంతో భార్య అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చగా అక్కడ అతను కొద్దిసేపటికి మరణించాడన్న వాదం సరికాదంటున్నారు సర్కిల్ యిన్‌స్పెక్టరు

"11 సాయంత్రం త్రాగిన మైకంలో నాంచారమ్మ అనే వృద్ధురాలిపై మల్లిఖార్జునరావు చేయిచేసుకోవటంతో అమె మనుమలు దాసరి బుటుంబరావు, దాసరి నాగేశ్వరరావు, మరో వ్యక్తి మస్తే రామకృష్ణలు పంపుల చెరువు సమీపంలో మల్లిఖార్జునరావును కొట్టారనీ, మల్లిఖార్జునరావు ఆత్మహత్యా ప్రయత్నం చేసాడని, పోలీసులు మల్లిఖార్జునరావును స్టేషనుకు రప్పించినప్పుడు చెప్పుకోదగ్గ గాయాలు లేవని, త్రాగివున్నాడని, అర్ధగంటలోపే తిరిగి పంపివేయటం జరిగిందని పోలీసు వారి కథనంగా తెలుస్తున్నది మరుసటి ఉదయం మల్లి భార్య - మల్లి భర్తను ఉదయం 8-10 గంటకు చేర్చగా వైద్యులు పరీక్షించి ఆసుపత్రిలో చేర్చుకున్నారని, 8-45 నిమిషాలకు చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. యితనిని కొట్టిన దాసరి బుటుంబరావు, దాసరి నాగేశ్వరరావు మస్తే రామకృష్ణలపైనేరు (హత్య) నమోదు చేసామని పోలీసు యిన్‌స్పెక్టరు కథనం విన్పించాడు.

"అసలు మల్లిఖార్జునరావును కొట్టి, ఆ కొట్టినవారే తిరిగి పోలీసులపై ఫిర్యాదు చేయటంతో తిరిగి పోలీసులు స్టేషనుకు రప్పించి కొట్టారని ఆవిధంగా రాత్రంతా హింసించి, తెల్లవారుజాము వదిలారు. తర్వాత ఆసుపత్రికి రప్పించినా స్థానికుల్లో పుకారుపుట్టింది.

కొంతకాలం క్రింద ఇత్యాది నారాయణమ్మ ఇత్తడిపళ్లెం యిచ్చిందని, తీసుకున్నారు మూలం అ ఇత్తడిపళ్లెమని పోలీసు వాదన. (వి)

ఆంధ్ర చిత్ర వారపత్రిక

18-24 ఏప్రిల్ సంచిక

ముఖచిత్రం : సుజాత

కథలు:
రాబందు(వు)లు
అమ్మ
ఇదిగో వదినగారూ
జీసస్ నన్ను క్షమించు

సీరియల్స్:
వసంతగీతం
జీవితం చేజారిందా
బ్రూస్‌లీ చరిత్ర
బలికోరిన ప్రేమ
ప్రేమసాగరం

వ్యాసాలు, శీర్షికలు:
శ్రీమతి వైశాలిరెడ్డి ఇంటర్వ్యూ, చిత్రకూటం, ధర్మపథం, సప్తతాగాలలో రామాయణాన్ని నిక్షిప్తం చేసిన స్వాతితిరునాళ్, నిర్మాత ఎం. బాలయ్యతోగోష్ఠి, జయసుధ సమాధానాలు, సీక్రెట్ ఏజెంటు విక్రమం, అభిమానతారలపై అభిప్రాయం, ఇద్దరూ వుద్యోగస్తులైతే ?

త్వరలో ప్రారంభం!
తెలుగు నవలా సాహిత్యంలో అపూర్వమైన ఒక ప్రత్యేక తెగకి చెందిన వైవిధ్యంతో కూడిన ఇతివృత్తంగల సరికొత్త సీరియల్ నవల
సర్పయాగం
రచన
వీరపల్లి వీణాపాణి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Nageswara Rao, at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3. Editor S. Radhakrishna Phones : Business : 61247, 61248. Editorial : 75667.

కారు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 13 : నిన్న ఉదయం లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద జరిగిన కారు ప్రమాదంలో డ్రైవర్ తీవ్రంగా గాయపడినాడు.

ఐషీర్‌బాగ్ నుంచి ఇందిరా పార్కు వైపు వెళ్ళేకారు మలుపు తిరిగే సమయంలో లోయర్ ట్యాంక్‌బండ్ గోడను గ్రుద్దుకొని బోల్తాపడిపోయింది. డ్రైవర్ కుడిచేయి బాగా దెబ్బతిన్నదని పోలీసులు తెలిపారు.

వాసిరెడ్డి దుర్గా సదాశివేశ్వర ప్రసాద్ కాలధర్మం

విజయవాడ, ఏప్రిల్ 13 : బౌద్ధ సాహితీవేత్త, చారిత్రక పరిశోధకులు, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ వాసిరెడ్డి దుర్గా సదాశివేశ్వర ప్రసాద్ (జయంతిపురం రాజా) నేటి ఉదయం తమ 87వ ఏట జగ్గయ్యపేటలో మరణించారు.

సైమన్ కమీషన్‌రాకకు వ్యతిరేకంగా జరిగిన వల్లభాయ్ పటేల్ ప్రదర్శనకు నాయకత్వం వహించి అరెస్టు అయ్యారు. 1928లో గాంధీజీకి జయంతిపురంలో ఆతిథ్యమిచ్చారు.

1934లో పందిగామ తాలూకా బోర్డు అధ్యక్షులుగా హరిజనులను ఉపాధ్యాయులుగా నియమించారు. 1937ఎన్నికలలో విజయవాడ గ్రామీణ నియోజక వర్గం నుంచి నాటి మద్రాస్ శాసనసభకు ఎన్నికయి, శాసన నిరాకరణోద్యమంలో భాగంగా శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు. శ్రీ ప్రకాశం పంతులు, శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు, పేరూరి ప్రభాకరశాస్త్రి, దిగవల్లి శివరావులు వారికి సన్నిహితులు. వీరికి ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

అత్యాచార యత్నం

చింతలపూడి, ఏప్రిల్ 13: ఇక్కడకు సమీపంలోని శివాపురం గ్రామానికి చెందిన 20 ఏళ్ళ యువతి ఆమె ఇంటిలో నిద్రిస్తుండగా, రాత్రి రెండుగంటల సమయంలో అదే గ్రామానికి చెందిన చిలగ సూర్యనారాయణ ఆమెను బలవంతం చేయటకు ప్రయత్నించగా ఆమె కేకలు విని పారిపోయాడని పోలీసుల కిచ్చినపిర్యాదులో తెలిపింది. ముద్దాయిని అరెస్టుచేసి రిమాండుకు పంపారు. ఎస్.ఐ. శ్రీ ఎస్. విజయకృష్ణారావు దర్యాప్తు చేస్తున్నారు. (క)

బాలాంత్రం
6-00 ప్రకటనలు, పిల్లికూతోరమాషా
6-15 మహిళలకోసం
6-30 పిల్లికూ డివిజన్ చిత్రం
6-35 ఆరోగ్య కార్యక్రమం
6-55 ప్రసార విశేషాలు, తప్పినవారి సమాచారం
7-00 వ్యవసాయ కార్యక్రమం
7-30 పనోరమ సమాచార్
7-40 హిందీరూపక(మొదటిభాగం)
8-40 హిందీలో వార్తలు
9-00 మర్కుట్ (హిందీ సీరియల్)
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 తుంటేమేలాపై నివేదిక
10-05 చిత్రమాల
10-30 తప్తే తప్తే (హిందీ సీరియల్)
10-55 బాబా పాహెబ్ అంబేద్కర్
11-25 పార్లమెంటు వార్తలు
11-35 వార్తలు, ప్రసార ముగింపు

అద్వితీయ విమల్

ఏజెంట్ : సికింద్రాబాద్ : ఎస్కే ఏజన్సీస్, 2-1-133, మొదటి అంతస్తు, ఎం.జి.రోడ్,

100% టెక్స్‌టరైజ్‌డ్ సూటింగ్‌లకు హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్ : సికింద్రాబాద్ : సూటింగ్ సెంటర్, 3277-4, జనరల్ బజారు, ఫోను : ఆఫీసు : 76528